తరువాత మంత్రిగారు తన ఉపన్యాసంలో పంచాయితీ ఎలెక్షన్సు జరుపుటకు delimitation చేస్తామని వ్రాశారు ఈ delimitation ఎట్లా జరుగుతుందో మాకు కాగా తలుసు assembly, parliament, నియోజక వర్గాలకు సంబంధించిన delimitation report మా సమక్షాన ఉన్నది అది final కాకపోవచ్చును కాని ఏమి జరిగింది? మేడిచర్లలో కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోయాడుకాబట్టి అది reserved seat, చేవెళ్ళలో కాంగ్రెస్ అభ్యర్థి గెలవడానికి అవకాశంలేదు కాబట్టి అది reserved seat, ఇబ్రహీంపట్నం-reserved seatగా మార్చారు కాని ఈ reserved seat ఇప్పుడు మళ్ళీ general seatగా మారింది; మంచిదే దానిని గురించి చెప్పదలచలేదు కాని మేడిచర్ల reserved seat చేయడానికి కారణం తెలియుట లేదు. హైదరాబాద్-తప్ప, reserved seat క్రింద ఉన్నది ఇప్పుడు general seat క్రింద కెళ్ళాయి. కారణం తెలియదు అయితే వారు ఒక వాదం లేవదీయవచ్చు-అది వేరేవిషయం. సెంట్రల్ నుంచి వచ్చే delimitation కమిటీ చేస్తోందనవచ్చు అయితే సెంట్రల్ నుంచి వచ్చి ఆకమిట్టీని ఇక్కడి ప్రభుత్వ స్టాటిస్టిక్స్ మీద ఆధారపడి నిర్ణయాలకి వస్తారు. అట్టి ఆ స్టాటిస్టిక్స్ [illegible] చాలా నిర్ణయాలుకూడ తారుమారుగా [illegible] ఎందుకు చేయవలసి వచ్చింది? [illegible]

జరిగింది కొన్ని గ్రామాలు తీసేశారు కొన్ని గ్రామాలను కలిపారు దానిని కూడ రిజర్వుడుచేసే ఉద్దేశంతో చేయబడిందని స్పష్టంగా నిదర్శనాలు ఉన్నవి ఇప్పుడు పంచాయితీలకు సంబంధించిన డిలిమిటేషన్ జరుగుతోందంటే, ఇంచు మించు అట్లాగే జరుగుతుందనే apprehension వ్యక్తమవుతే, అటువంటి apprehension కు తావులేదనంటే అది అర్థంలేని మాట అట్లాంటి apprehansions ఉన్నవి అందువలన ఇట్లాంటి విషయాలుజరగకుండ ఎట్లా ఉన్నవో అట్లా ఉంచి సక్రమమైన పద్ధతిలో డిలిమిటేషన్ జరిపించాలని మనవిచేస్తున్నాను

'Incentives for unanimity in election' అన్నారు Incentives అనేది unanimity కొరకై ఇస్తారా ? లేక తమకు సంబంధించిన కొందరికి ఏదో విధంగా కొంతడబ్బు ఇప్పించడానికి ఇస్తారా ? కొన్ని నిదర్శనలు ఉన్నవి మేడి చల్‌లో ఒక వ్యక్తి ఉన్నాడు ఆయన కంట్రాక్టరుగా ఉన్నాడనే దానికితగిన నిదర్శనలు (evidence) లేదు అట్లాంటప్పుడు అతడు చాల expertగా పని చేశాడని సర్టిఫికేట్, సమితి ప్రెసిడెంటు ఇచ్చాడు అలా ఇచ్చేందుకు, అక్కడ రికార్డున్నకూడలేవని స్పష్టంగా కోర్టులోచెప్పే పరిస్థితి ఎర్పడింది ఈ విధంగా ప్రతిదీ సద్వినియోగ పరచకుండ, దుర్వినియోగ పరుస్తున్నారని చెబుతున్నాను ఈ incentive మంచిదే రష్యాలో జరుగుతోంది అక్కడ కమ్యూనిస్టు పార్టీ ఉన్నది దీని అధ్వర్యంలో అక్కడ రాజ్యవ్యవస్థ నడిపించాలని అక్కడి వారు అంటారు వారు unanimity కొరకు చేశారు, ఇక్కడకూడ చేస్తామనంటే దాని వల్ల healthy trends ఏర్పరచినవారము అవుతామా లేక unhealthy trends సృష్టించినవారము అవుతామా, అనే విషయం చాల సుదీర్ఘంగా ఆలోచించాలని మనవిచేసుకొంటున్నాను విలేజ్ వాలంటరీఫోర్స్, డిఫెన్స్‌లేబర్ బ్యాంక్స్ అని వాలా పెద్ద శీర్షికలతో విపులంగా వ్రాశారు ఈ విలేజ్ వాలంటరీ ఫోర్స్ లేబర్ బ్యాంక్స్‌తో నాకు కొంత సంబంధం ఉండినది ఆ సందర్భంలో వాకు కొన్ని గ్రామాలు తిరిగిచూచే అవకాశం ఏర్పడినది అసలు యీ వాలంటరీ ఫోర్సు గ్రామాలలో ఉన్నదా, లేక, అవి కేవలం కాగితాలమీదవే ఉన్నవా అన్నది తమరు తెలుసుకోవాలి ఇది కేవలం కాగితం ఫోర్సయేగాని, అక్కడ స్పాట్‌లైన ఒక్కరుకూడ మనకు కనపడరు. ఎప్పుడైనా మంత్రులుగావి, అధికారులు కాని పోయినపుడు, ఆ సమయానికి ఆ గ్రామంమండి కొంత మందిని యీ గ్రామంనుండి కొంతమందిని వి డి ఒ ప్రెసిడెంట్‌గారు పట్టుకుపోవడం, డిమాన్‌స్ట్రేషన్ చేయటం జరుగుతున్నదే తప్ప యీ ఫోర్స్‌ను ఉపయోగించే సమయం అవసరం ఏర్పడినపుడు యీఫోర్స్ ఉపయోగపడతారా లేదా అన్నది సందేహం

మా ప్రాంతానికి లేని మనం గ్రామాలకు వెళ్ళి చూస్తే వాటి ఫంక్షనింగ్ ఎలా ఉన్నదీ మనకు ఎరుకవుతుంది మంత్రిగారు తమ ఉపన్యాసం చివర స్టేట్ ఛేంబర్ ఆఫ్ పంచాయితీరాజ్ ఏర్పాటుచేశామని చెప్పారు అది నాన్-అఫీషియల్ ఆర్గనైజేషన్ అంటారు కాని, దీనికి ఫైనాన్స్ ఎక్కడినుండి వస్తుందో అది వివరిస్తే బాగుంటుంది స్టేట్ ఛేంబర్ ఆఫ్ పంచాయితీరాజ్ 'పంచాయత్' అనే పత్రిక ప్రచురిస్తున్నది అందులో మంత్రిగారి లేఖ, వారిని సంబోధించి, లేక మంత్రులకు సంబంధించి ప్రశంసా వచనాలే ఉంటాయిగానీ దానివల్ల ప్రజలకు ఏదైనా ప్రయోజనం కలుగుతుందా అంటే అది ఏమీ నాకు కనబడలేదు అసలు వ్యాసాలు లేకపోతే ఆ పత్రిక ఉపయోగం లేకపోతుందనే ఉద్దేశ్యంతో ఏదో ఒకటి రెండు వ్యాసాలు వేసుకొంటారు తమ ప్రాపగాండాకోసమో, పబ్లిసిటీ కోసమో ఎంతో అనఫిషియల్ ఆర్గన్ ఉండాలనే ఉద్దేశ్యంతో ఇది నెలకొల్పినట్లు స్పష్టపడుతున్నది ఈ స్టేట్ ఛేంబర్ ఆఫ్ పంచాయితీరాజ్ యొక్క కార్యక్రమం ఎమిటో దానియొక్క రిపోర్టు ఎమిటో-యీ అసెంబ్లీ సభ్యులకు ఏమైనా తెలుసునో లేదోగాని-నాకు మాత్రం తెలియదు అది ఇంతవరకు ఎంచిపెట్టబడినట్లు నాకు తెలియదు ఏదో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేశామంటారు కాని, ఆ కాన్ఫరెన్స్‌లో ఎవరిని పిలిచారు? కేవలం యీ పంచాయితీరాజ్ ఇన్‌స్టిట్యూషన్స్ నిర్వహించే వ్యక్తులనే పిలిపించామంటారు ఈ ఎం ఎల్ ఏలు పంచాయితీరాజ్ సంస్థలలో మెంబర్స్‌గా ఉంటారు కాని వారిని ఎందుకు పిలవలేదో నాకు అర్థం కావటంలేదు హైదరాబాదులో నన్ను ఒక్కడినే పిలవలేదేమో, ఇతరులను పిలిచి ఉండవచ్చును నన్ను పిలవలేదు మేము పంచాయితీ సమితి జిల్లా పరిషత్‌లలో మెంబర్స్‌గా ఉన్నప్పటికీ, పంచాయితీ రాజ్యానికి సంబంధించిన ఇన్‌స్టిట్యూషన్స్‌తో మాకు సంబంధం ఉన్నప్పటికీ మమ్మల్ని పిలవలేదంటే, యీ స్టేట్ ఛేంబర్ ఆఫ్ పంచాయితీరాజ్‌లో జరిగే యాక్టివిటీస్ మాకు తెలుపలేదంటే—అధ్యక్షా, తమరు యీ విషయం ఆలోచించి మినిస్టర్‌గారికి తగిన సలహాలిచ్చి మాలాంటివారికి ఆ రిపోర్టులు వివరాలు తెలియచేయించేందుకు ప్రయత్నించవలెనని మనవిచేస్తున్నాను నిన్న ముఖ్యమంత్రిగారు ఒక మాట మాట సెలవిచ్చారు వారు-ఎడిషనల్ లాండ్ ఎసెన్‌మెంట్ యాక్టుకు వ్యతిరేకంగా పెద్ద సత్యాగ్రహం జరుగుతున్నది ఈ సత్యాగ్రహంవల్ల కమ్యూనిస్టులు తమకు . .

మిస్టర్ స్పీకర్—డిమాండ్‌కు సంబంధించిన విషయాలు చెప్పండి. అది డిమాండ్‌కు సంబంధించినది కాదు.

శ్రీ నందేమాశ్వరం రామచంద్రరావు : పంచాయితీరాజ్ అన్నది సరుద్దే ఇందులో మంచి ప్రిన్సిపుల్స్‌వైన దీనిని మనం ఎత్తించాం. పంచాయితీ అన్న పదం మన భారతీయులకు ప్రాచీనమైన పదం కాబట్టి ప్రభుత్వం పంచాయితీరాజ్య వ్యవస్థ తీసుకువస్తానని చెప్పిన మరుక్షణం ప్రజలందరు దానిని ఒప్పుకొనుటకు సంసిద్ధులైనారు మాలాంటివారుకూడ దానిని ఒప్పుకోవానికి సంసిద్ధులు అయినారు కాని ఎంతవరకు యీ పంచాయితీరాజ్ వ్యవస్థలో దానికి సంబంధించిన పార్టీలలో కేరక్టర్ ఉండిదో అంతవర యీ పంచాయితీరాజ్య వ్యవస్థ విజయవంతంగా కొనసాగింపబడజాలదని నేను స్పష్టంగా తెలియచేయదలచుకొన్నాను ప్రాచీనకాలంలో పంచాయితీరాజ్య వ్యవస్థ మనదేశంలో ఉంది దానిలోపాటు ఇంకో వ్యవస్థకూడ ఉంది అది వర్ణాశ్రమం వర్ణాశ్రమం-అది ఒక రెలిజియస్ టరమ్ అని, యీ రెలిజియన్‌ను పొలిటిక్స్ విషయాలలో ఎందుకు తెచ్చి పెడతారని కొందరు రాజకీయవేత్తలు అంటారు కాని, అది రెలిజియస్ టరమ్ కాదు అది ఒక సోషల్ ఆర్డర్ దానిని గురించి చర్చ జరిగినట్లయితే అది కేవలం సోషల్ ఆర్డర్ అని నేను ఎస్టాబ్లిష్ చేయగలను ఏ సమాజంకూడ సోషల్ ఆర్డర్ లేనిదే సక్రమమైన పద్ధతులపైన అది నడిపింపబడజాలదు మనం పంచాయితీరాజ్య వ్యవస్థను వరించాం అది విజయవంతంగా కొనసాగింపబడాలంటే వర్ణాశ్రమంకు మూలాధారమై కేరక్టర్ ప్రధానంగా ఉండాలి ఎంతవరకు కేరక్టర్ ఉండదో అంతవరకు యీ పంచాయితీరాజ్య వ్యవస్థ విజయవంతం కావని చెబుతూ యీ అవకాశం ఇచ్చినందుకు తమకు నా కృతజ్ఞత తెలియజెస్తూ నా ఉపన్యాసాన్ని ముగిస్తున్నాను

శ్రీ ఎం భాగారెడ్డి (జహీరాబాద్) —అధ్యక్షా, ఈ పంచాయితీరాజ్యం ప్లానింగ్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్స్ రాకపూర్వం డెవలప్‌మెంటల్ వర్క్స్, గవర్నమెంట్ డిపార్ట్‌మెంట్స్ ఎగ్రికల్చర్, పి డబ్ల్యు డి మొదలయినవి చూసేవి అప్పుడు ఆ డిపార్ట్‌మెంట్స్‌లోవున్న ప్రభుత్వోద్యోగులు ప్రభుత్వ అభిప్రాయం ప్రకారంగా డెవలప్‌మెంట్ యాక్టివిటీస్ చేసేవారు ప్రజలుగాని ప్రజా ప్రతినిధులకుగాని, అందులో సలహాలు ఇవ్వటానికి, ఎగ్జిక్యూషన్‌కు అవకాశంలేకుండా ఉండినది కాని ప్రజాప్రభుత్వం వచ్చినతర్వాత అభిహింలింకన్ థియరీ-గవర్నమెంట్ ఆఫ్ ది పీపుల్, బై ది పీపుల్, ఫర్ ది పీపుల్-అన్న థియరీని ఇంప్లిమెంట్ చేయాలనే సిద్ధాంతంలో యీ పంచాయితీరాజ్యవ్యవస్థ తీసుకురాబడింది ప్రజలయొక్క అభిప్రాయాల ప్రకారంగా ప్రభు

ప్రతినిధులతో పరిపాలన సాగించి డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ నిర్వహింప బడేట్లుగా, ప్రజాప్రభుత్వానికి మూలకారణంగా యీ జిల్లాపరిషత్‌లు, పంచాయితీసమితులు, గ్రామపంచాయితీ కమిటీలు ఏర్పడినవి మొట్టమొదట యీ పంచాయితీరాజ్యం స్థాపించి భారతదేశంలో వేరే రాష్ట్రాలకు మార్గనర్శకంగా పనిచేసి ఇందులో ముందంజవేసిన రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ను పంచాయితీరాజ్యం ఏర్పడి ఏడు సంవత్సరాలై మొదలు పరిస్థితులు ఎలా ఉన్నవో, ఇప్పుడు అదేవిధంగా ఉన్నవని నిన్న ఒక సభ్యులు చెప్పినారు వారు ఏ దృష్టితో చూస్తే, అదే దృష్టితో వారికి కనబడుతుంది గ్రామాలలో ఎంత అభివృద్ధి జరిగిందో, ఎన్ని పాఠశాలలు ఏర్పడినవో, ఎన్ని స్కూల్ బిల్డింగ్స్ ఏర్పడినవో, ఎన్ని రోడ్స్, ఎన్ని కో-ఆపరేటివ్ సొసైటీలు వచ్చినవో గ్రామాలలో తిరిగిచూసేవారికి తెలుసు ఆ అభివృద్ధి చూపినట్లయితే ముందు ఉన్న సంఖ్యకు ఇప్పుడు ఉన్న సంఖ్య నాలుగు వంతులు, కొన్నిచోట్ల పదివంతులు కూడ పెరిగిన ఉదాహరణలు మనరాష్ట్రంలో కనబడుతున్నది పూర్వం ప్రభుత్వం కేవలం పట్టణాల అభివృద్ధిగురించి, అక్కడి ప్రజల అభివృద్ధికే ఆలోచించింది కాని, గ్రామాలలో అక్కడి స్కూల్సు, కో-ఆపరేటివ్ సొసైటీస్, రోడ్స్ అవసరం గురించి ఆలోచించలేదు కాని పంచాయితీరాజ్యం ఏర్పడిన తర్వాత గ్రామాల అభివృద్ధికి, అక్కడి ప్రజల అవసరాలు తీర్చటానికి ప్రయత్నం జరుగుతున్నది. పంచాయితీరాజ్యం పాకిస్తాన్‌లోఉన్న అయూబ్ ఖాన్ ప్రభుత్వం తీరుగా ఉన్నదని యీరోజున ఒకరుఅనటం దేశానికి దురదృష్టమైనటువంటి విషయం. వారు సభ్యులుగా యీ అసెంబ్లీలో ఫేస్ చ్రింద కూర్చుని పంచాయితీసమితులలో ఓట్లు వేసే సభ్యులకు, ప్రజలకు, ఎన్నుకోబడిన ప్రతినిధులకు insult చేసినట్లుకాగలదు ఎక్కడి పంచాయితీరాజ్యం? ఎక్కడి అయూబ్ ఖాన్ డిక్టేటర్‌షిప్? ఆ రెండూ భిన్నమైనవి. ఆంధ్రదేశాన్ని మనం గౌరవించినమాట మన ఓటర్స్‌ని, మన ప్రజా ప్రభుత్వాన్ని, మన ప్రజాప్రతినిధులను insult చేసే మాట అసభ్యులు అన్నట్లు అనిపిస్తుంది. ఎక్కడో ఏదో పంచాయితీ కమిటీలో అన్యాయం జరిగిందన్నారు. ఇంత పెద్ద ఇన్‌స్టిట్యూషన్ ఏర్పడినప్పుడు, ఎక్కడైనా ఒక అన్యాయం జరిగితే జరిగి ఉండవచ్చును తొందరగా తీర్చుకోలేకపోవచ్చును ఎక్కడో ఒకచోట ఒక అన్యాయం జరిగిందని అనేటు పంచాయితీరాజ్య వ్యవస్థయే పనికిరాదనటం సరైనదికాదు. మనం ఎల్క్టెడ్ వేగ్రికల్ కొరకు, ఇండస్ట్రీస్ కొరకు, ఇళ్ళలో [illegible] చూచుకొనుచున్నాము, ఎలక్ట్రిసిటి వల్ల మనమెంతో లాభపడుతున్నాము

అప్పుశప్పుకు నెల, 15 రోజు electric shock వల్ల ఎవరోబ్బరు మరణిస్తూ ఉంగారు Electric shock వల్ల మను ష్యులు మరణించినారు కాబట్టి electric వద్దు, దీనివల్ల లాభంలేదు అనే భావం ఈ మాటలలో కన్పిస్తుంది పంచాయితీ రాజ్యంలో రోడ్లు వేస్తున్నారు ఇదేదో బంధువులకు, యింకొకరికి లాభం అవుతుందనే వాదన చూస్తే—ఈ ప్రభుత్వంలో, ఎమ్మెల్యేలో గాని సమితిలోగాని జిల్లా పరిషత్‌లోగాని nomination అనే పద్ధతి లేదు Nomination పద్ధతిలేనప్పుడు ప్రజలు ఎన్నుకుంటే ఎవరైనా వచ్చేసరుగాయంలో. ఇక్కడ కూర్చుని మాట్లాడే వ్యక్తి ప్రజలలోకి పోయి నన్ను ఎన్నుకొనండి లేక పోతే నా supporters ను ఎన్నుకొనండి అని చెప్పే ధైర్యంలేక వాళ్ళు వస్తున్నారు వీళ్ళువస్తున్నారు అంటే—ప్రజాప్రభుత్వం చూపించిన rules ప్రకారంగా election లో ప్రజలు ఎన్నుకొన్న తరువాత ఎవరైనా రావచ్చు అలా వచ్చిన వాళ్ళలో వీళ్ళు ఉన్నారు వాళ్ళు ఉన్నారు నిన్న ఒక సభ్యుడు మాట్లాడుతూ జిల్లా పరిషత్‌లో అంతా కాంగ్రెసు వ్యక్తులు వచ్చినారు సమితులలో చాలమంది కాంగ్రెసు వాళ్ళు వచ్చినారు ఎవరైనా nominate చేసినారా? జిల్లా పరిషత్‌లకుగాని, సమితి ప్రెసిడెంటుగా వేరే పార్టీలవాళ్ళు M L C లను allot చేసినట్లు కాంగ్రెసు పార్టీకూడ చేసినది అదేమీ నేరంకాదు చేతగాక ప్రజల support లేక ప్రజలయొక్క sympathy లేక ఆ దుస్థితి దాచుకొనేటందుకు ఏదో కాంగ్రెసు ప్రభుత్వం చేస్తున్నదనే మాట అప్పు యింకొకటి కాదు కొన్ని విషయాలు పంచాయతీ సమితి, జిల్లా పరిషత్‌లకు సంబంధించి చెప్పాలి జిల్లా పరిషత్‌లు సమితులు వచ్చిన తరువాత education, schools కు సంబంధించినంత మటుకు జిల్లా పరిషత్‌లకు సమితులకు transfer అయినాయి Municipality area లలోఉండే schools డిపార్టుమెంటే నడిపిస్తుంది వాళ్ళకు disciplinary action గాని, శిక్షగాని యిచ్చేది ఉంటే అది డిపార్టుమెంటే చేస్తుంది వాళ్లకు salary యిచ్చేది leave యిచ్చేది కొన్ని అధికారాలు జిల్లా పరిషత్‌లకు సమితులకు ఉన్నాయి D E O departmental Officer గా పనిచేస్తున్నాడు నేను ఒక teacher విషయంలో ఆరు D O లు వ్రాసినాను Deputy Secretary D E O వెళ్ళిచూస్తే ఆయన headmaster గా ఉండి నెలలో తరబడి school లో లేడు ఆయనను suspend చేయండి, ఏమైనా action తీసుకోండి అని వ్రాస్తే ఆ D O లకు reply రాలేదు కొండాపురం అనే గ్రామంలోని school లో ఆయన headmaster గా ఉన్నారు ఇదేవిధంగా [illegible] mental attitude చూస్తే సహకారం చేసినట్లుగా [illegible]

రాలు పోయినాయనే భాధకూడ కన్పిస్తున్నది అందరు ఆఫీసర్సు ఆతీరుగా లేకుండా ఉండవచ్చు కాని చాలమంది ఈతీరుగా feel అవుతున్నారు అందు చేత జిల్లా పరిషత్‌లోఉండే D E O ను కూడ Deputy Secretary Cadre చేస్తే బాగా ఉంటుంది లేకపోతే ఆ department వాళ్ళకు మా అధికారాలు అన్నీ పోయినాయి మేము పండి పమిపని ఉన్నది అనుకొనే భావంవస్తే బాగా ఉండదు అని మనవి చేస్తున్నాను ఒక అడుగు ముందుకుపోయి ప్రజా ప్రతినిధుల యొక్క అభిప్రాయం ప్రకారం నడిపించుకొనే రోజులలో అది complete గా జిల్లా పరిషత్‌కు యిస్తే better అని మనవి చేసుకుంటున్నాను Irrigation విషయంలో పంచాయతీ సమితులలో department sanction చేసేవాటికి contractors ను nominate చేసేందుకు B D O లకు executive authority యిచ్చినారు అది చాల complicated గా ఉన్నది Staff జిల్లా పరిషత్‌లకు, సమితులకు ఎక్కువ యిస్తున్నారనే సూచన ఉన్నది కాబట్టి sanction చేసిన అయినా ఆ funds ఆ work సమితులకు transfer చేస్తే execution చాల తొందరగా అవుతుందని నేను మనవి చేస్తున్నాను తెలంగాణాలో lift irrigation కు ఎన్నో schems యింతవరకు survey అయి వాయి Survey అయి estimates కూడ prepare అయినాయి Zonal Conference లో చాల త్వీవ్రంగా చర్చించబడ్డది Rules frame కాలేదని Agriculture department చెప్పింది ఆంధ్ర ప్రాంతంలో కొన్ని rules పని చేస్తున్నాయి 6 నెలలనుంచి సంవత్సరం నుంచి rules frame అవుతున్నాయి Rules frame అయ్యేటందుకు చాలరోజులు అవసరం ఉంటే— ఆంధ్ర ప్రాంతంలో ఉన్న rules యిక్కడకుకూడ extend చేస్తే బాగా ఉంటుందని మనవి చేస్తున్నాను, జిల్లా పరిషత్ రోడ్స్ విషయం కొందరు సభ్యులు మాట్లాడుతూ roads వేసిన తరువాత అవన్నీ పనికిరానట్లు అయినాయనీ అన్నారు Technical గా చూస్తే వేసిన రెండో సంవత్సరమే ఆ రోడ్డు trafficable గా ఉండాలి, నడిచేటందుకు పనికిరావాలి అంటే కష్టం ఒక సంవత్సరం earth work అయిన తరువాత అది బాగా set up అయిన తరువాతనే metalling చేసేటందుకు వీలు ఉంటుంది అలా కాకుండా formation of road, metalling అన్నీ ఒక్క సంవత్సరమే తీసుకుంటే technical గా పనికిరానటు వంటి రోడ్డు అవుతుంది విఠల్ రెడ్డిగారు చెప్పిన అభిప్రాయంతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. జిల్లా పరిషత్‌లో ఏ roads అయితే మేము తీసుకొన్నామో ఆ roads మొత్తం complete అయిన తరువాతనే వేరే roads తీసుకుంటే బాగా ఉంటుందనేది మంచి సూచన అని నేనుకూడ చెప్తున్నాను.

శ్రీమతి ఎ ఎమిలాదెవి (తలేరు) అధ్యక్ష ప్లానింగ్ సమస్యల ఆయకట్టుప్పుకు విస్తరణ అనేది 1959 లో ప్రారంభించబడ్డాయి కష్టనష్టాలు దాని achievements ఎమిటి? ఎంత ఎమేమి సాధించినాము అనేది మంత్రిగారి రిపోర్టులోఉన్నది ఈ planning budget చూసినప్పటైనా demand-wise చేసినప్పటైనా planning లప్పు లని, ఇది సరైన పద్ధతిలో fail అయినదని, ఇది తీసివేయమని చెప్పడం మా ఉద్దేశ్యం కానేకాదు దని ఎపియంలో ఏవైనా లోపాలు జరిగినప్పుడు అది వ్యక్తిగతంగా మినిస్టర్ ఏని అనడంలేదు సరైనది కాదు దీనిలో ఏమైనా లోపాలు జరిగితే ఆ department మొత్తం బాధ్యత వహిస్తుందని నా ఉద్దేశ్యం మినిస్టర్‌గారి ఉపన్యాసంలో వయోజన విద్యా కార్యక్రమం క్రింద 16100 మంది వయోజనులు యింతవరకు విద్యాభ్యాసం చేశారు అని చెప్పారు మూడవ పంచవర్ష ప్రణాళిక పూర్తికావోతున్నది 1959 లో మన Stateలో సమితులు పల్లా పరిషత్తులు స్థాపించబడ్డాయి ఈనాడు 16100 మంది వయోజనులు విద్యాభ్యాసం చేశారు లన్నారు దీనిలో rules సమితిలోచూస్తే ప్రతిగ్రామానికి మూడుమాసాలు మాత్రమే వయోజన school ఉండే అవకాశం ఉంది మూడుమాసాలలో ఎవరైనా విద్యనభ్యసించే అవకాశం ఉన్నదాఅనేది మినిస్టర్‌గారు ఒకసారి ఆలోచించాలి ఈసమస్య ఒకసారి సమితిలో వచ్చినప్పుడు యిది సరైనది కాదు మూడు మాసాలు మాత్రమే school ఉన్నట్లయితే విద్యరాష్ట్ర డబ్బు అనవసరంగా వృధా ఖర్చు అవుతుందని మా సమితిలో ఆ డబ్బుతో గ్రామానికి అవసరంవచ్చే వస్తువులు కొనివ్వడం జరిగింది వయోజన విద్య అనే పేరుతో మూడు మాసాలు ఊరిలో ఒకరిద్దరికి విద్య నేర్పి నామ అంటే సరైనది కాదు ఈ మూడు మాసాలకు ప్రతిబ్లాక్‌కు యింతడబ్బు అని allot చేస్తారు ఆ డబ్బును కొన్ని గ్రామాలకు పంపిణీ చేస్తారు ఆ గ్రామంలో విద్య జరిపినట్లుగా అంకె చూపిస్తున్నారు అదేవిధంగా వ్యవసాయ సంఘాలు, మహిళా మండలులు ఉన్నాయి 17,800 మహిళా మండలులు మన రాష్ట్రంలో స్థాపించబడినట్లుగా చూపించారు గ్రామాలలో ముఖ్యసేవికలు ఉంటారు గ్రామసేవికలు ఉంటారు వాళ్ళ duty మహిళామండలి స్థాపించడం మహిళామండలి స్థాపించినప్పుడు వాళ్ళకు ఏమైనా డబ్బు ఉన్నదా? దానికొరకు ఏమైనా డబ్బు ఉన్నదా? దానికొరకు ఖర్చుపెట్టడానికి సమితులలో డబ్బు ఉన్నదా? అదేమీ లేదు ఈ సంగతి Regional Conferenceలో కూడ చర్చించడం జరిగింది మహిళామండలులు స్థాపించినట్లయితే ఎంతడబ్బు కావలసి ఉన్న తరుకం యిచ్చినట్లయితే కావలసిన డబ్బు యిచ్చే ఆవకాశమున్నదీ మొదగర

డబ్బుఉన్నదని కూడ మినిస్టర్ గారు చెప్పారు గత సంవత్సరం ఆగస్టులో అనుకుంటాను మహిళా Conference చేశాము డైరక్టర్ గారు వచ్చారు ఖాదీ బోర్డు ప్రెసిడెంటు అయిన తిమ్మారెడ్డిగారు వచ్చారు ఆ సందర్భంలో కొన్ని సూచనలు చేశాము ఆ సూచనలు యిప్పటివరకు ఏమి అమలులో పెట్టారో మాకు తెలియదు అప్పటినుంచి యిప్పటివరకు Standing Committees కు పోతున్నాము Standing Committees కు పోయి ఏమిచేయాలో అర్థం కాలేదు సమితి amendment Act చేసినప్పుడు ఏ Standing Committee అనవసరం అని నేను వాదించానో ఆ Standing Committee వాస్తవంగా అనవసరమే అవుతున్నది కొంతమంది మహిళలు అక్కడికి పోయి కూర్చోవడం T A , D A లు తీసుకొనిరావడం సరైనది కాదని చెప్పాము కాని మినిస్టర్ గారు ఒప్పుకోక, డబ్బు కావాలని సూచన యిచ్చినట్లయితే మేము యిస్తాము అని అప్పుడు చెప్పారు ఆగస్టునుండి యిప్పటివరకు చూస్తున్నాము మేము జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీస్‌కు పోవడం అక్కడ మాకు ఎమ్ ఎస్ లు అని record యిస్తారు వాళ్ళ tour diary మాకు చదివి వినిపిస్తారు వారు ఫ్రామానికి పోయారు ఏ గ్రామంలో healthను గురించి చెప్పారు ఏ గ్రామంలో మహిళా మండలి చూసివచ్చారు ఏ గ్రామంలో పరిశుభ్రాన్ని చూసివచ్చారు ఏ గ్రామంలో cooking centres పెట్టారు వాళ్ళు పెట్టారో లేదో మాకు తెలియదు వాళ్ళ tour diary మాత్రం regular గా జిల్లా పరిషత్ Standing Committee కి రావాలి అది వినాలి అదేవిధంగా Children home ఉన్నది దానివిగురించి లెక్కలు చెబుతారు ప్రతి సంవత్సరం దానికి ఎంత ఖర్చుఅవుతోందో, నెలకు ఎంత ఖర్చుఅవుతుందో ఆ లెక్కలు వినాలి, మేము మాయిండ్లకు యిండ్లకు రావాలి మహిళామండలి స్థాపించి, నువ్వు ప్రెసిడెంటువి నువ్వు సెక్రెటరీవి అని అన్నంతమాత్రాంచేత అక్కడేమీ అభివృద్ధి జరగదు మంత్రులు గాని, సెక్రెటరీలుగాని వెళ్ళినప్పుడు వారినక్కడ కూర్చోబెట్టి అలాఅనడంవల్ల లాభమేమీలేదు మహిళామండలి పెట్టినప్పుడు మధ్యతరగతి స్త్రీలు అక్కడికి వస్తారు సామాన్య స్త్రీలు అక్కడికి రావడానికి వీలువుండదు వారు పనిచేసుకోవాలి కనక వారికి తీరికవుండదు పనిలేనివారే అక్కడికి రావడానికి వీలువుంటుంది అందువలన వారికొక కార్యక్రమంయిస్తే బాగుంటుంది అంతేగాక, half grant గ్రామస్థులు భరించాలని వున్నది ఇది ఏవిధంగా సాధ్యమో మీరే ఆలోచించండి ఆర్థికంగా స్వాతంత్ర్యమున్నవారు గ్రామాలలో ఎంతమంది వుంటారు? దీనివలన గ్రామంలో పరిమితసాయంకూడా రాష్ట్రం గ్రామపంచా

యితీలకే పీటికి సంబంధించి కొంతడబ్బు యిచ్చే విధానం ఏర్పాటుచేయాలి లేక పోతే ఈ మహిళామండలులు నిరుపయోగం అయిపోతాయని మనవి జేస్తున్నాను

ఇంక, ముఖ్యసేవికలు వున్నారు అలాగే సోషల్ వెల్‌ఫేర్ ఆఫీసర్స్ వున్నారు సోషల్ వెల్‌ఫేర్ ఆఫీసర్స్ బి డి ఓస్ అయ్యే అవకాశం ఎందుకు ఉండకూడదు వారికి సీనియారిటీలేదా, వారు బ్లాక్సు పెట్టిననాటినుండి యీనాటి వరకూ అదేవిధంగా వున్నారు మహారాష్ట్ర గవర్నమెంటు వారికి ఆ అవకాశం యిచ్చింది అక్కడ ముఖ్యసేవికలు బి డి ఓస్‌గా అయ్యే అవకాశం వున్నదని విన్నాం ఆరేడు సంవత్సరాల క్రిందట అడిగినప్పుడు, యిక్కడకూడా ఆ ఆలోచన వున్నదని విన్నాం ఆరేడు సంవత్సరాల క్రిందట అడిగినప్పుడు, యిక్కడ కూడా ఆలోచన వున్నదని చెప్పారు ఆ ఆలోచన ఏమైనది, లేకపోయినట్లయితే, అందుకు కారణమేమిటి? ముఖ్యసేవికలు బి డి ఓస్‌గా పనికిరారా? ఈ విషయం తిరిగి యోచించవలసిందిగా కోరుతున్నాను

అలాగే గ్రామసేవికలు వున్నారు నేను చెప్పే విషయాన్ని సదుద్దేశంతో తీసుకొనవలసిందిగా కోరుతున్నాను గ్రామ సేవికలను, ఎల్లకాలమూ గ్రామ సేవికలుగానే వుంచడం సరియైనదికాదని మనవిజేస్తున్నాను, మనమీ రిఆర్గనైజేషన్ ఆఫ్ బ్లాక్స్ చేసేటప్పుడు వీరిని టీచర్స్‌గానో, యితర ఉద్యోగులుగానో పంపించడం అవసరం ఒకచోట కూర్చునిచేసే ఉద్యోగాలలోనికి వీరిని తీసుకొనడం అవసరం గ్రామగ్రామానికీ తిరిగేపద్ధతిలో స్త్రీలను వుంచడం మంచిది కాదు, ఎవరో కొద్దిమంది, చదువుకున్నవారు యిందులోకి వస్తున్నారు గ్రామాలలోని ఆఫీసర్సుగాని, యితరులుగాని వీరి విషయంలో సరియైన ప్రవర్తన లేదుకాబట్టి, వీరిని ఆవిధంగా గ్రామగ్రామానికీ తిరిగేవిధంగా వుంచడం కాకుండా, టీచర్సుగానో, యితర ఉద్యోగాలలోనో, ఒకచోట కూర్చుని పనిచేసేవిధంగా వుంచేట్లు ఆలోచించవలసిందిగా కోరుతున్నాను మంత్రిగారు నా యీ సూచనపై తప్పకుండా ఆలోచిస్తారని ఆశిస్తున్నాను

హెల్తు సెంటర్స్ వున్నాయి మనం ప్రతిబ్లాకులోను హెల్తు సెంటర్‌లు పెడుతున్నాము హెల్తు సెంటర్ పెట్టేముందు పదివేలరూపాయలు రెండెకరాల భూములు యివ్వాలని, తెలంగాణాలో ఆరువేల రూపాయలు, రెండెకరాల భూమి యిస్తే పెడతామని వున్నది దీనితోబాటుగా మరొకవిషయం కూడా వున్నది హెల్తు సెంటర్‌ను బ్లాకుమధ్యలో పెట్టాలి వున్నవాతండ్రికి అది పనికి రాదు ఉపయోగపడే పద్ధతిలో వుండాలి. కాని ఆవిధంగా చేస్తున్నారా? ఒకచోట బ్లాకులో ఆవిధంగా శ్రీకారంచేసి వంపినప్పటికీ, గవర్నమెంట్ లెవల్‌లో దానిని మార్చి

డానికి అవకాశం లేదా? ఎప్పుడైనా ఒకసారి తప్పుగా తీర్మానంచేసి పంపి, ఆ తర్వాత వెంటనే దానిని మార్చుకొనడానికి ప్రయత్నం చేసినప్పటికీ మంత్రిగారు స్వయంగా మొదటిదాని ప్రకారమే జి ఓ లను యివ్వడం జరుగుతున్నది ప్రజలందరికీ యిది వుపయోగపడే పద్ధతిలో ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం ఆలోచించాలి నిన్న ఆడ్వయిజరీ కమిటీ సందర్భంలోకూడా మా అపోజిషన్ లీడర్ గారు చెప్పారు ఈన నియోజకవర్గంలో ఊరికి మూడునాలుగు మైళ్ళ దూరంలో రోడ్డుపక్కన వెట్టారని ప్రజలందరికీ వుపయోగపడేవిధంగా వీటిని ఏర్పాటుచేయాలవి మరొకసారి మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను

అదేవిధంగా, బ్లాక్సు రిఆర్గనైజ్ చేయబోతున్నారు కొన్ని బ్లాక్సు ఫస్టు స్టేజి, సెకండ్ స్టేజికూడా పూర్తి అయినవి కొన్ని బ్లాక్సు మొన్ననే ఏర్పడినవి Backward areas లో యింతవరకు డబ్బు ఖర్చుపెట్టకుండా మొన్న మొన్ననే వీటిని ఏర్పాటుచేయడం జరిగింది వారికి ఎక్కువ ఉపయోగంగా యివి వుండేట్లుగా చూడాలి అలాగే, యిప్పుడు రిఆర్గనైజ్ చేసే సందర్భంలో Backward areas మరింత backward గా అయిపోయే ప్రమాదం రాకుండా ప్రభుత్వం చూడాది మంత్రిగారు చెబుతూ, సమాజ వికాస కార్యక్రమాలవల్ల ప్రజలు ఎక్కువ ఉత్సాహాన్ని చూపుతున్నారని, సుమారు 22 వేల రూపాయలతో కచ్చా రోడ్డు వేయడం జరిగిందనీ అన్నారు రోడ్ల విషయాన్ని చాలామంది చెప్పారు రోడ్ల విషయంలో ఎక్కువ ఖర్చు పెడుతున్నారు గాని, ఆ ఖర్చు ఎంతవరకు సక్రమంగా జరుగుతున్నదనే విషయం ప్రభుత్వం ఎప్పుడైనా ఆలోచించినదా? అసలు ప్రభుత్వం యిచ్చే half contribution తో ఏ నిజాయితీపరుడైనా రోడ్డు వేయగలడా? అని ఆలోచించాలి. కొంతమంది మట్టిపోసి రోడ్డు అంటున్నారు. అదెప్పుడైనా ప్రభుత్వం గమనించిందా? వెయ్యి రూపాయలకు పైన గ్రామాలలో లొందలు లేకుండా చేసుకోమని డబ్బు ఖర్చు అవుతున్నది గాని, అక్కడ రోడ్లు మాత్రం కనబడడం లేదు అక్కడ అసలు రోడ్డు వున్నదీ, లేనిదీ ప్రభుత్వం ఎప్పుడైనా ఎంక్వయిరీ చేసినదా? తెలంగాణా ఫండ్సునుండి తెలంగాణా అభివృద్ధికి కొంత డబ్బు యివ్వడం జరిగింది అది బాగానే వున్నది P. W. D. కి కొంత funds యిస్తున్నాం, జిల్లా పరిషత్తుకు కొంత ఫండ్సు యిస్తున్నాం. జిల్లా పరిషత్తులకు యిచ్చేప్పుడు, మైలుకు పదివేల రూపాయలు అవ్వుయిస్తున్నాం. కంట్రాక్టర్లకు యిచ్చేప్పుడు స్థానికంగా వుండే పంచాయితీ బోర్డును consult చేయాలా లేదా? అక్కడ ఎవరు? ఆ డిపెనిషన్ కావాలి లేకపోతే వారికి యిష్టమున్నట్టుగా యిచ్చేయవచ్చునా? అట్లా

డెవలప్‌మెంట్ కమిటీలో ఈ విషయమై చాలా చర్చ జరిగింది వి ఆర్ ఎస్ వున్న ప్పుడు పంచాయతీ బోర్డు consult చేయకుండా తనయిష్టంవున్నవారికి యివ్వడం జరుగుతున్నది, అలాగే, ఆయా బ్లాకులకు సంబంధించని వారిని తీసుకొచ్చిపెడు తున్నారు ఉదాహరణకు మా జిల్లాలో ఆవిధంగా జరిగింది మా బ్లాకులో సూర్యాపేట వి.ఆర్ ని తెచ్చిపెట్టారు వి ఆర్ అంటే లోకల్ పర్సన్, అక్కడేమి జరుగుతున్నదో తెలిసినవారు, భూమి తగాదాలు రాకుండా చూసే వారు అక్కడ వుండాలి ఆవిధంగా యేమైనా ప్రభుత్వం చూస్తున్నదా? గత సంవత్సరం మార్చి 23వ తేదీన మేము చెన్నారెడ్డిగారికి, కలెక్టరుగారికి 20వ తేదీన మా బ్లాకులో జరుగుతున్న అవకతవకలను గురించి స్వయంగావెళ్ళి తెలియ జేయడం జరిగింది ఆ విషయాలేవైనా ఎంక్వయిరీ చేశారా?

డ్రింకింగ్ వెల్స్ వున్నాయి పాప్యులేషన్‌పై యివ్వదలచుకున్నారు కమ్యూనిస్టులున్న సమితిలో మాత్రం పాప్యులేషన్ లెక్క పరికించడం లేదు రికమెండ్‌చేసి పంపినప్పటికి చైర్మన్ మౌనం వహిస్తున్నారు ఆపు యిష్టంవున్న చోట మాత్రమే యివి యివ్వడం జరుగుతున్నది మంత్రిగారికి వివరాలు యిచ్చాము సరియైన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాము

మొదట వచ్చిన పంచాయితీ ప్రైజులు యిస్తున్నారు కమ్యూనిస్టు పంచాయితీల సంగతి వచ్చేప్పటికి అవి ఆలోచనలోకూడా వుండడంలేదు అయిదు సంవత్సరాలుగా పంచాయితీ ఆఫీసు కట్టాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాము భూమి కోరకు డివిజనల్ పంచాయత్ ఆఫీసర్‌కు తెలుపుకుంటే చెక్ బుక్, పాస్ బుక్ దగ్గర పెట్టుకుంటున్నారు ఎన్నికలముందు ఆ భవనం కట్టేస్తారేమోనని వారిభయం ఈవిధంగా జరుగుతున్నది

ఖాదీ బోర్డువిషయం వున్నది వివిధ గ్రామీణ పరిశ్రమలకోసం నిధులను పంచాయతీ సమితులద్వారా అందచేయాలని నిశ్చయించాము, అన్నారు మా మహిళల కాన్ఫరెన్సు జరిగిన సందర్భంలో కూడ శ్రీ తిమ్మారెడ్డిగారు యీ సంగతి చెప్పారు దేవరకొండ బ్లాకులో దంపుడు బియ్యం సంఘానికి డబ్బు యివ్వాలని సమితిద్వారా అందజేయాలని చెక్ పంపారు, కో-ఆపరేటివ్ సంఘం —ఒకతను తన భార్య, కూతురుతో స్థాపించాడు ఒకే కుటుంబం దంపుడు బియ్యం సంఘం అని వుంటే ఇది దిగమింగే సంఘం కాని దంపుడు బియ్యం సంఘం కాదు, దీనికి యివ్వకూడదు అని సమితివారు వాషవ్ పంపారు. ఖాదీ బోర్డుకు, ఒక్క వారంరోజులు పోయిన తర్వాత అవ్వకి డబ్బు యిచ్చేశారు.

సమితిద్వారా పంపకం చేస్తామని చెబుతూ సమితి రికమెండేషను పాటించకుండా యిచ్చారా లేదా అవేది వెరిఫై చేయించాలి ఇటువంటివి జరగకుండా చేయాలని నా వుద్దేశం ప్రజలు సత్యాగ్రహం చేస్తుంటే సబ్సిడీలివ్వలు యిస్తున్నాము, బీద ప్రజలకు యిస్తున్నాము అంటారు బీద ప్రజలగురించి ఎంత తక్కువ మాట్లాడితే అంతమంచిదని నా అభిప్రాయం ఎన్ని ఎకరాలున్నవారికి ఎన్ని యిచ్చారో ఎంక్వయిరీ చేయించండి మా జిల్లాలో 2,630 సబ్సిడీ బావులు యిచ్చారు ఇందులో 10 ఎకరాలు, 15 ఎకరాలలోపు వున్నవారికి ఎంతమందికి యిచ్చారు, పైవారికి ఎంతమందికి యిచ్చారు, ఎన్ని తోడారు, ఎన్నితోడలేదు, ఎన్ని పాతవి, ఎన్ని కొత్తవి— ఈ విషయాలన్నీ ఎంక్వయిరీ చేయాలి దీనిని గురించి 10 సంవత్సరాలనుంచి చెబుతున్నా రికార్డు లేదు 56-57 సంవత్సరంలో యిచ్చిన డబ్బు— సబ్సిడీ బావులు తోడనివారినుంచి వసూలు చేయలేదు మార్చిఆఖరుకు అని మళ్ళా డేటు యిచ్చారు వచ్చే అసెంబ్లీ సమావేశంలోనైనా ఎన్ని సబ్సిడీ బావులు ఎన్ని ఎకరాలున్నవారికి యిచ్చారో లెక్కలు చెబితే మంచిది పది ఎకరాల లోపువారికి సబ్సిడీ వెల్స్ ముట్టాలని, యిచ్చిన తరువాత వారు తోడాలని కండిషను వుండాలని చెబుతున్నాను ఈమధ్యన సమితుల చట్టములో సమితి మీటింగు మూడు మాసాలవరకూ జరపకుండా వుంటే ఆ సమితి ఆటోమేటిక్‌గా రద్దు అవుతుందని అమెండుమెంటు పెట్టుకున్నాము అదేవిధంగా కొన్నిచోట్ల రద్దు అయినాయి మా జిల్లాలో 4 చోట్ల రద్దు అయినాయి దురుద్దేశమా, మంచివుద్దేశమా అనేది వేరు సమస్య కలెక్టరుగారు ఆ సమితులను రద్దుచేస్తూ ప్రభుత్వానికి తెలిపారు నూర్యాపేట సమితి మీటింగు జరపక రద్దు అయిన తరువాత రికార్డు అంతా గల్లంతు చేయించి మీటింగు జరిపినట్లుగా సృష్టించినట్లుగా విన్నాము మంత్రిగారు స్టేకూడ యిచ్చారో, లేక యివ్వబోతున్నారో అని తెలిసింది ఇది బి డి ఓ ది, స్టాఫ్‌ది తప్పు అనుకుందాము కాని స్టాఫ్, బి. డి ఓ లు ఎందుకు తప్పులు చేస్తున్నారు? సమితి ప్రసిడెంటు చేతిలో వీరి వర్సనల్ రికార్డులుంటాయి కాన్ఫిడెన్షియల్ రిపోర్టులు వారు వ్రాస్తారు అందువల్ల బి.డి ఓలు సమితి ప్రసిడెంట్లు పది చెబితే అదిచేయడం జరుగుతోంది అందువల్ల వీరి కాన్ఫిడెన్షియల్ రికార్డులు వారు వ్రాయకుండా చేయాలి అట్లాచేస్తే బి.డి.ఓలు నిక్షేపంగా పదుచుకుంటారని నా అభిప్రాయం మా సమితిలో సబ్సిడీ వెల్స్ యిచ్చే విషయంలో బి. డి ఓ గారు ఫలానివారికి సబ్సిడీ వెల్ యివ్వకూడదు, వారు వెల్ తొడుతూ వీరికి [illegible] వారికి బావులున్నాయి అని రికమెండ్ చేస్తే సమితి ప్రసిడెంటు వారికి యిచ్చారు [illegible]

కావాలంటేకూడా వారు యివ్వడానికి ఒప్పుకోలేదు కనుక, ఆపద్ధతి తీసేయాలి టీచర్స్ సమస్య వున్నది రిజినల్ కాన్ఫరెన్సులో చర్చించాము ఎవరి వూరిలో వారిని వుంచితే వారు రాజకీయాలలో పాల్గొని నానా ఫండాలం చేస్తున్నారని, అందువల్ల కనీసం 5 మైళ్ళదూరంలోనైనా వుంచాలని, అందువల్ల గ్రామాలలో కొంతవరకు అవకతవకలు తగ్గించగలుగుతామని రికమెండేషను చేశాము వచ్చే జూన్, జులైలలో ట్రాన్స్‌ఫర్స్ జరుగుతాయి కాబట్టి అప్పుడైనా యిది అమలు చేయాలి — ఏ టీచరైనా తనవూరిలో టీచరుగా వుండడానికి వీలులేదు ఇది మంత్రిగారుకూడ ఆలోచించాలి సూర్యపేట విషయంకూడ ఆలోచించాలి మనం అటువంటివాటికి స్టే అవకాశం కూడ పెట్టలేదు నేను విన్నది ఎంతవరకు నిజమో, స్టే యిచ్చారో లేదో సమితి ప్రెసిడెంట్ల చేతిలో బి డి ఓలు, కాన్ఫిడెన్షియల్ రికార్డులు వారు వ్రాసేపద్ధతి—ఇవన్నీ మంత్రిగారు ఆలోచించాలి ఈ పద్ధతి మార్చకపోతే అవకతవకలు చేయడం తప్పదు ఇవన్నీ మంత్రిగారు ఆలోచించాలని కోరుతూ విరమిస్తున్నాను

(శ్రీ ఎం వీరరాఘవరావు (పర్తిపాడు) అధ్యక్షా, పంచాయతీ రాజ్యంద్వారా గ్రామాభివృద్ధికొరకు ప్రభుత్వం చాలా కృషిచేయాలనే వుద్దేశంతో ఉన్నది మైన ఆశయాలతో చట్టాన్ని తెచ్చి పంచాయతీల ద్వారా పంచాయతీ సమితులను, సమితులద్వారా జిల్లా పరిషత్తులను ఏర్పాటుచేసింది ఇప్పుడు మనంచేసిన చట్టాలు పూర్తిగా అమలు జరుగుతున్నవా లేదా అనేసమస్య ప్రభుత్వం పూర్తిగా పరిశీలించడం లేదని చెప్పడానికి ఎన్నో వేలకారణాలున్నాయి ప్రతి సమితిలోను కూడ గ్రూపు తత్వంతో పరిపాలన సాగుతోంది ఈ పరిస్థితులలో ఎవరికి చెప్పుకున్నా న్యాయం జరగడం లేదు పంచాయతి సమితులలో జరుగుతున్న అన్యాయాలగురించి జిల్లా కలెక్టరుకు నిత్యం కంప్లయింట్ క్రింద చెబితే వారుకూడ ప్రిజుడీస్ అయి ఏదోవిధంగా చేస్తున్నారు వారు చెప్పినప్పటికి కూడ చాల సమితులలో సమితి ప్రెసిడెంట్సు వెనకాలవున్న బలంవల్ల లెక్కచేయకుండా పరిపాలన సాగిస్తున్నారు పంచాయతి సమితి రూల్సు తయారుచేయడంలోనే పొరపాటు చేసినప్పుడు కఠినమైన చర్య తీసుకుంటామని నిబంధనలు పెట్టడం చాలాన్యాయం, దేశానికి అవసరం అని మంత్రిగారికి మనవిచేస్తున్నాను ఈమధ్యన ప్రభుత్వం గ్రామ పంచాయతీ చట్టం చేసింది మొదట శాసనసభలోకి బిల్లువచ్చి, పెద్ద కమిటీముందు కూడ తర్జనభర్జనలు జరిపి చట్టం చేయడం జరిగింది. ఇన్ని సార్లు మెంబర్లు సభలో చర్చలలో పాల్గొన్నారు. ఇప్పుడు మరలా గ్రామపంచాయతీ

చట్టములో మార్పులు చేయాలంటున్నట్లు వింటున్నాము కాని ప్రణాళికా మంత్రిగారు ఆశయాలకు కట్టబడి— న్యాయం జరగాలని, మొన్ననే పాస్‌చేసిన చట్టం అమలుచేసి తీరాలని దెబ్బలాడుతున్నట్లు విన్నాము అది చాల న్యాయం మేజర్ పంచాయతి బోర్డులో ఎంపికవాలుగు గ్రామాలున్నచోట 4 పంచాయతీల క్రింద విడిపోయినప్పుడు వాటిని మామూలుగా గ్రామాలుగానేవుంచి ఎలక్షనులు జరపాలంటున్నారు మామూలుగా వుంచడమంటే – ఇప్పటికప్పుడే సుమారు 2 మాసాలక్రితం జిలా కలెక్టరులద్వారా పంచాయతీల, పరిషత్తుల అభిప్రాయాలు తెలుసుకొని, తరువాత షోకాజ్ నోటీసులిప్పించి, వాటిమీదకూడ అభిప్రాయాలు తెలుసుకొని జిల్లా గెజిటులో పబ్లిష్ చేస్తున్న పరిస్థితులలో యిప్పుడు సవరణలు చేయాలని కోరడం చాల అన్యాయమని మనవి చేస్తున్నాను ప్రజా రాజ్యంలో మొన్న తయారుచేసిన చట్టములో యిప్పుడే మార్పులు తెచ్చారంటే ప్రజలు అమాయకంగా చూస్తూ ఊరుకోలేరు ప్రభుత్వము ఏ కారణంచేత యీ మార్పులు చేయాలని కోరుకున్నారో వెంటనే ప్రజలకు తెలిసిపోతుంది ప్లాను ద్వారా ఎన్ని సేవలు చేస్తామని చెప్పినప్పటికీ ప్రజలు అవకతవకలను ముందు విమర్శిస్తున్నారు మంచిని వెనుకబెట్టుతున్నారు కాబట్టి, పంచాయతి చట్టాన్ని ఏ పరిస్థితులలోను కూడ మార్చడానికి వీలులేదని మనవిచేస్తున్నాను

పంచాయతీ సమితీల డీలిమిటేషను గురించి హైపవరు కమిటీని ఒకదానిని ప్రభుత్వం నిర్ణయించి సుమారు మూడు మాసాలు తర్జనభర్జన చేసి ప్రొపోజల్సు ఆ కమిటీద్వారా పొందింది 448 పంచాయతీ సమితులను డీలిమిట్ చేసి తగ్గించినట్లయితే ఎక్కువ దుబారా ఖర్చు తగ్గిపోయి రాష్ట్రానికి చాలా ఖర్చు మిగులుతుందని శాసనసభలో ప్రకటించారు పత్రికలద్వారా స్టేటుమెంట్లు వస్తున్నాయి 448 పంచాయతీ సమితులను 298 పంచాయతీ సమితులుగా మార్చినప్పుడు రాష్ట్రానికి సుమారు ఒకకోటి 60 లక్షల దుబారాఖర్చు తగ్గుతుందని ప్రకటన చూశాము కమిటీ రిపోర్టు అమలు జరిగితే పార్టీ ప్రయోజనాలకు పరిపాలనకు అవకాశం ఉండదేమోనని కంగారుపడుతూ మరల హైపవరుకమిటీ రిపోర్టును సవరణచేయాలని కోరుతున్నట్లు విన్నాం ఇది ఎంతమాత్రం న్యాయంకాదు ప్రజాపరిపాలనలో తొందరపాటుతో మార్పులు చేసివందువల్ల ప్రజలు అసంతృప్తులై ప్రభుత్వ ప్రతిష్ఠను కోల్పోయి ప్రతిపక్షానికి ఎదురుతిరగడమే కాకుండా దేశానికి చాలా నష్టదాయకం. అందువల్ల ఏ పరిస్థితులలోనూ స్థానికసంస్థల మంత్రిగారు మధ్యలో మార్చివేసే మార్పులకు సవరణలకు కాకుండా న్యాయం జరిపించాలని వారిని కోరుతున్నాము పంచాయతీ సమితులను పరిషత్తులకు డైరెక్టు ఎన్నికలు

కావాలని కాంగ్రెస్ లో ప్రతిపక్షం ఉండాలని చాలామంది చాలాసార్లు చెప్పారు ప్రతిపక్షం ప్రభుత్వ పరిశీలనలో ఉందని చెప్పారు ఫైనాన్స్ కమిషన్ ఎక్కువ శ్రద్ధ తీసుకొని గ్రామ పంచాయతీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసే దిశగా పంచాయతీ సమితుల డీలిమిటేషను గురించి ప్రస్తావన [illegible] పిలుపుగానూ నివారణ చేయకుండా యుక్తంగా ఉండే [illegible] మన్నలను పొందాలని ప్రభుత్వాన్ని [illegible]

శ్రీ పెదిబొయినగారావు (పలాస) : [illegible] మంత్రులు మాట్లాడుతూ కొన్ని సమితులలో ఫీల్డ్ ఎడ్మినిస్ట్రేషన్ లేదని చెప్పటం వల్ల మిగిలిన సమితులలో punishments, కట్టుదిట్టం చేయాలని సమితి ప్రెసిడెంటుమీద ఖచ్చితంగా చేయాలని గట్టిదాలు వాడారు అది నిజంగా ప్రజాస్వామ్య విధానానికి విరుద్ధమైన దాకాదా అని మనం ఆలోచించాలి సమితులు ఎన్నుకోబడ్డ ప్రతినిధులు ప్రజల ప్రతినిధుల ఎన్నిక ద్వారా నిర్మించబడ్డాయి సమితులలో [illegible] లక్షలాది రూపాయలు జరగడం లేదని చెప్పను లవ్వాయిం జస్టిఫై చేసినప్పుడు దీనికి ప్రభుత్వం ఎంత పనిష్మెంటును award చేయడం సరియైన పద్ధతికాదు దానికి జవాబు మళ్ళీ ఎన్నికలలో ప్రజలే చెబుతారు అప్పుడు ప్రజా స్వామ్యం అనిపించుకుంటుంది అట్లా కాకుండా యీ మాదిరిగా ప్రభుత్వం జోక్యం లిగించుకోవడం ప్రజా స్వామ్యానికి అంత బాగుండదని నేను మనవిచేస్తున్నాను అంతేకాదు ఒక గౌరవ సభ్యులు A L C లలో కొన్ని మాటలు చెప్పి పోయ్యారు క్రొత్తవారిని పిలుస్తున్నారని చెప్పారు A L C అంటే regular school మాదిరి కాకుండా అక్షర జ్ఞానం కలిగించడంవరకే ఉద్దేశించబడిందని విస్మరించ రాదు అక్షరజ్ఞానం కలిగించిన తరువాత ఆ కార్యక్రమం అయిపోతుంది ఆపిధ పుగా గ్రామాలలో వయోజనులకు ఎక్కువమందికి విద్యాభ్యాసం కల్పించే ప్రయత్నం చేస్తున్నారు కొంతమంది సమితులలో పని బాగా జరగడం లేదు, కొన్ని అధికారాలు దుర్వినియోగం జరుగుతున్నాయని చెప్పారు మంత్రిగారి స్టేటుమెంటు చూసినప్పుడు ప్రజలు ఎంతముందుకు వస్తున్నారో కార్యక్రమంలో ఎంతవరకు పాల్గొంటున్నారో స్పష్టంగా అంకెలద్వారా తెలుస్తుంది 82.48 కోట్లు ఖర్చయినదానిలో ప్రజల కంట్రిబ్యూషను 9 కోట్ల 48 లక్షలు దాదాపు 10% అని చెప్పినారు, ప్రజలను కమ్యూనిటీ డెవలప్ మెంటు కార్యక్రమం ఆకర్షించినదోలేదో చెప్పడానికి ఇదిఒక తారాణం కమ్యూనిటీ డెవలప్ మెంటు

కార్యక్రమాలలో వ్యవసాయాన్ని ప్రధానంగా మన లక్ష్యంగా పెట్టుకున్నాము అధికారులు, అనధికారులు ఎక్కువ సమయం ఉపయోగిస్తున్నారు ఎంతో కష్ట పడుతున్నారు అధికాహారోత్పత్తికోసం ప్రయత్నం చేస్తున్నారు, కాని వివిధ activities లో co-ordination కనపడడం లేదు ఒకవైపు agricultural implements, ఎక్కువ ఎరువులు వాడాలని చెబుతున్నాం సమితులద్వారా implements వాడడానికి ఒప్పుకుంటున్నారు రైతులు బజారుకు పోయి కొను క్కుని తెచ్చుకుంటున్నారు, అవి చెడిపోయినప్పుడు కేవలం వదలేయడం జరుగు లోంది రిపేరు అయే అవకాశాలు కనిపించడం లేదు ప్రతి జిల్లాలోను ఇండస్ట్రి యల్ ఎస్టేటు పెట్టుకుంటున్నాము స్టెయిన్‌లెస్ స్టీలు తయారు చేయడము Consumer goods తయారు చేయడము కాకుండా వ్యవసాయానికి అక్కరకు వచ్చినటువంటివి బాగుచేయడానికి ఒక యూనిటు తప్పకుండా యిటువంటి కేంద్రాలలో స్థాపించడానికి ప్రభుత్వంఆలోచించాలని తమద్వారా కోరుతున్నాను సమితులలో పరిషత్తులలో అధికధనం విద్యారంగం కోసం ఖర్చుపెడుతున్నాము నిర్బంధవిద్య అమలులో పెడుతున్నాము Mid-day meals ప్రోగాం విస్తరణ చేస్తున్నాం అయినప్పటికీ ఆశించినంతమంది రైతుల పిల్లలు స్కూలుకి రావడం లేదు అనధికారులు B D O ఎంత ప్రయత్నం చేసినప్పటికీ ఆశించిన లక్ష్యం సిద్ధించడం లేదు రూల్సు ఇతర మార్గాలు అవలంబించే అవకాశాలున్నాయి వాటిని ఎట్లా వాడాలి, ఎప్పుడు వాడాలి అని ప్రభుత్వం పఱాన కొంత guidance దొరికితే చాలా బాగుంటుంది మంత్రిగారి స్టేటుమెంటులో రీజియనల్ కాన్ఫరెన్సులు మూడుచోట్ల జరిగాయి అక్కడ కొన్ని రికమెండేషన్సు చేయ బడివని ప్రయిమరీ హెల్తు సెంటర్స్ ప్రతిబ్లాకులోనూకూడా కొంత వివాదాస్ప దంగా తయారై చాలా భేదాభిప్రాయాలు వస్తున్నవి ప్రతి గ్రామంవారు తమకే కావాలని కోరడంలో చెడ్డది ఏమీలేదు అది ఎక్కడ పెట్టాలని నిర్ణయం చేసే టప్పుడు ప్రభుత్వం కొన్ని లక్ష్యాలను ఉద్దేశించినది అది బ్లాకు జనాభా అవసరా లను పూర్తిచేయాలి అక్కడ సమీపాన హైస్కూలు ఉండాలి, staff కి విద్యా పరంగా కలిగించేటట్లుగా P H C దగ్గరదగ్గర విస్తరింప చేయాలి కనీసం 10 మైళ్ళ దూరంలో ఉండాలి ఈ విధముగా కొన్ని రూల్సు చెప్పబడ్డాయి కాని కొన్ని చోట్ల కంట్రిబ్యూషను ఫార్మాలిటీ పూర్తి కాలేదని తొందరపడి నిర్ణయాలు తీసుకోబడుతున్నాయి ఇది సరియైనపద్ధతి కాదు ఫార్మాలిటీ మంచి ఉద్దేశంతో పెట్టారు కాని ఫార్మాలిటీ ముఖ్యంకాదు. కంట్రిబ్యూషను అవసరమే సరియైనచోట వసూలు చేయడానికి B.D.O. సమితులకు guidance యివ్వాలి.

లప్పకుండా నైతిక ఒత్తిడిచేసి సరియైన స్థానంలో స్థాపించే ప్రయత్నం చేయాలి అది ఏదో జనాభాలేని ఊర్లో పెట్టడం, దాదాపు 20 వేల రూపాయలులో P H C మీద డాక్టర్ల జీతం, staff జీతంకి ఖర్చుచేయవలసి వస్తుంది అది primary unit గా పని చేయవలసిన అవసరముంది ఒక vehicle ఇవ్వబడుతుంది మారుమూల P H C పెడితే జనాభాని serve చేయాలన్న లక్ష్యం వృధా అయిపోతుంది కాబట్టి ఫార్మాలటీ ముఖ్యంకాకుండా సాధించే లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు తీసుకునేటప్పుడు ఆలోచించాలని మనవి చేస్తున్నాను Establishment లో కూడా అక్కడక్కడ జాప్యం జరుగుతున్నది, బ్లాక్సు ఏర్పడిన తరువాత B D O లను నియమించలేదు కరీంనగరంలోను మా జిల్లాలోను కలెక్టరుగారు ప్రభుత్వదృష్టికి తేవడం జరిగింది సరియైన సమయానికి B D O లేకుంటే ఆఫీసర్సు లేకుండాఉంటే కార్యక్రమం కుంటుపడుతుందని మనవి చేస్తున్నాను

కలెక్టర్సుకు ఎన్నోపవర్సు ఇస్తున్నాము ఎంచాయతీ రాజ్యములో పంచాయతీ ఎక్స్‌టెన్షన్ ఆఫీసరు కార్యక్రమము ఎంతో ముఖ్యమైనది పంచాయతీ ఎక్స్‌టెన్షన్ ఆఫీసరులు చాల కొరతగా వున్నారు ఎక్కడ వాడుకోవాలనేది కలెక్టరుకు బాగా తెలిసివుంటుంది స్థానిక పరిస్థితులను బట్టి వారిని post చేయవలసిన అవసరము వుంటుంది వికేంద్రీకరణవల్ల కొన్ని మంచిలక్ష్యాలను సాధించాము ఇంకా ఇటువంటి చిన్న సవరణలుచేస్తే మంచి లక్ష్యాలను సాధించడానికి అవకాశము వుంటుందని మనవిచేస్తున్నాను

శ్రీ పి వి శివయ్య (వినుకొండ) అధ్యక్షా, పంచాయతీ రాజ్ ఒక విధముగా democraticగా centralise అయిన అధికారాన్ని, కొన్ని institutions ని మధ్య create చేసి వాటికి పంచిపెట్టడములా వుంది కాని democracy ని పంచిపెట్టడములా లేదు ప్రభుత్వము అధికారాన్ని కేంద్రీకృతముగా తన చేతులలోనే వుంచుకొన్నది ఏయే పనులు ఇంతవరకు చేస్తూవచ్చారో వాటిని పంచాయతీ సమితులు పరిషత్తులుద్వారా నిర్వహించే ఎద్దతి ఇందులో వుంది Civil, Criminal అధికారాలను విడిచిపెట్టి, వసూలుచేసిన డబ్బును ప్రజల వద్దకు ఈ మధ్యవున్న institutions ద్వారా పంపించేదానికి పంచాయతీరాజ్ ఏర్పాటయినది, ఈ సందర్భంలో ప్రజలకు మేలు చేయాలనే నదుద్దేశము వుండి వచ్చు. కాని ఇప్పుడు సమితులలోను, పరిషత్తులలోను పార్టీ జెండా ప్రాధాన్యమైన వ్యవహారంఅయిన పరిపాలన సాగుతోందని చెప్పక తప్పదు. ఈ [illegible]

వారు వుండవచ్చు, కాదని అనడములేదు అప్పులు యిచ్చేటపుడుగాని, works కి contributions ఇచ్చేటపుడుగాని, ఇతర పనిముట్లు half grant basis పైన పంచిపెట్టేటపుడుగాని సమితులలో పక్షపాతముగా వ్యవహరిస్తున్నమాట నిజము అందువల్ల సమితి ప్రెసిడెంటు, Standing Committee లకు ఎన్నిక అయిన వాళ్ళు, పరిషత్తు చైర్‌మన్, అక్కడ Standing Committee లకు ఎన్నిక అయిన వారు non-party basis పైన function చేస్తేనేతప్ప పంచాయతీ రాజ్యము యొక్క ఆశయము నెరవేరదని విన్నవించదలచుకొన్నాను

సమితులలో పనిచేసే ఉద్యోగుల సంగతి వుంది ఈ ఉద్యోగస్థుల personal files, confidential records ప్రెసిడెంటు చేతులలో పెట్టినట్లయితే B. D O దగ్గరనుంచి అందరు ఉద్యోగస్థులు ప్రెసిడెంటు చుట్టూ dance చేయవలసి వస్తుంది ఏ ఉద్యోగి అయితే తనపని చేసుకొంటూ కాలక్షేపము చేస్తారో ఆ ఉద్యోగి సమితి ప్రెసిడెంటుయొక్క అనుగ్రహమును పొందడము లేదు వినుకొండ సమితిలో 3 సంవత్సరాలలో 4 గురు B D Os మారారు అయిదవ B D O వచ్చారు Rules ప్రకారం పనిచేసిన ఉద్యోగి పనికిరావడము లేదు ఏదో ముక్కుకు సూటిగా పని జరగటమే ప్రధానమనుకొనే వారు పనికిరావడము లేదు ప్రెసిడెంటుకు అనుకూలముగా ఎవరయితే పని చేస్తారో వారు పనికివస్తున్నారు లేకపోతే లేదు Confidential reports personal files అసలు ఈ system వే తీసివేయాలని, work, merit basis పైన ఉద్యోగస్థుల బాగోగులను నిర్ణయించే పద్ధతి వుండాలని ఎన్నాళ్లనుంచో చెబుతున్నాము Personal files ని స్థానికముగా వుండే సమితి ప్రెసిడెంటుకు, పరిషత్తు చైర్‌మన్‌కి అప్పచెప్పడము మంచిది కాదు Standing Committee ల ద్వారానే పరిపాలన సాగుతోందని ఇంతకు ముందరివారు ఒకపాటి చెప్పాను Budget ని pass చేసిన తరువాత General Body కి ఏవిధమైన అధికారము వుండదు అందువల్ల Standing Committees లో చేసిన తీర్మానాలు ముఖ్యవ్యవహారములోచేసిన తీర్మానాలు. అయితే వాటిని కనీసము Standing Committee కి తిరిగి పంపించే అధికారం పైన General Body కి యిచ్చినట్లయితే బాగుంటుంది అలా పంపించిన subject తిరిగి 6 నెలలలోపు reconsideration కి రాకూడదనికి వీలు లేదని condition ని impose చేస్తే Standing Committee ల పైన కొంత కంట్రోలు వుండే అవకాశం వుంటుంది. ఇప్పుడు Standing Committees లో ఒక పార్టీకిచెందిన మనుష్యులే వుంటున్నారు. కొన్నచట్టములో proportional representation పెట్టారుకదా అది ఇతరులకు అవకాశానికి రాకుండా

Teachers విషయము Standing sore గానేవుంది డిపార్టుమెంటు కంట్రోలు వీరిపైన వున్నదా అంటే వుంది డిపార్టుమెంటు, టీచర్సుయొక్క స్థితిగతులను బాగుచేసే అధికారము వున్నదా? అంటే అది లేదు కేవలము ప్రెసిడెంటు చిత్తమువచ్చినట్లు ఎక్కడకు పడితే అక్కడకు transfer చేయడము, ఏ రకమైన Punishment ఇవ్వదలచుకొంటే ఆ రకమైన Punishment ఇవ్వడము జరుగుతున్నది ఈ వూరు సమితిలో ప్రెసిడెంటు కొత్తగా వచ్చారు ఆయనకు ఏమీ తెలియదు ఒక బ్లాకునుంచి ఇంకొక బ్లాకుకు ఇద్దరు టీచర్సును మార్చే ప్రొపోజలు ఉంటే ఆ ఆర్డరును రద్దుచేస్తూ ఆయన సంతకము పెట్టారు తరువాత చాల దూరములో ఉన్న బాపట్లబ్లాకుకు tranfer చేస్తూ కాగితాలు నడపడము teachers యొక్క request పైన transfer చేశారని ప్రాయడము జరిగింది ఒక కాగితముపైన చక్కగా ముత్యాలలాగ దస్తూకీతో సంతకము పెట్టారు రెండవ transfer కాగితముపైన ఆయన సంతకము scrawl చేసినట్లుగా ఉంది దీనిని అమలు జరగకపోతే suspension గాని dismissal గాని జరుగుతుంది ఎక్కడో 100 మైళ్ళ దూరములో ఉన్నయూరికి transfer చేయడానికి ప్రెసిడెంటు ఇష్టాయిష్టములతో నిమిత్తము లేదు ఆ బ్లాకులో ఉండే గ్రూపు తగాదాలవల్ల కొన్ని ఈ రకముగా జరుగుతున్నవి వీటి పైన ఏమైనా కంట్రోలు పెడతారా లేదా అని అడుగుతున్నాను 2 సంవత్సరాల నుంచి ఎవరో ఒకరము మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తున్నాము అసలు ఒక బ్లాకునుంచి మరో బ్లాకుకు transfer చేసే అధికారము ప్రెసిడెంటుకు లేకుండా ఉండాలి రెండు బ్లాక్సుయొక్క ప్రెసిడెంట్సు సంప్రతించుకొని ఆయనకు ఇష్టము లేని వారిని ఇక్కడకు, ఈయనకు ఇష్టములేని వారిని అక్కడకు పంపించే పద్ధతి పనికిరాదు ఎవరైనా టీచర్సు మరొకచోటకు పోతామని ప్రాతమూలకముగా కోరితే తప్ప transfer చేయకూడదు ఈ రకమయిన పద్ధతి అయితే తప్ప లేక పోతే టీచర్స్‌కు ఏ విధమైన రక్షణ ఉండదు

ఇక, ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి స్కీము ఉంది మాది డ్రింకింగ్ వాటర్ స్కార్సిటి ఉన్న గ్రామం, వినుకొండ అందుకు వినుకొండ పంచాయితీ 1962-63వ సంవత్సరంలో ప్రపోజల్ పెట్టింది అయితే మొత్తం ఫండ్స్ అంతా పంచాయితీ భరించాలి అన్నప్పుడు నిస్పృహతో దానిని మానేశాము కాని స్కార్సిటి రోజు రోజుకు పెరుగుతూ ఉండటంవల్ల, ప్రతి సమ్మర్‌లోనూ నాలుగు వేలు ప్రాగ [illegible] పరిస్థితులు ఎక్కువకాకుండా [illegible] ప్రపోజల్స్ [illegible] మంత్రిగారికి [illegible]

ప్లాన్స్ లిస్ట్‌లో చేర్చటానికి సూపరింటెండెంట్ ఇంజనీరుకు పంపామని మాకు రిప్లయి వచ్చింది మళ్ళీ ఎమి జరిగిందో మాకు తెలియటంలేదు

(Mr Speaker in the Chair)

మళ్ళీ పంచాయితీ రిపైజ్‌చేసి దానికి సంబంధించిన ఖర్చులో కొంత ఖర్చు భరించటానికి దానికి అవసరమయిన ఫండ్స్ రైజ్‌చేయటానికి ఆమోదించి పంపించి రెండు సంవత్సరాలు అయినది ఆ సంగతి ఏమైనదో ఇంతవరకూ మాకు తెలియటంలేదు దానికి ఇన్వెస్టిగేషన్ చార్జెస్ కి వేల రూపాయలు కట్టటం జరిగింది అది ఎప్పుడు చేస్తారో మాకు తెలియటంలేదు ఎవరినైనా అడిగితే కాసేపు పరిష త్తుకు సంబంధించిన ఇంజనీరు దగ్గరకు వెళ్ళమన్నారు కాసేపు శానిటరి డిపార్టు మెంటుకు సంబంధించిన ఇంజనీరు దగ్గరకు వెళ్ళమంటారు ఆయన దగ్గర వెడితే నాకు తెలియదు అంటున్నారు కాగితంపెట్టి దానివెంబడే తిరిగితే తప్ప లేకపోతే ఏమీ లాభంలేకుండా ఉంది ఆఫీసుల చుట్టూతిరిగే అలవాటులేని నా బోటివాడికి ఈ వర్ధతి బాగాలేదు ఇది రెండు సంవత్సరాలనుండి పెండింగ్‌లో ఉంది లిస్ట్‌లో చేర్చారో లేదో, ప స్టేజిలో ఉన్నదో తెలియకుండా ఉంది దానిని మంత్రిగారు విచారించి ఈ సంవత్సరమే ఇన్వెస్టిగేషన్ ప్రారంభించి పనులు ప్రారంభమయ్యే టట్లు చూడాలని కోరుతున్నాను మాన్‌పవర్ యుటిలైజేషన్ క్రింద పైలట్ ప్రాజెక్టు స్కీమ్స్ అని పెట్టారు అక్కడ ఏమీ చేస్తున్నారో నాకు తెలియదు కాని మా జిల్లాలో పైలటు ప్రాజెక్టు వేరు అయితే ఉంది దానికి సూపర్‌వైజర్, కొంత స్టాఫ్ ఉంది కాని దానిక్రింద ఒక్క పనికూడా నిర్వహించిందిలేదు దానికి కొన్ని పరిమితులు ఉన్నాయి ఆ పరిమితులు మా జిల్లాలో ఫుల్‌ఫిల్ కాకనో మరో కాని ఇంతవరకు ఒక్క స్కీముకూడా పైలట్ ప్రాజెక్టు క్రింద చేకప్ చేయంది లేదు. వినుకొండ పంచాయితీ బోర్డులో ఒక సీడ్ ఫారమ్ ఏర్పాటు చేయాలని, దానికి అవసరమయిన స్కీము, ఎస్టిమేట్స్ తయారుచేయాలని కోరింది. గవర్నమెంటు ఎప్రూవల్‌కు వెళ్ళిన ఆ స్కీము ఇంతవరకూ సంవత్సరం [illegible] అక్కడే మూలుగుతూ ఉంది ఈ సమస్యలన్నింటిని గురించి [illegible] అవసరం అవుతున్నది కనుక వీటినిత్వరగా అమలు జరిపేటట్లు చూడాలని కోరుతూ వీటిని ముగిస్తున్నాను.

(శ్రీ రామయ్య చౌదరి : అధ్యక్షా, మాట్లాడిన మంత్రిగారు ప్రవేశ పెట్టిన డిమాండులతో పాటు [illegible]

ప్రసంసించక తప్పదు సమితి కార్యక్రమాలను తిలకించినట్లయితే సెంట్ పర్సంట్ డెవలప్ అయిన బ్లాకుబు లేకపోలేదు, అలాగే ఉన్నదానికంటే చెడిపోయిన సమితులుకూడా లేకపోలేదు ఏ లక్ష్యం కోసం అయితే ఈ ప్రణాళికను తయారుచేసి వికేంద్రీకరణను ప్రవేశపెట్టాలనుకొన్నామో ఆ లక్ష్యాలు పూర్తిగా దెబ్బతిన్న పంచాయితీ సమితులు చాలా ఉన్నాయి ముఖ్యంగా ఎలిమెంటరీ విద్యా విధానం చాలా దెబ్బతీన్నదని చెప్పకతప్పదు సమితి ప్రెసిడెంటు ఏ రాజకీయపార్టీ వాడి అయినా తను గెలిచిన తరువాత అక్కడ ఉన్న టీచర్స్‌పైన, బీద విద్యార్థుల పైన దాడిచేయటం పరిపాటి అయినది కేపలం సమితి ప్రెసిడెంటుకు భజనరాయుళ్ళుగా వారు తయారైనారు కాని భాద్యతాయుతమైన ఎలిమెంటరీ ఉపాధ్యాయ పదవిని సక్రమంగా నిర్వహించే పరిస్థితిలో ఏ ఉపాధ్యాయుడు ఉండలేకపోతున్నాడని చెప్పకతప్పదు నా నియోజకవర్గంలో రెండు బ్లాకులలో స్వతంత్రపార్టీకి సంబంధించినవి అయినా సమితి ప్రెసిడెంటుగా కాంగ్రెసు అభ్యర్థినే ప్రజలు ఎన్నుకొన్నారు స్వతంత్రపార్టీ సభ్యుడు ప్రెసిడెంటు పదవికి పోడి పోవటంచేత సమితిలో ఉన్న అధికారులను ఉపయోగించుకొని అనేక విధాల ఉన్న ఉపాధ్యాయులకు, ప్రజలకు ఘోరాతిఘోరమైన అన్యాయాలు చేస్తున్నారు. మూడు మాసాల లోపల పదమూడు పద్నాలుగు సార్లు ఉపాధ్యాయులను అదే పనిగా మార్చిన సంఘటనలు ఉన్నాయి అవుట్ ఆఫ్ సమితి ఏరియాస్‌కు వంపిన సంఘటనలు ఉన్నాయి సెకండరీ గ్రేడ్ టీచర్ ప్రమోషన్ కొరకు జిల్లాపరిషత్తును కోరితే సమితి ఇది నా అధికారంలో ఉన్న స్కూలు కాబట్టి దానికి నేను పర్మిషన్ ఇవ్వను, అతన్ని నేను రిలీవ్ చేయను అనే పిడివాదానికి దిగిన సంఘటనలు ఉన్నాయి ఉపాధ్యాయులులేని స్కూల్స్ అలాగే రెండు సంవత్సరాలక్రితం శాశాలువేసినవి ఇంకా అలాగే ఉన్నాయి సమితి ప్రెసిడెంటుకు టీచర్లు జిందాబాద్ అంటేనే అంతా సక్రమంగా ఉంటుంది కనుక ఎలిమెంటరీ టీచర్స్‌కు అప్పీలు అధికారం జిల్లాపరిషత్తులకు ఇవ్వటం మంచిది సమితి ప్రెసిడెంటు ట్రాన్స్‌ఫర్ చేసినప్పుడుకాని, లేదా తనపై చర్యతీసుకొన్నప్పుడు జిల్లాపరిషత్తుకు అప్పీలు చేసుకొనే అధికారం ఇచ్చే విధంగా మార్పులు తీసుకురావాలని కోరుతున్నాను అలాకాని పక్షంలో డైరెక్టుగా ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంటు క్రిందనే వీరిని వేంచాలిని మనవిచేస్తున్నాను బావులకు లోన్‌గా 1250 రూపాయలు సబ్సిడీగా 750 ఇవ్వాలని చేప్పారు కాని సమితులలో పరిశీలిస్తే ఎంతమందికి ఎన్ని బావులు ఇవ్వబడ్డాయో చూస్తే యథార్థం తెలుస్తుంది. మీకొక బావుకోసం ప్రతిపాదనలు పంపించండి. పాత బావులను పునరుద్ధరించి కొత్త బావులుగా పరిగణించి

ర్డులో చూపిన సంఘటనలు ఉన్నాయి ఈ విధంగా ఎన్నో విధాలుగా సమితులలో డబ్బు దుర్వినియోగం కాబడుతున్నదని నేను మంత్రిగారికి మనవి చేస్తున్నాను

ఈ మధ్య మంత్రిగారు మా తాలుకాలో పర్యటనకు వచ్చారు వింజమూరు గ్రామంలో వారు పబ్లికు మీటింగులోకూడా అడ్రెసు చేశారు వారికి చెప్పుకున్నవము మా కష్టసుఖాలుకూడా వారు ఆ సమితిలో ఇద్దరుకూడా, సమితి ప్రెసిడెంట్లు ఎలాగు ప్రవర్తించేది కూడా చెప్పినాము కాని దురదృష్టవశాత్తు అక్కడ జరిగింది ఒకటైతే ప్రచారం ఇంకొకటి కనబడుతున్నది జమీన్ రైతు పత్రికలో మంత్రిగారు బిడిఓ గారిని పిలిచి పబ్లికు మీటింగులో పదిమంది ఎదుట దుర్భాషలన్నారని చెప్పి ప్రకటించారు చాల విచారకరమైన విషయం పబ్లికు మీటింగుకు అధ్యక్షుడుగా నేను ఉన్నాను అక్కడ జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు గారు ఉన్నారు మా తాలూకా తహశీలుదారుగారు ఉన్నారు పబ్లికు మీటింగుకు దాదాపు 4, 5 వేలమంది హాజరు అయినారు కాని వాస్తవంగా అదేమి జరగనటువంటి విషయాన్ని జరిగినట్లుగా చిత్రించడం వీరికి పరిపాటి అయినది కారణం ఏమిటంటే 2 సమితులు వారికి ఉన్నప్పటికికూడా కాంగ్రెసుకు ప్రజలు చేయూత ఇచ్చారనిచెప్పి రేపు జరగబోయేటటువంటి ఎన్నికలలో వారిని ఎటూ ఓడిస్తారని చెప్పి ఈ నీచమైన ప్రచారానికి వారుదిగి పూజ్యులయిన మంత్రిగారిపైన అభాండాలు వేయడం పరిపాటి అయిపోయింది దానికి దోహదమిస్తున్నటువంటి కొన్ని పత్రికలుకూడా మనం సానుభూతితో తరువాత మరల పరిశీలించాల్సిందిగా నేను వినయపూర్వకంగా ప్రార్థిస్తున్నాను అదే విషయంలో ముఖ్యంగా ఇప్పుడు మనం ప్రస్తావన చేయవలసి వచ్చినప్పుడు హెల్తు సెంటర్స్ వస్తున్నాయి హెల్తు సెంటర్లు కూడ మెజారిటీ పద్ధతి ప్రకారంకాకుండా ఎక్కడ అవసరమైన పరిస్థితులు ఏర్పడతాయో, అక్కడ ఆ ప్రజానీకానికి అవసరమైన వైద్య సదుపాయాయిలేకుండా కష్టపడుతున్నారో అటువంటి ప్రదేశాలలోనే ప్రభుత్వం దానిని స్థూలంగా పరిశీలించి హెల్తుసెంటర్స్ పెట్టడం మంచిదనిచెప్పి నేను అనుకొంటున్నాను సమితిలో ఎవరికో 10 మంది మెజారిటీ ఉంచే అక్కడ అవసరం లేకపోయినాసరే అదొక ప్రెస్టీజ్‌మైన ప్రెస్టిజ్‌గా తీసుకోవడం జరుగుతున్నది అందుకనే ఇటువంటి దానికి అనకాశం ఇవ్వకుండా వైసర్గిక పరిస్థితి, అక్కడి వాతావరణాన్నిబట్టి ఎక్కడ ప్రజలకు వైద్య సహాయము అందుబాటులోలేని పరిస్థితి ఉంటుందో అక్కడ ఈ సమితి హెల్తు సెంటర్సును పెట్టాలనిచెప్పి నేను ముఖ్యంగా వారిని ప్రార్థిస్తున్నాను ముఖ్యంగా ఇంకొక విషయం ఈ సమితులకు జీపులు ఇస్తారు

నెలకు ఇంత పెట్రోలు అనిచెప్పి వాళ్ళకు కూపన్సుయిస్తారు. కాని ఈ పనులు ఏ కార్యక్రమంకోసం తిరుగుతున్నాయనేది ముఖ్యంగా నిలించాలి సమితి ప్రెసిడెంట్లకు ఒక క్వాలిఫికేషను పెడితే బాగుంటుందేమో వాళ్ళు కాంట్రాక్టర్లుగా కాంట్రాక్టులు చేయకుండా ఉంటే బాగుంటుంది నేను మీకు విన్నవిస్తున్నాను కాంట్రాక్టరు సమితిలో ప్రెసిడెంటు పెళ్ళి, ఖర్చుకు ఉడయగిరి సమితి ప్రెసిడెంటు కాంట్రాక్టరు [illegible] వారు రూ 2,500ల ఒక పనికి అయిన [illegible] మేపను ముంతో దాదాపు రెండు చిల్లర రిపేరు [illegible] రకంగా అయిన సమితి ప్రెసిడెంటే కాంట్రాక్టరు [illegible] పాలన ఎలాగు ఉంటుందో ఏ పరిస్థితులు దారితిస్తాయో గమనించవలసినదిగా నేను మంత్రిగారిని ప్రార్థిస్తున్నాను ఇప్పుడు మంత్రిగారు తీసుకొనివచ్చిన స్టేషన్ నూతన విధానాన్ని [illegible] యితీ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించాలని ప్రార్థిస్తూ [illegible] ఎన్నుకొని అవలంబించినందుకు వారికి నేను ధన్యవాదాలు చెప్పుతూ ఇంటితో ఎనిమిస్తూ ఉన్నాను

శ్రీ ఎస్ జగన్నాథం (నరసన్నపేట) అధ్యక్షా, ప్రభుత్వం దగ్గరనుంచి ప్రజలలోకి అధికార వికేంద్రీకరణ చేస్తే చాల బాగుంటుందనే ఉద్దేశంతో ఈ పంచాయతీ సమితుల, జిల్లా పరిషత్తుల చట్టాన్ని తీసుకువచ్చారు అయితే చట్టం పాసుచేసి, జిల్లా పరిషత్తులు సమితులు ఎర్పాటుచేసినంతవరకు ఈ అధికార వికేంద్రీకరణ ఉన్నదేమో కాని పరిపాలనా పద్ధతిని చూస్తే నేతిబీరకాయలో ఎంత నేయి ఉందో ఈ అధికార వికేంద్రీకరణలో అంత అధికారవికేంద్రీకరణ ఉన్నదని మాత్రం నేను మనవిచేసుకుంటున్నాను ఎందుకంటే ప్రభుత్వం, సమితులు, జిల్లా పరిషత్తులు ఎంతవరకు పనిచేస్తున్నాయంటే ఇంచుమించు పోస్టాఫీసు బిజినెసు పనిచేస్తున్నాయన్న మాట, వారికి ఎంతవరకు అధికారం సంక్రమింప జేశారు ప్రభుత్వంవారు ఇప్పుడు సమితులకు ఈ ఏ సంవత్సరాలకు స్కీమాటిక్ బెడ్జెటు క్రింద 12 లక్షల రూపాయలు ఇచ్చి ఒక పాలసీ డిక్లేటు చేసి ఉన్నారు ఈ సంవత్సరంలో దీనికి ఇంతఖర్చు పెట్టండి రోడ్లకు ఇంతఖర్చు పెట్టండి, స్కూల్సుకు ఇంత ఖర్చు పెట్టండి అని చెప్పేసి ప్రభుత్వంవారు ఒక data గా schematic budget నిర్ణయించియున్నారు, దానిని మీరు సక్రమంగా చేసుకోండి, నీళ్ళాకాలు పెట్టుకోండి అని అంటున్నారేకాని సమితికిమీరు ఏవిధముగా అధికారాలు,

ఇచ్చారని అంటున్నాను స్థానికి పరిస్థితులను బట్టి ఏ పద్దుక్రింద ఎంత ఖర్చు పెట్టాలో, అంటే రోడ్లకు ఇంత ఖర్చుపెట్టాలని, స్కూల్సుకు ఇంత ఖర్చుపెట్టాలనేది సమితికి తెలుస్తుంది, ప్రెసిడెంటుకు తెలుస్తుంది, మెంబర్సుకు తెలుస్తుంది అంతేకాని మీరు ఈవిధంగా ఖర్చుపెట్టండి అని నిర్ణయించి చెప్పడంలో అది అధికార వికేంద్రీకరణ అనిపించుకోదేమో నని అంటున్నాను ఎందుకంటే పరిస్థితులనుబట్టి ఒక గ్రామంలో రోడ్డు కావాలంటారు, ఒక గ్రామంలో స్కూలుబిల్డింగు కావాలంటారు. మీరు నిర్ణయించినటువంటి పద్ధతి ప్రకారం ఆవిధముగా ఖర్చు అవుతుంది, రెండవపైసా ఎక్కడా ఖర్చుపెట్టడానికి వీలుకాకుండా పోతుంది అందుచేత ఆ అధికారం కనీసం సమితికి మీరు ఇచ్చినట్లైతే స్థానిక పరిస్థితులనుబట్టి వారు ఖర్చుచేసుకోవడానికి అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నాను, తరువాత ఇప్పుడు ఈ డిపార్టుమెంట్సు ఉన్నాయి ఈపంచాయితీ రాజ్యములో పనిచేస్తున్న ఉద్యోగస్తులకు ఇతర డిపార్టుమెంటులో పనిచేస్తున్న ఉద్యోగస్థులకు ఎంతవరకు కో ఆర్డినేషను ఉన్నదంటే అసలు ఏమీలేదని చెప్పాలి ఎందుచేతనంటే నేను సమితి అధ్యక్షుడుగా ఉన్నాను కాబట్టి మా అనుభవములోని ఈ విషయాలన్నీ చెప్పగిలను, ముఖ్యంగా ఒక్క అగ్రికల్చరు డిపార్టుమెంటువారు ఏదైనా కాస్త సహకరిస్తున్నారేమో కాని తక్కిన డిపార్టుమెంట్సు మాత్రం ఎంతమాత్రం సహకరించడం లేదనిమాత్రం నేను మనవిచేస్తున్నాను ముఖ్యంగా ఈ డిపార్టుమెంట్సు ఉద్దేశం ఎలా ఉన్నదంటే వారికి ఏవో వారసత్వం హక్కులున్నట్లు, ఆ హక్కు పోగొట్టుకోవలసి వచ్చినట్లు వారు భావిస్తున్నారు అందులోముఖ్యంగా ఎడ్యుకేషను డిపార్టుమెంటువారితో చాల ఇబ్బందులు కలుగుతూ ఉన్నాయి. సమితులలో కాని జిల్లా పరిషత్తులలో కాని— ఎందుకంటే ఇప్పుడు మీరు క్రైండ్ టీచర్సు లేకపోతే అన్‌క్రైండ్ టీచర్సును వేసుకోమని చెప్పి అవ్వారు హైదరాబాదులో ఎక్కువగా అన్‌క్రైండ్ టీచర్సును వేసుకుంటున్నారు కాని ఆంధ్రలో అన్‌క్రైండ్ టీచర్సు వేసుకోవాలంటే జిల్లాలలో ఉన్నటువంటి అధికారుల వద్దమంచి ఎగ్జంప్షను తీసుకొని గాని వేయకూడదని అన్నారు మరి వికేంద్రీకరణ అన్నప్పుడు స్థానిక పరిస్థితులను బట్టి ఒక అన్‌క్రైండ్ టీచరును వేసుకోవడానికి సెక్రిటరీ ఫీలవ్వారు— ఎక్స్‌టెన్షను ఆఫీసరు, ఎడ్యుకేషను ఉన్నాడు— ఆయన అభిప్రాయాన్ని చెప్పిన తరువాత ఆయనను తీసుకోవటానికి [illegible] తీసుకోవాలో వాళ్ళు అర్థంకావడం లేదు ఆ పద్ధతి ఎందుకు మార్చవలసి వచ్చిందో అర్థంకావడం లేదు ఎగ్జంప్షను వచ్చేవరకూ ఇంత దానికి వీలులేకుండా ఇప్పుడు [illegible]

ఎప్పుడూ అంటే రాము ఒక 6 మాసాలో సంవత్సరం వరం exemptions రాండా ఉన్నాయి ఎమివాల ఎప్పుకో ఎగ్జెంప్షను వస్తూఉంటే ఆనాడు పీలం ఖర్చవుం జరుగుతూ ఉన్నది, లేకపోతె దావాలు పెసిసిటువంటి పరిస్థితులుకూడ ఉన్నాయి ముసినిపాడు పంచాయితీ సమితిలో పీతం ఖర్చకపోవడంవలన దావా పెసిసి పరిస్థితికూడ ఉన్నది, తరువాత డిక్రీ అయినది తరువాత ఖర్చులతో సహా కక్షుకోవలసివచ్చింది ఈవిధంగా అధికార వికేంద్రీకరణ అవిచెప్పి ఎగ్జెం ప్షను డి యి ఓ చేతులలో ఎందుకు పెట్టాలని అడుగుతున్నాను తరువాత ఈ ఫంక్సి కొన్ని ఒక హెడ్‌నుంచి మరో హెడ్‌ము డైవర్టు చేయాలంటే గవర్న మెంటు పర్మిషను కావాలంటున్నారు, సరే ఒక మేజరు హెడ్‌లో సబ్ హెడ్ నుంచి డైవర్షను కావాలంటే ఏదో రిజల్యూషనో, లేకపోతె స్టాండింగు కమిటీ రిజల్యూషనో పెట్టుకొని ఖర్చు పెట్టడానికి ఆమోదించవచ్చునని చెప్పారు కాని ఒక మేజరుహెడ్‌నుంచి రెండోమెజరుహెడ్‌కు డైవర్షన్ ఆఫ్ ఫండ్స్ చేసుకోవా లంటే గవర్నమెంటు పర్మిషను రావాలంటున్నారు మరి అధికార వికేంద్రీకరణ అని చెప్పినప్పుడు దీనికి గవర్నమెంటు పర్మిషనుకు ఎందుకు వ్రాయాలో నాకు అర్థం కావడంలేదు సరే రాయవచ్చు వ్రాస్తే ఎంతకాలంలో జవాబు వస్తుం దంటే కనీసం 6 మాసాలు పడుతుంది చిన్న ఉదాహారణ చెబుతాను గత మార్చి నెలాఖరులోగా డబ్బు అంతా ఖర్చు పెట్టాలి ఒక హెడ్‌క్రింద 900 ల రూపాయలు మిగిలిపోయాయి మార్చి 28 వరకు ఉన్నాము అంతమిగిందు పర్మిషనుకు రాసిఉన్నాము పర్మిషన్ రాలేదు మార్చి 28వ తారీకున స్టాండింగు కమిటీ పెట్టి సమితి జనరల్ ఖాడీ పెట్టి అందులో తీర్మానం పెట్టుకొని బి డి ఓ చేత ఖర్చు పెట్టించాము తరువాత గవర్నమెంటుకు రాటిఫికేషనుకు వ్రాస్తే నిన్ను ఎవరుఖర్చు పెట్టమన్నారని చెప్పి బి డి ఓ గారికి ఎక్స్‌ప్లనేషను అడిగి ఉన్నారు మరి ఈవిధంగా ఖర్చుపెట్టవలసిన ఆవశ్యకత ఉంటే, అర్జెన్సీ ఉంటే, ఖర్చు పెట్టిన తరువాతనుకూడ రాటిఫై చేయకుండా బి డి ఓ గారివి ఎక్స్‌ప్లనేషను అడుగుతూ ఉంటే మరి సమితులు ఏవిధముగా డబ్బు ఖర్చుపెట్టాలి అన్నీ చేమ ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

తరువాతము ఈ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్సు విషయంలో బి డి ఓ కు ఏమీ కంట్రోలు లేకుండాఉన్నది. ఏదైనా ఎక్స్‌టెన్షన్ ఆఫీసరుకు సవిచెప్పిఎవైతే "నువ్వు ఎవరివిమ్మ్యా మా డిపార్టుమెంటుళ్ళ హెడ్ ఉన్నాడు, ఆయనకు మేము రెప్పాన్సిబుల్ కావిమీకు మేము రెప్పాన్సిబుల్ కాదు" అన్నిఅభ్యాబ్దాలు ఉన్నవట్టుగానే నంతరాళాలు కూడ ఉన్నాయి అయితే కంట్రోలు ఎంతవరకు ఉండాలి ఏదిఉండ్

చేసేయమని నేను అనలేదు కాని సక్రమంగా పని చేయించుకొనేంతవరకైనా సరైనటువంటి కంట్రోల్ లేకపోయినట్లైతే మాత్రం ఈ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్సు సరైన పద్ధతిలో పని చేయలేరని మాత్రం నేను అనుకుంటున్నాను బి డి ఓ ఏదైనా ఎక్స్‌టెన్షను ఆఫీసరుకుకబురంపితే ఆయనఅక్కడ సమయానికి దొరకడు తన స్వంత పనిమీద పోతాడో లేకపోతే మరేపనిమీద పోతాడో ? తీరా మరునాడువచ్చి అడిగేటప్పటికి, అయ్యా, మా డిపార్టుమెంటల్ హెడ్ పన్ను రమ్మన్నాడు, అందువల్ల నేను హెడ్ క్వార్టర్సు వదిలి వెళ్లివలసి వచ్చింది అని అంటున్నారు డిపార్టుమెంటల్ హెడ్‌కు అది ఎంతవరకు నిజముఅని జాబుబ్రాస్తే, నిజమేనని అంటున్నారు కాని ఎందుకు పంపించారు అంటే దానికి సరైన సమాధానంలేదు ఈవిధంగా ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్సు బి డి ఓ కంట్రోలుతప్పి బి డి ఓ కు సరైన సమాధానం చెప్పకుండా సక్రమంగా పని చేయకుండా ఉన్నంత కాలం ఈ కో ఆర్డినేషను లేనంతకాలం సక్రమంగా సమితులు పని చేయలేవని మాత్రం నేను మనవిచేస్తున్నాను తరువాత బి డి ఓన్ లో ఎదో రెవిన్యూ బి డి ఓస్ అయితే కొంతవరకు భయంతో ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్సు పని చేస్తున్నారేకాని రెవిన్యూ బి డి ఓస్ కాకుండా, ఎగ్రికల్చరుగాని, కోఆపరేషను కాని, ఇతర డిపార్టు మెంట్సునుంచి వచ్చినటువంటి బి డి ఓస్ అంటే ఎక్స్‌టెన్షను ఆఫీసర్సుకు ఏమాత్రం భయం లేకుండా ఉందని మనవిచేస్తున్నాను

అందుచేత ఈ Co-ordination వచ్చే మార్గము ఏమైన ప్రభుత్వము ముందు ఆలోచించి అవి సక్రమంగా నడిచేట్టు చూడవలసిందిగా నేను మనవిచేస్తున్నాను తరువాత ఈ funds release చేయడంలోకూడా ఆలస్యం చేస్తున్నారు 1963 అక్టోబరు, నవంబరు, డిసెంబరులో release కావలసిన funds ఫిబ్రవరి మొదటి వారములో release చేస్తే, ఏ విధంగా అవి ఖర్చుపెట్టే దానికి సాధ్యం అవుతుంది ? గత జనవరిలో Animal Husbandry క్రింద పనిచేస్తూ ఉండే డాక్టరుకు, అయన నిభ్బందికి జీతాలులేకుండా ఉంచవలసిన గతికూడా పట్టింది అక్టోబరు, నవంబరు, డిసెంబరులో release కావలసిన funds ఫిబ్రవరి మొదటి వారములో release అయినాయి అటువంటి పరిస్థితులలో ఎట్లా వాళ్లు జీతాలు తీసుకొంటారు ? ఎట్లా పాళ్ళు దీనిని ఖర్చుపెట్టుకొంటారు ! మరి B D O ఆ మొత్తాలు ఖర్చుపెట్టవలసిన పద్ధతి ఉన్నప్పుడు, అయన ఖర్చుపెట్టలేకపోతే ఆ [illegible] చేయలేదని ఆయని మీద వేటనే చర్యతీసుకోవలసిన పరిస్థితులు ఉన్నాయి కావి ఈ విధంగా funds release కానప్పుడు అయన target ఎట్లా పూర్తి చేసుకోగలడు అని అడుగుతున్నాను ఈ Primary Health

Centres విషయంలో చాలా లోపాలు ఉన్నాయి ఈ లోపాలు కూడా మంత్రి గారికి పెద్దలోపాలుగా కన్పించక పోవచ్చును కాని వాస్తవంగా స్థానికంగా ఉన్న పరిస్థితులనుబట్టి అక్కడి ప్రజల ఆందోళనను బట్టి, ఇవి చాలా ముఖ్యమైన లోపాలని నేను అనుకొంటాను, మొట్టమొదట ఈ Primary Health Centres establish చేశారు ఇవి ఈ పంచాయితీ సమితులు, గవర్నమెంటు, ప్రజలు ఉన్నంతకాలము ఉండాలనే ఉద్దేశంతోనే పెట్టారని నేను భావిస్తున్నాను అయితే ముఖ్యంగా అందులో ఉన్నటువంటి సిబ్బంది రోజువారి పనిచేయవలసియుంటుంది F N O, M N O, లోటి Sweeper ఈ నాలుగు మంది ఉద్యోగులు ఉన్నారు మరి ఆ Primary Health Centres ఉన్నంతవరకు ఆ ఉద్యోగులు ఉండాలని ఉద్దేశమో లేకపోతే తీసివేయాలనే ఉద్దేశమో నాకు అర్థం కావడంలేదు. ఇప్పుడు ప్రతి సంవత్సరం వారి renewal కొరకు పంపించుకోవాలి ఇప్పుడు నరసన్నపేట పంచాయితీ సమితిలో F N O, M N O లను ప్రతి సంవత్సరం ఏప్రిల్ వచ్చేసరికి తీసివేయాలి మళ్ళీ appoint చేయాలి పోనీ వారిని మళ్ళీ appoint చేయడానికి తగిన అధికారము ప్రెసిడెంటుకు ఇచ్చారా అంటే ఇవ్వ లేదు గవర్నమెంటు యొక్క prior approval కావలెనని అంటున్నారు అక్కడ వారు prior approval కు వ్రాసి ఆరు మాసాలు అయింది, ఇంత వరకు ఆ prior approval రాలేదు వారు ఉద్యోగాలు చేయలేకుండా ఉన్నారు F N O, M N O Sweeper లేకుండా ఆ hospital ఎట్లా నడుస్తుందని అడుగుతున్నాను Sweeper ఉద్యోగాలు Stage I ఉన్నంత కాలము ఉన్నది, Stage II వచ్చేసరికి తీసివేశారు మరి Sweeper లేకుండా hospital ఎట్లా, run అవుతుందని మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను కలెక్టరు గారికి వ్రాసు కొన్నవారు వ్రాసి మూడు మాసాలైంది ఇప్పటివరకు Sweeper ఉద్యోగము పూర్తిచేయలేదు ఆ Primary Health Centre కు మంత్రి రామచంద్రారెడ్డి గారు తరువాత Health Minister గారు కూడా వచ్చి ఉండినారు వారికి ఈ విషయాలన్నీ చెప్పితే, ఇవి నాకు సంబంధించిన విషయాలుకావు Planning Minister గారితో సంప్రతించి తగిన orders పంపిస్తానని అన్నారు. Health Minister వచ్చిపోయి ఆరుమాసాలు అయింది, ఇంతవరకు ఆ మూడు posts, కాళీగానే ఉన్నాయి మరి Sweeper ఉద్యోగము మాత్రము [illegible] కలెక్టరుగారు fill up చేసి పంపించినారు [illegible] ప్రభుత్వము [illegible]

వంటి పద్ధతిలో పనిచేసి వారిలో సమ్మకం కలిగించిన నాడే, పనులు సక్రమంగా జరుగుతాయని మాత్రం మనవిచేస్తున్నాను

తరువాత, Education కు సంబంధించి, రోజుకు ఒక తరహా "G O లు వస్తున్నాయి" Trained teachers లేనప్పుడు, untrained teachers ను వేసుకొన్నాము తరువాత trained teachers ను వేసుకొన్నప్పటికిని, మొట్ట మొదట G O ప్రకారం ఆరు మాసాలంటే ఎక్కువ వారు ఉండకూడదని, ఆరు మాసాల తరువాత వారిని తీసివేయాలని, మరల వారిని వేసుకోవచ్చునని ఒక G O ఉండేది అది కొంతవరకు సక్రమంగా ఉండేది ఎందుకంటే అది సమితి అధ్యక్షుని చేతిలో ఉన్నది తీసివేసిన మరునాడే మరల అతనిని వేసుకోవచ్చు, ఆ విధంగా అతడు పనిచేసే మార్గం ఉండేది కాని డిసెంబరులో ఒక G O వచ్చింది ఒక teacher ను గాని, ఇతర ఉద్యోగస్తులనుగాని temporary గా appoint చేస్తే, వారిని మూడు మాసాలకంటే ఎక్కువ ఉంచకూడదు, మూడు మాసాల తరువాత continue చేయాలంటే, ఆ జిల్లాపరిషత్తు Finance Standing Committee prior approval తీసుకొని వారిని continue చేయాలని ఆ G O లో ఉన్నది మరి దానికి విరుద్ధంగా B D O గాని, Secretary గాని పనిచేసేటట్లయితే, ఆ విధంగా appoint చేయబడిన ఉద్యోగులకు ఇచ్చినటువంటి జీతాలు ఆ B D O లేక Secretary గారినుండి వసూలు చేయబడునని కూడా ఆ G O లో ఉన్నది మరి ఈ పద్ధతిలో, మూడు మాసాములకంటే ఎక్కువ ఉండకూడదు అంటే అర్థం ఉన్నదా? పోనీ untrained teachers విషయం అయితే సరే అనుకోవచ్చును SSLC pass అయి, రెండు సంవత్సరాలు training అయిన వారి విషయంలో కూడా వారు జిల్లాపరిషత్తు Selection Committee Pannel లో లేదని, trained teachers ను కూడా 6 మాసాలకంటే ఎక్కువకాలము వారిని ఉంచకూడదని అంటున్నారు. పోనీ, 6 మాసాల తరువాత వారిని తీసివేసి మరల వారినే తీసుకోవచ్చు అంటే అలాగే ఉంటుంది కాని, వారినికాకుండా, కొత్త వారిని వేసుకోవటం, కనీసం 6 మాసాలుగాని, 6 మాసాలుగాని పనిచేసినటువంటి వీడి [illegible] కోసం ప్రత్యేకంగా చెప్పుకోవటం, లేక మళ్ళీ వచ్చే untrained [illegible] ప్రత్యేకంగా చెప్పుకోవటం కంత ఆలోచించవలసి యున్నది [illegible] విధంగా G O [illegible] మాట్లాడుతున్నారని అడుగుతున్నాను [illegible] Committee [illegible] ఒక సంవత్సరంవరకు [illegible]

training పొంది, pass అయివచ్చి మూడు మాసాలు, ఆరు మాసాలు అయిన తరువాత కూడా, ఎవరో ఒకరి పైరవీలవల్ల, ఒక institution పైరవీలవల్ల ఆయన బాధపడవలసిన పరిస్థితి ఈనాడు వస్తున్నది ఇటువంటి పరిస్థితిని ఎందుకు కలుగచేయవలెనని మంత్రిగారిని నేను ప్రశ్నిస్తున్నాను అందుచేత ఎటువంటి ఇబ్బందులులేకుండా స్థానికంగా ఉన్నటువంటి పరిస్థితులనుబట్టి ఏ విధంగా పని చేసుకోవాలో, ఆ విధంగా చేసుకోడానికి వారికితగిన అవకాశం జిల్లా పరిషత్తు Chairman కు గాని, అధ్యక్షులకుగాని కల్పిస్తారని ఆశిస్తున్నాను తరువాత ఈ transfers విషయంలోకూడా చాలా ఆందోళన కలుగుతూ ఉంటుంది Transfers చేయకూడదని గాని, చేయాలనిగాని కాదు. ఆ స్థానిక పరిస్థితులనుబట్టి చేస్తూ ఉంటారు ఒక చిన్న విషయం చెప్పుతున్నాను ఒకప్పుడు ఒక teacher ను కొన్ని పరిస్థితులలో transfer చేయవలసి వచ్చింది, చేశాము అందుకు అతడు ఒక సమితి member ను తీసుకువచ్చి ఆ transfer ను cancel చేయవలసిందిగా చెప్పించివాడు, అందుకు ఆ B.D.O. ఇతిగో ఈ పరిస్థితులలో, ప్రసిడెంటు ఆ విధంగా చెప్పారనో లేక administration grounds లోనో చేశాము, మళ్ళీ దీనిని cancel చేయడానికి వీలులేదని అన్నారు. అప్పుడు అతడు ఆ సమితి మెంబరు ఎదుటే B D O గారితో "అయితే మీరు ఇక్కడ ఎంత కాలము ఉంటారో చూస్తాను"అని దాబాయించి వెళ్ళిపోయాడు, మరి అటువంటి teacher ను అక్కడ ఎంతకాలము ఉంచుకోవాలో నాకు అర్థం కావడంలేదు, అటువంటి పరిస్థితులలో ఏవైనా 1, 2 transfers చేసినప్పుడు, దానికి ఎంతో పెద్ద ఆందోళనచేస్తూ ఇష్టంవచ్చినట్లు చేస్తున్నారని అనడం ధర్మంకాదు అందువల్ల transfers అనేది ఆ పరిస్థితులనుబట్టి, అనుకూలాన్నిబట్టి జరుగుతూ ఉంటాయి అటువంటప్పుడు నెలకు ఒక G O. 2 మాసాలకు G O. issue చేయడం ఎందుకో అర్థంకావడంలేదు ఈ transfer విషయంలో B. D. O. periodical గా report submit చేయాలని ఒక G.O. ఉంచే, ఆ తరువాత, జిల్లాపరిషత్తు మరి ఏదో పరిస్థితులలో కొన్ని transfers చేస్తూ ఉంచే, వాటిని గురించి ఆ Chairman monthly returns Secretary గారికి పంపించాలని అంచే, ఒక non-official head ఒక subordinate officer కు తెలియచేయడం అవుచే, ఎంత చిన్నగా ఉంటుందో, ఒకసారి ఆలోచించుకోవలసినది కోరుతున్నాను. ఏ ఉద్దేశంతో ఈ విధంగా చేస్తున్నారో అర్థంకావడంలేదు. ఈ non-official heads కు తగిన అధికారాలు ఉంటున్నాయి, ఈ B. D. O. అయితే మరే. మనకు Government [illegible]

తీసుకోవచ్చు కాని జిల్లాపరిషత్తు Chairman పై ఏ విధంగా చర్య తీసుకోగలరు? వారు ఇష్టంవచ్చినట్లు ఒక teacher ను 4 సార్లు tranfer చేసినకూడా, వారిపైన ఎటువంటి చర్య తీసుకోగలరు? అందుచేత అటువంటి G O లు pass చేయకుండా, సమితులకు, జిల్లాపరిషత్తులకి సరియైన అవకాశము కలిగించి, వారు మాటిమాటికి transfers చేయకుండా ఉండేట్టు వారికి తగిన instraction ఇస్తే బాగుంటుంది తరువాత జీప్ను విషయం చాలా మంది చెప్పారు. ఒక జీపు అది ఎంత rickets condition లో ఉన్నాగాని, దానిని 10 సంవత్సరాలు అయితే గాని condemn చేయడానికి వీలులేదు అంటున్నారు 1958 లో form అయినటువంటి సమితికి మొట్టమొదట Block Office 1959 లో వచ్చింది వారికి ఇచ్చిన జీపు చాలా rickety గా ఉన్నది, condemn చేస్తే బాగుంటుందని వ్రాస్తే, కనీసం 10 ఏళ్ళు అయితేగాని అది మార్చడానికి వీలులేదని అన్నారు ఈ విధంగా చూసినకు condemnation కు వ్రాసిన తరువాత, ఈనాటికి దాని spairs కొరకు అంటే ఈ అయిదు సంవత్సరాలలో 12 వేల రూపాయలు ఖర్చుకు అంగీకరించినప్పుడు 18 వేలు ఇచ్చి కొత్త జీపు తీసుకోవడానికి అంగీకరించలేదు.

సమితిలో ఉన్న జీపులు rickety condition లో ఉన్నదని అదిమార్చి కొత్తదికొంటే బాగుంటుందని, 10 సంవత్సరాలైనదని వ్రాస్తే, అది condemn చేయడానికి వీలులేదని అన్నారు. ఇంతవరకు దానికి అయిన 12 వేలు మరమ్మతులకు అంగీకరించాము గాని 14 వేలు పెట్టి కొత్తది కొనుక్కొనుటకు అంగీకరిస్తే ఎంత బాగుండేది? దానిని సమితి వస్తువులకు వాడటమేకాదు, కలెక్టరు రెక్విజిషన్ చేసేటప్పుడు N D F Collections National Savings Collections తీసుకుపోయారు రిపేర్లు చేసిన వారం రోజులలో దానిని తాసిల్దారు పట్టుకొని తిరిగి అది పనికిరాకుండా తీసుకువచ్చి సమితులకు ఇవ్వచెప్పుతుంటే రిపేర్లు చేయించుకోవలసి వస్తోంది. ఈ విధంగా రిపేర్లకు వేలకొద్దీ డబ్బు ఖర్చు అయిపోతోంది. ఆ పాత జీపే కొన్ని వేలు ఖర్చు పెట్టే దానికంటే కొత్తది కొన్నప్పుడు దానికి అంగీకరిస్తే ఎంతో లాభంగా ఉంటుందని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

Drinking Water Supply..గురించి ఈ 15 సంవత్సరాల కాలములో 2 Villages, Cover up అయినవి. ఇంకా 10% cover up చేయాలని నిర్ణయించి ఉన్నారు. ప్రతిపక్షాలవారు చాలా * కాని ఈ

Village Volunteer Force మొదలైన వాటికి ఎంబ్బ ఖర్చు పెట్టేకంటె drinking water supply కి ఖర్చుపెట్టితే బాగుంటుంది ఇది నేను సభకి అధ్యక్షునిగా చెబుతున్నాను—Village Volunteer Force recruitment, చాల కాగితాలపైన జరుగుతోంది వాస్తవానికి దినిపట్ల ఎటువంటి ఉపయోగం లేదు ఇది waste చేయకుండ drinking water supply ను బలించి ఎట్టిపోవ శ్రద్ధ తీసుకుంటే బాగుంటుంది

Artificial insemination centres, open చేస్తున్నా దానివల్ల ఒక ఇబ్బంది కనబడుతోంది—ఆవుపాడి లగ్గిపోతోంది ముఖ్యంగా మా కంట్లో జరిగిన విషయం చెబుతాను Artificial insemination జరిగి దూడ పుట్టిన తరువాత, ఆ దూడ వారంరోజులలో చనిపోయింది 2 సేర్లు ఇచ్చేది లగ్గిపోయింది దానికి కారణం, Extension Officer-Animal Husbandry కి ఎంబరుచేస్తే, చెప్పలేను అన్నారు ఈ విధంగా 10 15 మంది దగ్గరకుండి అటువంటి విషయాలు విన్నాను ఈ artificial insemination వల్ల దూడలు పెద్దవి పుట్టుతున్నాయిగాని, పాడితగ్గిపోతోందని చెబుతున్నారు అది దృష్టిలో పెట్టుకొని ఈ విషయమై పరిశోధనచేసి తెలుసుకోవాలని మనవిచేస్తున్నాను

పాత పట్టణం పంచాయితీలో 12 మంది వరకు ఓటర్లు వోటర్సు లేకుండా, తీర్మానంలేకుండా స్వంతానికి ఖర్చుపెట్టుకున్నారని, 9 మంది మెంబర్సులో 8 మంది మెంబర్సు ఆ పంచాయితీని సూపర్‌సీడ్ చేయాలని, ఎంక్వైరీ చేయాలని కోరితే, కలెక్టరుగారు స్వయంగా ఎంక్వైరీచేసి ఆ పంచాయితీని సూపర్‌సీడ్‌చేస్తే ఏ కారణంచేతనో, ఆ పంచాయితీ ప్రెసిడెంటు వచ్చి మంత్రిగారినుంచి స్టే ఆర్డర్ పుచ్చుకొని వెళ్ళాడు కలెక్టరుగారు ఇంచుమించు ఒక నెల ఎంక్వైరీచేసి ఆడిట్ రిపోర్టుననుసరించి 12 వేల embezzle చేసినందున పంచాయితీని సూపర్‌సీడ్ చేసిన తరువాత, దానికి మంత్రిగారు stay ఇవ్వడంలో అర్థము కనిపించుటలేదు Stay ఇవ్వకూడదనికాదు, ఇవ్వవచ్చును, ఆ విధంగా ఇస్తే అటువంటి కేసులన్నింటిలో స్టే ఇవ్వాలి లేదా అందుకి refuse చేయాలి ఏదైనా క్రింద అన్యాయంజరిగితే పై స్థాయిలో న్యాయం ఖర్చుతుందని వస్తారు కనుక ఎవరు వచ్చినా stay ఇవ్వాలి, లేదా ఎవరికీ ఇవ్వకూడదు. కొందరికి ఇవ్వడం, కొందరికి ఇవ్వకుండా ఉండటం వల్ల ప్రభుత్వం, చాలా పక్షపాతంగా చేస్తున్నారని అనుకోవటం జరుగుతుంది. కాబట్టి ప్రెసిడెంటుగారికిచ్చిన విధంగా stay ఇవ్వాలో లేదో నిర్ణయించవలసిందిగా

stay ఇవ్వడం అన్యాయమని మనవిచేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను

శ్రీ ని హెచ్ గంజివెట్టి (అల్లవరం) అధ్యక్షా, ప్లానింగ్ పంచాయితీ రాజ్ శాఖా మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ డిమాండ్సును సంపూర్ణంగా బలపరుస్తూ ఈ సందర్భంలో కొన్ని విషయాలు తమద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తాను

పంచాయితీరాజ్ వ్యవస్థక్రింద అధికార వికేంద్రీకరణవల్ల ప్రజలకు చాల ఉపకరించిందని మనవిచేస్తున్నాను ఈ అధికార వికేంద్రీకరణ ఉపయోగించుకొని గ్రామాలలో ఉండే అభివృద్ధి కార్యక్రమాలు కరవేగంగా అభివృద్ధి పొందుతున్నని ఇంతకంటే మరొక ఉత్తమమైన మార్గము గ్రామాల అభివృద్ధికొరకు లేదని నా అనుభవంతో మనవిచేస్తున్నాను అయితే ఒక విషయం ఉన్నది ఇంత వరకు పంచాయితీల క్రింద ఉన్న గ్రామాలు అభివృద్ధి చెందుతున్నవి గాని ఆ ఊరికి కొంత దూరములో ఉండి నిరుపేదలైన హరిజనులు నివసించే ఘురికి పేటల అభివృద్ధికి ఏ మాత్రం అది దోహదం కావడంలేదని మనవిచేస్తున్నాను ఏమైనా గ్రామాలకు దూరంలో ఉండే హరిజనపేటల అభివృద్ధికూడ ఈ స్థాయిలోకి వస్తే తప్ప ఆ గ్రామం అభివృద్ధి పొందిందని చెప్పడానికి అవకాశం ఉండదు ఈ పంచాయితీరాజ్ వ్యవస్థను పురస్కరించుకొని పరిషత్తులుగాని, సమితులు గాని, లేక గ్రామ పంచాయితీ income లో నుంచి కొంతభాగం, ఎంతోకొంత పర్సెంటేజీకి ప్రత్యేకవిధిగా ఉంచుటకు నిర్దిష్టమైన ఆర్డరుపెసి ఆ ధనమును వినియోగించి ఈ హరిజన పేటలను అభివృద్ధిలోకి తీసుకురాకపోతే ఈ పంచాయితీ రాజ్‌వల్ల, అధికార వికేంద్రీకరణంవల్ల వారికి లాభం ఉండదని సవినయంగా మనవిచేస్తున్నాను—ఈ హరిజన పేటలలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు ఈ మంత్రిగారు అమలాపురం తాలూకా వచ్చినప్పుడు చాల గ్రామాలు చూశారు. అయితే ఆ గ్రామాలకు రోడ్లు ఉన్నందున వెళ్ళిచూశారు. హరిజన పేటలు చూచుటకు వీలులేక, లేక వెళ్ళలేదు. కొన్నిచోట్ల కాళ్లు తడుపుకొని కూడా అమలాపురం తాలూకాలో ఇబ్బందులు పడుతున్నారు. తాలూకాలో కులీనుల జనాభా ఉంటే 1 లక్ష 50 వేల జనాభా హరిజనులున్నారు. ఈ జనాభాగల తాలూకాకు ఇంజనీరింగ్ మాస్టర్ రోలర్ బిల్లులో 2 లక్షల జనాభా ఉంటే 4 లక్షల మనుషులున్నారు నెల్లూరు డెల్టా అమలాపురము కాదు. కొత్తపేట ఈ తాలూకాలో కంటె లక్షల జనాభా పెద్ద జనాభా కలది

జనులున్నారు ఇంత జనాభా కలిగిన ప్రాంతంలో ఊరికిదూరముగా హరిజన వాడలు ఉంటున్నవి అక్కడికి మార్గాలులేవు కనీసం మార్గాలకోసం కొంత పర్సెంటేజ్ ఈ జాతి అభివృద్ధికి ఏర్పాటుచేస్తే ప్రణాళికలు ఈ పంచాయితీరాజ్ వ్యవస్థవల్ల, మహాత్మాగాంధిగారు ఆశించిన కోరిక తీరుతుందని భావిస్తూ తమ ద్వారా ప్రభుత్వానికి విన్నవిస్తున్నాను

కావాలని కోరినవారికి, గ్రామాలను, దూరం జనాభా ప్రాతిపదికమీద విడదీయడానికి నిర్ణయించినట్లు తెలుస్తుంది ఆ విధంగా విడదీసెటప్పుడు వాటికి వచ్చే ఇన్‌కమ్ ప్రభుత్వ దృష్టిలో ఉన్నట్లులేదు ఈ రీతిగా ఈ విభజన సందర్భంలో గ్రామాలలో కొన్ని ఇబ్బందులు ఏర్పడి, పార్టీలుకూడ అభివృద్ధి అవడానికి అవకాశాలు వస్తున్నాయి

ఆయా గ్రామ పంచాయితీ సభ్యులు ఏకగ్రీవంగా నిర్ణయించబడిన గ్రామాలను మాత్రమే విడదీయటానికి ప్రయత్నం చేయాలి ఏ మాత్రం అబ్జక్షన్ చెప్పిన గ్రామాన్ని అయినా విడదీయటానికి ప్రయత్నం చేయవద్దని మనవిచేస్తున్నాను మాది అన్నవరం రిజర్వుడ్ నియోజకవర్గము అక్కడ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక మునిసిపాలిటీయో, మేజర్ పంచాయితీయో ఉండటం చాలా అవసరము మా అన్నవరం నియోజకవర్గంలో కొమరిగిరి పట్నం అనే గ్రామం మేజర్ పంచాయితీ గ్రామం అది టౌన్‌గా మాకు ఉపకరిస్తుంది ఆ గ్రామాన్ని విడదీయవద్దని ఏకగ్రీవంగా పంచాయితీ కోరింది. కాని, కొంతమంది ఆ గ్రామాన్ని విడదీయటానికి కృషిచేస్తున్నట్లు తెలుస్తున్నది దానిని ఆపుచేయవలే మంచిదని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన పంచాయితీలకు బహుమతులు ఇచ్చే ఏర్పాటు ఐకమత్యానికి చాలా దోహదకరంగా ఉన్నదని భావిస్తూ, ఆ విధమైన నిర్ణయంచేసిన యీ శాఖా మంత్రిగారిని అభినందిస్తున్నాను గ్రామాలు అభివృద్ధిలోకి రావటానికి అది సహకారిగా ఉంటుందని నేను భావిస్తున్నాను సమితుల లెవెల్‌లో ఎలిమెంటరీ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం ఏర్పాటుచేస్తున్నారు కాని అన్ని యూనిట్స్‌లో జరగటంలేదు అన్ని స్కూల్స్‌లో అది ఏర్పాటుచేయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను ఈ కార్యక్రమం ఎంత ఎక్కువగా అభివృద్ధిచేస్తే అంతమంచిది విద్య మేధావితో అభివృద్ధి అవుతుందని తెలియచేస్తున్నాను ఈ దోపిడీ చెక్ డిపార్ట్‌మెంట్ పంచాయితీ ప్రారంభంలోనే ఏకగ్రీవంగా కూడటం జరిగింది అది ప్రతిసారీ జరిగేటట్లు చూడవలసిందిగా చెక్ డిపార్ట్‌మెంట్ వారిని విజ్ఞప్తిచేస్తున్నాను

ఉన్న రాజకీయ విభేధాలను పురస్కరించుకొని యీ నిరుపేదలైన పేదవారి అభివృద్ధి యీ రాజకీయవత్తిడికి నలిగిపోతున్నది అందువల్ల యీ సోషల్ వెల్ ఫేర్ డిపార్టుమెంటును జిల్లాపరిషత్ లెవెల్‌లో ఉంచితే జిల్లా కలెక్టర్ క్రింది అది ఉండటమేకాకుండా, జిల్లాలో ఉన్న ఎం ఎల్ ఏలు జిల్లాపరిషత్ స్టాండింగ్ కమిటీ తర్డ్ బి-లో సభ్యులుగా ఉండటంవల్ల అక్కడవున్న ఇబ్బందులు వారు జాగ్రత్తగాచూసి సవరించటానికి అవకాశం కలుగుతుందని హైపవర్ కమిటీ దగ్గర మేము చెప్పటం జరిగింది కాబట్టి ప్రభుత్వం ఆ విధంగా చేయాలని కోరుతున్నాను

హెల్త్ సెంటర్స్ బాగానే ఉన్నవికాని, అక్కడ కావలసినంతమంది డాక్టర్స్‌లేక కొంత ఇబ్బంది ఉన్నది ఆ కొరతలేకుండాచేస్తే సమితి లెవెల్‌లో అనుకూలంగా ఉంటుందని మనవిచేస్తున్నాను పంచాయితీ రాజ్యంవల్ల గ్రామాలు అభివృద్ధిలోకి వచ్చాయి స్కూల్సుకూడ చాలావరకు అభివృద్ధిలోకి వచ్చాయి హరిజనవాడలలో స్పెషల్ పరిషత్ స్కూల్సు అనే పేరుతో ఉన్న ఎయిడెడ్ స్కూల్సును లోగడ తీసుకొన్నారు. వాటికి బిల్డింగ్స్‌లేక ఇబ్బందిగా ఉన్నది వాటి బిల్డింగ్స్ సత్వర నిర్మాణానికి కృషిచేయవలసిందిగా ప్రభుత్వం జిల్లాపరిషత్ సమితులకు ఆదేశం ఇచ్చి ఆ కార్యక్రమం చేయించవలసిందిగా కోరుతున్నాను వాటర్ స్కీమ్సు బాగానే జరుగుతున్నవి మాకు సోషల్ వెల్ ఫేర్ నుండి, రెవిన్యూనుండి నూతులు వచ్చాయి కాని పంపింగ్ స్కీమ్సు మా ఏరియాలో కొన్ని కొన్ని గ్రామాదులలో మాత్రమే పెట్టారు మిగతా గ్రామాలలోకూడ కావాలని కోరటం జరిగింది ఆ గ్రామాలలోకూడ త్వరలో జరుగుతుందనే ఆశ కలుగుతున్నది గ్రామాల సత్వరాభివృద్ధికి పంచాయితీ రాజ్యం-అధికారవికేంద్రీకరణవల్ల. మరొక మార్గంలేదు ఈ చెన్నారెడ్డిగారు యీ శాఖ చేపట్టినప్పటినుండి ఇది అభివృద్ధిలోకి వస్తున్నది వారెంతో ఉత్సాహంగా అందుకు కృషి చేస్తున్నారు

మా అన్నవరం నియోజకవర్గంలో రోడ్స్ లేక చాలా బాధపడుతున్న గ్రామాలు ఉన్నవి. మాకు ఒకటే రోడ్ ఉంది. అమలాపురంనుండి కొమరిగిరి వచ్చేటటువంటి రోడ్ ఉంది. ఇతర గ్రామాలకు ఎక్కడ పోవాలన్నా అమలాపురం రావటం అక్కడినుండే వెళ్ళటం జరుగుతూ ఉన్నది. అన్నవరం నియోజకవర్గానికి సంబంధించినంతవరకు ఉప్పుకాలువలు ఎత్తుపల్లంగా ఉన్నవి. వాటికి ఉప్పుకాలువలు ఆ గ్రామాలకు [illegible]

చేస్తున్నవి అందుచేత వాటికి కనీసం ర్ బ్రిడ్జిలుకడితే ఒక గ్రామానికి ఒక గ్రామానికి మధ్య మార్గం ఏర్పడి, 38 గ్రామాలకు కనెక్షన్ ఏర్పడుతుంది ఈ ఐదు వంతెనల నిర్మాణానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను

మా ఏరియాలో ఇండస్ట్రీస్ లేవు ఇండస్ట్రీస్‌ను దరఖాస్తులిచ్చుకొన్నాము మా అమలాపురం తాలూకాలో 4 పంచాయితీ సమితులలో కనీసం కుటీరపరిశ్రమల రూపంలో కొన్ని ఇండస్ట్రీస్ ఏర్పాటుచేయించవలసిన అవసరం ఉన్నది. దానికి సంబంధించిన కాగితాలు డిపార్టుమెంటుకు వచ్చినట్లు వింటున్నాము. అవి సత్వరంగా సమకూర్చాలని, హరిజనవాడలలో రోడ్స్‌కు ప్రత్యేకంగా కొంత డబ్బు ప్రత్యేకించి, రోడ్స్ నిర్మించాలని కోరుతున్నాను హరిజనపేటలు అభివృద్ధిలోకిరానిదే ఆ గ్రామం అభివృద్ధిలోకిరాదని, ఆ గ్రామం అభివృద్ధిలోకి వచ్చిన గ్రామమని చెప్పటానికి అవకాశంలేదని చెబుతూ, యీ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అధ్యక్షా, ఈ మంత్రిగారికి సంబంధం లేని ఐటమ్స్‌కూడ వీరికి అంటకట్టారు మిస్‌లేనియస్, సర్వేరికార్డ్సు, సెంట్రల్ రికార్డ్సు, హిస్టరీ ఆఫ్ ఫ్రీడమ్, వుమెన్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు హోమ్ ఆఫ్ బెగ్గర్స్, చిల్డ్రెన్ ప్రొటెక్షన్ ఎన్టాబ్లిష్‌మెంటు-ఇవన్నీ వీరిక్రింద ఎట్లా వస్తాయో నాకు తెలియలేదు వుమెన్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటుకు 10 లక్షల 75 వేలరుపులు అని ఉంది అంటే ఇది ప్లాను వరకేనా? లేక మొత్తంగానా? ఆది బోధపడలేదు ఈ డిపార్టుమెంటును ఎక్కువ అభివృద్ధి చేయవలసిన అవసరం ఉంది కాని అక్కడ ఉన్న పర్సనాలిటీస్ పనికిరానటువంటి వారు అయివరదువల్ల అక్కడ ఉండటానికి అర్హతకూడ లేనటువంటివారిని అక్కడ పెట్టినందువల్ల, యీ వుమెన్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు ఏమీ సహాయం చేయలేదు స్త్రీలకు ఉన్న ఈగోఇజమ్ ఏదైతే ఉన్నదో ఆది మాత్రమే ఇందులోని అధికారులలో ఉన్నది తప్ప వాళ్ళతో స్త్రీ ఉదారత, మాతృహృదయం మాత్రం మినహాయింపబడింది ఆఫీసులో ఎవరైనా మంచి చీర కట్టుకొని వస్తే ఆ వుమెన్ వెల్‌ఫేర్ ఆఫీసర్ ఇట్లాంటి చీర ఈమె కట్టుకొని వచ్చిందికనుక ఇంత గొప్పది అయిందేనని ఆ ఈర్ష్యతో ఉన్న మనిషిని అక్కడ ఉంచినట్లయితే వుమెన్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు స్టేట్‌లో ప్రతికరని చెబుతున్నాను ఇది డిపెండెంట్స్ ఆఫ్ ఫ్రీడమ్ ఫైటర్స్‌కింద కాపురానికి వెళ్ళటం జరిగింది. వుమెన్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు ఆది స్త్రీల కాళ్ళమీద తే స్త్రీ అభ్యుదయం [illegible]

అడుగుతున్నాను ప్రభుత్వం యీ విషయంలో ఎంతవరకు శ్రద్ధతీసుకొన్నారో అర్థం కావటంలేదు. ఎప్పుడు ఆడిగినా విచారణ చేస్తున్నామంటారు అది గోదావరిజిల్లా విచారణ ఏమో తెలియదు గోదావరిజిల్లాలో విచారణ అంటే-ఎవరైనా చచ్చిపోతే విచారించామంటారు ఇతరచోట్ల దాని అర్థం-ఆలోచిస్తున్నామని కాబట్టి దాని విషయం ప్రభుత్వం శ్రద్ధతీసుకొంటున్నదా? శ్రద్ధతీసుకోకపోతే ప్రయోజనంలేదని నేను గట్టిగా చెబుతున్నాను ఇదివరకు children welfare Act క్రింద తీసుకొన్న ఉద్యోగస్థులను (వారి భర్తలంతా యీ ఊళ్ళో ఉద్యోగం చేస్తుంటే-వారిని) ఒకరిని మెదక్‌కు, ఒకరిని వరంగల్‌కు పంపించారు వారంతా 40, 50 సంవత్సరాల వయసుకలిగి ఉన్నారు వారు బ్రతకాలనా? కాదా? ఇది స్త్రీ సంక్షేమమా? స్త్రీ యొక్క మాతృహృదయాన్ని ఎన్నడైనా పరీక్షచేసిందా ఆమె? అని నేను అడుగుతున్నాను దీని విషయంలో ప్రభుత్వం కాస్తకరిన హృదయంతో వ్యవహరించవలసిన అవసరం ఉంది ప్రభుత్వం కరిన హృదయంతో వ్యవహరించకపోతే ఆమెయొక్క కరిన హృదయం కరగదని, మాత్రమే నేను చెబుతున్నాను ఫ్రీడమ్ మూవ్‌మెంట్ పుస్తకం ఎవరు వ్రాస్తున్నారు? భాంట్లో జాతీయ ఉద్యమానికి సంబంధించినవారు ఎవరైనా ఉన్నారా? జాతీయ ఉద్యమంతో సంబంధంలేకుండా ఆ రోజులలో నైజాం ప్రభుత్వానికి తోకాతుగా ఉన్నటువంటి వారికి అది వ్రాయటానికి అప్పగించారని నేమ ప్రతిటలో తడవ చెప్పాను అది ఏమయినదో తెలియదు అది కాస్త పరిశీలన చేయించవలసిన అవసరం ఉన్నది

మాచిరెడ్డి వెంకటరంగయ్యగారిని Freedom struggle movement వ్రాయడానికి వేశాము అన్నారు చాల సంతోషం Freedom Struggle in Hyderabad గురించిన Editor మాత్రం యిదివరకు freedom struggleలో పాల్గొన్న మనిషి కాబట్టి వెంకటరంగయ్యగారు historian అయినంతమాత్రాన మనం ఏమీ చెప్పలేము. ఎన్ని పుస్తకాలు వేస్తున్నారో తెలియ దట్లుండదు? గవర్నమెంట్ గెజిటీర్ publish చేస్తున్నది అ పుస్తకం రాసు I.A.S. officerను ఎవరినో వేశారు. ఆయనకు ఈపనిచెప్పిన యిరవై ఏడు మాసాలు [illegible] తప్పితే యిది మూడవేమూడదు [illegible] వ్రాసిన పుస్తకాలు మాకే దొరకటంలేదు. ఎక్కడ పడితే అక్కడ పెట్టారు చాల్ వ్రాసిన పుస్తకాలు [illegible] అయినా [illegible] Revenue Department [illegible]

కాదు అని అనుమానం ఆయన కు తెలుసు అట్లాంటివారిని అక్కడనుంచి తొలగించనైనా తొలగించండి లేదా పోతే మార్చనైనా మార్చండి లేకపోతే publish అయ్యే విధంఅయినా చూడండి పాత రిపోర్ట్స్ refer చేసుకపోతే history యే రాదు అని చెప్పుకున్నాము నిర్జీగారు వ్రాసిన details, కృష్ణా డిస్ట్రిక్ట్ గెజిటీర్స్ అవన్నీ ఉన్నాయి అవి కొరికేటట్లుంటే చాల సమగ్రమైన report దానిలో ఉన్నది అవి తీసుకు రాపోయినట్లయితే—కొత్తచరిత్ర వ్రాస్తున్నాము అంటే— ఈ చరిత్రకు ఆ చరిత్రకు సంబంధం లేకుండా పోతుంది అని చెప్పుతున్నాను Socio economic survey Unit కూడ దీనిలో ఉన్నది మనవాళ్లు ఎక్కడనుంచి figures తీసుకుపస్తున్నారో నాకుతెలియదు Central Government కు, వీరికి యింత వైరుధ్యం ఎలా వస్తున్నదో నాకు బోధపడడం లేదు అది Central Government budget తో యిచ్చారు 63-64 కు బ్రహ్మానందరెడ్డిగారు budget తో యిది యిచ్చారు బ్రహ్మానందరెడ్డిగారికి, టి టి కృష్ణమాచారిగారికి తగాదా ఉన్నదని నాకు తెలియదు Central Government budget లో economic survey, గురువు చేతిలో చెప్పినది

The rise in the prices was particularly sharp in West Bengal and Madhya Pradesh where the production of rice had shown a large decline There was also marked increase in rise in prices in Orissa and Maharashtra and later in the year in Andhra Pradesh, Madrass and Orissa.

x x x

Amongst cereals, all accommodities namely Paddy (I), paddy (II), rice (I), rice (II). wheat, jowar, bajra and ragi registered a decline by 3 4 percent, 0 2 percent, 7.5 percent, 1 7 percent and 4 5 percent

రెండు economic reviews వీళ్ళకు వాళ్ళు supply చేశారా వాళ్ళకు వీళ్ళు supply చేశారా లేకపోతే ఎవరికివారు independent గా చేస్తున్నారా? ఈ economic review లో ఎందువల్ల వేయలేదో వాళ్లు తెలియదు. Rural index మాత్రం mention చేయడం లేదు, ఆంధ్ర రాష్ట్రమంతా rural area అయితే Rural index ను ప్రతి సంవత్సరం క్రావాలి

exclude చేస్తున్నారు Rural index లో తప్పులు ఉన్నాయని చెపుతున్నాను నేను పరిశీలన చేశాను 1963 సంవత్సరంలో మొదటినుంచి చివరివరకు చూసినట్లయితే అన్ని నెలలకు మాధవరం ఎప్పుడుకూడ highest ఉండేది అది ఎందువల్ల తగ్గింది? పైగా యిక్కడ, Central Government అందరుకూడ cost of index తప్పుగా నిర్ణయిస్తున్నారని చెపుతున్నారు దానిని Bombay Government ఒప్పుకోవడం వారు మళ్ళీ కమిటీ వేయడం, ఆకమిటీ ప్రకారం basic principles తప్పుగా ఉన్నాయని అనుకోవడం జరిగింది దానినిగురించి యిప్పుడు ఏమైనా చేశారా? వారి statistics కు, Government statistics కు సంబంధం లేదు నిన్న సుందరయ్యగారు చెప్పారు 43 లక్షల ఎకరాల బంజరు ఉన్నదని Season crop report లో ఉన్నది 10 లక్షలకన్న లేదని చెప్పారు ఇందులో ఎనరిదినిజం రెండూకూడ గవర్నమెంటు publish చేసినవే ఈ వైరుధ్యం ఎక్కడ వస్తున్నది Social base చూద్దాము అంటే— ధరలు పెరిగి జనం చస్తూఉంటే ధరలు పెరగలేదు అని చెపుతున్నారు, Central Government ధరలు పెరిగినాయని చెపుతూఉంటే- మాకేమీ పెరగలేదు అని చెపుతున్నారు Socio Economic Survey మాట ఎలాఉన్నా, cost of living index కాని, ఈ statistics గాని తయారుచేయడంలో జరుగుతున్న [illegible] ప్రభుత్వం ఏమి ఆలోచిస్తున్నది? వీటిని authoritative [illegible] అనుకుంటూరా? జిల్లావారీగా production లెక్కలు చూస్తూఉంటే, [illegible] గోదావరి జిల్లాలో పంటకు చాల అన్యాయం జరుగుతోంది. శ్రీకాకుళం జిల్లాలో కొన్నయం అని చెపుతున్నారు యిది చెపితే ఎవరైనా యిదేమిటయ్యా అనే పరిస్థితి ఉన్నది ఏ base మీద తయారుచేశారు? ఆ figuresకు ఒక base ఉన్నదా! లేకపోతే తోచినట్లుగా వేయడమేనా? Sample survey ఉన్నది అంతవరకు బాగానే ఉన్నదనుకున్నాము కాని ఈ figures వేయడంలో at random ఆవుతోందేమోనని మాకు అనుమానం వస్తున్నది అది పరిశీలన చేయాలని మనవి చేస్తున్నాను Community development గురించి నిన్ననే చెప్పాను మళ్ళీ అది repeat చేయడం న్యాయంకాదు ఇది కొందరికి గుత్తాధిపత్యంగా తయారు కాబోతున్నదని మనవిచేస్తున్నాను కోరిక మాత్రం బాగానే [illegible] మనవి చేసిన రెడ్డిగారిని question చేయను ఉన్న వాళ్ళలో కెల్లా అయన చక్కని [illegible] ఆయనయొక్క అభిప్రాయాలుకూడ తీసుకొన్న ఎంత వరకు తమ మాటలో [illegible] చూసుకొని ముందుకు నెట్టడానికి ప్రయత్నం చేస్తారు. ఆ attemptకు అభినందిస్తున్నాము. కాని ఉదయం ఒక్కరి చేతనే

లేము వారు ఉన్నటువంటి social structure మారి మన్కులో డ్మపడవంటిది అందుచేత ఆయనమీదికి పోలేక పోతున్నారు కనుక ఉన్నటువంటి మొత్తం Social structure లో నుంచి of feudalism పోవాలి Old feudalism పోయి మరొకటి వచ్చింది అందుకనే కాళోజీ నారాయణ రావుగారు చెప్పారు సంస్థానాధీశులు పోయినారు గాని సంస్థానాలు పుట్టలు పుట్టి పతులు పోయినారు గాని కులాధిపతులు వచ్చినట్లే చెప్పారు కుర్చీలో కూర్చున్న panel of chairman చెప్పారు ఆ లభ్యం లేదని వారికి teachers ను transfer చేయడానికి అధికారం ఎమ్మార్వో ఆఫీసు ఉన్నది B D O ఎ teacher ను transfer చేస్తే దానిని cancel చేయడానికి Chairman కు అధికారం లేదుగాని ఆయనను యింకో క్లాసుకు transfer చేసే అధికారం మాత్రం అయనకు ఉన్నది అలా అంటేని willingness లేకుండా transfer చేయడంవల్ల వచ్చే చిక్కును ఆలోచించాలి ఆ orderలో ఎప్పుడు పడ్డదో తెలియదు అవసరమైతే ఆ order ను పునరాలోచన చేస్తా అన్నారు పునరాలోచన చేయలేదు ఆ orders మాత్రం అమలుపరచబడ్డాయి ఇస్తున్న grants అన్నీ చాల lateగా ఇస్తున్నారు ఇవ్వడమైతే ఇస్తున్నది కూడ equal distribution లేదు ఏటికి అన్నిటికి అడ్డం పడ్డ ఉన్నదిఅంటే ప్రధానంగా జిల్లా పరిషత్ structureలో ఉన్న Statutary Committees అని చెప్పాము అవి సర్వాధికారాలు అయిపోయినాయి ప్రజలు ఏమీ అనుకోవడం లేదు దానినిగురించి వినడానికి లేదు నలుగురు అక్కడ కూర్చుంటారు ఆ ఈళ్లు వాళ్లకు వ్రాసుకుంటారు అదేమిటంటే మీరు అనడానికి వీలులేదు నేను మీకు మనవిచేస్తున్నాను ఇట్లాంటి పొరపాటు జరుగుతూ కూడ పంచాయితీ సమితి అధికారం లేనటువంటి పనిని Standing Committee చేస్తే ఏమండీ యిది తప్పు అని అంటే- సమితికి అధికారం ఉన్నదని వారు ఉత్తరం వ్రాశారు సమితికి అధికారం లేదని మేము ఎక్కడ చెపుతాము? 10 వేల రూపాయలున్న ఎక్కువఖర్చు చేయడానికి కమిటి నత్తెనపల్లి సమితిలో వస్తే నేను అప్పుకూర్చుని Standing Committee చర్చచేసినది ఇది voilation చేశారు మీరు ఆలోచించండి అంటే- అది సమితిచేయవచ్చుని మాకు జవాబు చెప్తారు దానికి మేము మళ్ళీ వ్రాస్తే దానికి యింతవరకు జవాబు వ్రాయలేదు డిసెంట్ వ్రాసే అధికారం లేదు డిసెంట్ మెన్షన్ చేయరు వంశపరంపరగా వచ్చేటటువంటి పాతరాజ్యం పోయి యిప్పుడు వ్యక్తిపరంపరగా వస్తున్నటువంటి పాటిల్లో మొత్తంగా feudalism ను మరొక రూపంలో చూపిస్తున్నాము అందుకే

గాడ్గిల్ గారు correct గా చెప్పారు అధికారంలో ఉండేటటువంటి గ్రూపులు వాళ్ళకు స్వాధీనపరచుకొనేటటువంటి పద్ధతిలో వస్తున్నదని అంటున్నారు బ్లాక్స్ ఎంతో మార్చుకొంటున్నారని చెప్పారు Expenditure చాల ఎక్కువైపోతున్నది ఇప్పుడున్నటువంటిది over expenditure ఇప్పటికైనా staff యొక్క ఖర్చు ఎక్కువైపోయిందని realise చేశారు గదా అని మా సంతోషం కాని యింత ఖర్చు పెట్టినతరువాత realise చేశారుఅని ఒక దిగులు ఒకవాటికైనా పొరపాటు గ్రహిస్తే ముందుకైనా జరగకుండా ఉంటుంది సమితులలో, బ్లాక్ area లో ఉండే works అన్నీ వారి ఆధ్వర్యానికి చెందిన కాంట్రాక్టర్సే చేస్తున్నారు పెద్ద work ఉండేటట్లయితే tender యివ్వకుండా ఉపాయంఏమిటంటే ఆ work నె 4 భాగాలు చేస్తారు ఇల్లు కట్టాలి అనుకోండి తూర్పు గోడలు, పడమర గోడలు, ఎప్పు, క్రింద foundation, 4 భాగాలుగా split చేసి tender లేకుండా చేస్తున్నారు అది ఏమిటంటే- autonomous అంటారు Inefficiency కి autonomous, corruption కు autonmous, nepotism కు autonomous, ఉన్నవాటిని అవకతవకగా చేయడానికి autonomous అంటారు వీటిని పరిష్కారం చేయకపోవడానికి కారణం ఏమిటి అని అడుగుకున్నాను నేను క్రిందటితడవకూడ మనవిచేశాను గ్రామాలకు ఏవైనా వనరులు కల్పిస్తున్నవాటిలో చెట్లను నరికియిచ్చే పద్ధతిచేస్తే ఎప్పుడని చెపితే ఆ రోజునుంచి యివాల్టివరకు జవాబు రాలేదు Opposition నుంచి వచ్చి కాంగ్రెసును బలపరిచాడు అనే అభిప్రాయంతో అతను ఊళ్ళో చెట్లు కొట్టేసి permission అడిగితే- వచ్చిచెట్లను కొట్టడం తప్పుఅని ఊళ్ళోఅంతా report చేస్తే- అవి పచ్చిచెట్లు అని చెప్పిన రిపోర్టులుకూడ దొరుకుతాయి లవి అమ్మ పన్నంపుతుగాను ఆ డబ్బు exceptional case గా వాడుకోమని యిచ్చాను అని చెప్పారు ఇటువంటి వాటివల్ల ఏమి అవుతున్నది General principles మాదగ్గర చెపుతున్నారు అమలులోకి వచ్చేటప్పటికి Particularities అంటారు వ్యవహారంచేస్తే ఘోల్లూడారు Decentralisation కావాలని మొట్టమొదట Bill వచ్చినప్పుడు ఎంతో జరిగిపోయింది అనుకున్నాము ఇప్పుడు యిది ఎందుకు వచ్చిందిరా బాబూ అనుకొనే పరిస్థితిలో ఉన్నది Opposition కే కాదు కాంగ్రెసులో ఉన్నటువంటి groups, మీవైపు ఉన్నటువంటి opposition కు ఎక్కడా చోటులేకుండా వాళ్ళు భాగాలు చేసుకొనే పరిస్థితి ఉన్నది

మహాలక్ష్మిన్ సరిగా చెప్పాడు ఈ డెవలప్‌మెంటువల్ల ఎవరికి లాభం కలిగిందయ్యా అంటే- కాంట్రాక్టర్లు లాభం పొందుతున్నారు రెండవది, బాబూలు

యిస్తున్నామన్నారు బాపులు ఎవరికి యిస్తున్నారు? నిన్న చెప్పాను నేను చెప్పడమే కాదు, ప్లానింగ్ యివాల్యుయేషన్ కమిటీ ఏమి చెప్పిందో చూడండి ప్లానింగ్ యివాల్యుయేషన్ కమిటీ పన్నెండు రిపోర్టులు యిచ్చింది వాటిలో చెప్పిన పరిణామాలనుగూర్చి ఆలోచించండి నిన్న బ్రహ్మానంద రెడ్డిగారు ఒకమాట అన్నారు చాల సంతోషమైనది కరప్షన్‌కు సంబంధించి గాని, గవర్నమెంటు ఆఫీసులలోనున్న రెడ్ టేపిజానికి సంబంధించిగాని ఒక నానఫిషియల్ కమిటీని నియమిస్తామన్నారు అయితే, ఆ తర్వాత మరోమాట కూడా అన్నారు దానితోబాటు యివాల్యుయేషన్‌కు మాత్రం వెయ్యం అన్నారు ఇవాల్యుయేషన్ వేయకుండా ప్లానింగ్‌కు సంబంధించి మాత్రమే వేస్తే, దానివల్ల లాభం యేమి వుంటుందో అర్థం కావడంలేదు టి టి కృష్ణమాచారిగారు కాన్ సెన్‌ట్రేషన్ ఆఫ్ మనీ ఎక్కడున్నదో విచారించడానికి కోర్ప్ ఆఫ్ ఎక్స్‌పర్ట్స్ నియమిస్తామన్నారు చాల సంతోషం కాన్‌సెన్‌ట్రేషన్ ఆఫ్ మనీ ఎక్కడఉన్నది? వంచా యితీలకు యిస్తున్న డబ్బుఅంతా ఎక్కడికి పోతున్నది? ధనిక వర్గానికి పోతున్నది క్రిందివారికేమీ అందడం లేదు వెస్ట్ గోదావరిలో సర్వోదయ మీటింగ్ జరిగినప్పుడు ఇంతకుముందు వున్న మంత్రిగారు అన్నారు— కమ్యూనిటీ డెవలప్‌మెంటువల్ల వచ్చిన డబ్బంతా ఎవరికి పోయింది? అంటే— ధనవంతులకు పోయింది అన్నారు బీదవాడు మరింత బీదవాడు కావడానికి అవకాశం లేదుకాబట్టి కావడం లేదు, ధనవంతుడు మాత్రం మరింతగా ధనవంతుడు అవుతున్నాడు జయప్రకాశ్ నారాయణ్‌గారి రిపోర్టులో కూడా ఆ విషయం ఉన్నది కమ్యూనిటీ డెవలప్‌మెంటుకు సంబంధించి ఏ రిపోర్టు అయినా చూడండి అన్నిటిలోనూ అదే విషయం చెప్పడం జరిగింది క్రిందికి పోవడంలేదు అంతా పైకి పోవడం పొందుతున్నాడు వేదవారికే యిదంతా ఖర్చు పెడుతున్నాం అని చెబితేమాత్రం ప్రజల్ని మోసం చెయ్యడమే అవుతుందని మనవిచేస్తున్నాను ఈ విషయమై సీరియస్‌గా ఆలోచించ వలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను మంత్రిగారు కూడా ఆలోచిస్తున్నారు, తలోచించడం లేదనను, అందుకు అభినందనలు వున్నాయి అయితే, దీనికి బాధ్యతగల ఎవరిదో తెలుసుకోకపోతే మాత్రం లాభంలేదు వారినివదిలిపెట్టకపోతే మాత్రం యిది నియంత్రించకపోతే మాత్రం యిది నియంత్రించకపోతే మాత్రం తుంది. అట్టడుగున వున్న వారికి యిది ఉపయోగపడాలి

[illegible]

చెయ్యడం మొదలైన పనులు జరుగుతున్నాయి లేపు ఈ విధానం మారితే లారీలవాళ్లు తమకు డబ్బురావడం లేదని complaint చేస్తారేమో తెలీదు ఈ కొత్తపద్ధతివల్ల ఒకమంచి tradition వస్తుందనే విశ్వాసం వున్నది ఆ details నావద్దకు వచ్చినప్పుడు, అప్పుడు మాట్లాడుతాను వివరంగా ప్లానింగ్, కమ్యూనిటీ డెవలప్‌మెంటు రెండూ ఒక మంత్రిగారి చేతిలోవే వున్నాయి నానఫిషియల్స్, ఆఫిషియల్స్‌తో కలిపి ఇవల్యుయేషన్ నిమిత్తం ఒక కమిటీనివేసి అన్ని విషయాలు పరిశీలించి అర్థంచేసుకునే నిమిత్తం చర్యలు తీసుకొనవలసిందిగా కోరుతూ యింతటితో ముగిస్తున్నాను

(శ్రీ కాకాని వెంకటరత్నం (వుయ్యూర్) అధ్యక్షా, మన ప్లానింగ్ మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ డిమాండును నేను బలపరుస్తున్నాను

ఈనాడు ఆంధ్రప్రదేశ్‌లో 18 షుగర్ ఫ్యాక్టరీస్ వున్నాయి వాటిపై సంవత్సరానికి ఒక కోటి పద్దెనిమిది లక్షల రూపాయల ఆదాయంవస్తున్నది ఆంధ్ర రాష్ట్రంలో, అంటే, కర్నూలులో వున్నప్పుడు రైతులయొక్క శ్రేయస్సుకి, రిసర్చికొరకు, రోడ్ల మరమ్మత్తులు నిర్మాణానికి దీనిని వినియోగిస్తామని ప్రభుత్వం సెలవిచ్చినది ఇక్కడకు వచ్చిన తర్వాతకూడా, హైదరాబాద్‌లో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతకూడా ప్రభుత్వం ఆదేవిధంగా సెలవిచ్చింది అయితే ప్రభుత్వం మాత్రం అందుకు ఏ మాత్రం పూనుకోవడంలేదు ఇవాళ అగ్రికల్చర్ మినిస్టర్ గారుకూడా యిక్కడనే ఉన్నారు వారి అధ్వర్యాన జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ షుగర్ కేన్ అడ్వయిజరీ మీటింగులోకూడా నూటికి 40% వారి అభివృద్ధికి, మిగతా 60% రిసర్చి మిగతావాటికి యివ్వవలసిందిగా రిజల్యూషన్ పెడితే, కనీసం 50% అయినా యిస్తామని వారు అన్నారు. కోటి యిరవై లక్షల రూపాయలవరకూ ఆదాయం వస్తుంటే, రోడ్లవరకు మాత్రం 40 లక్షలు యిందులో కేటాయించారు ఇది ప్లానింగ్ మంత్రిగారు, ఆర్థిక మంత్రిగారు, వ్యవసాయశాఖా మంత్రిగారు, ముగ్గురికే సంబంధించిన విషయం, ఈనాడు అక్కడ రోడ్లన్నీ ఆధ్వాన్న స్థితిలోవున్నాయి 400 రూపాయలు ఖర్చుచేస్తుంది రెండెడ్లబండి దానిమీద రైతు ఆరకొడ్డి టన్ను టన్నున్నర వేసుకుని వస్తున్నాడు. అదవలగా ఒకటి రెండుట్రిప్పులవేసే బండి విరిగిపోతుంది చక్రంలకు దెబ్బలు తగలు తాయి. ఆ స్థితిలో వున్నాయి యీవాడు రోడ్లు-ఆర్థిక మంత్రిగారు, ప్లానింగ్ మంత్రి, వ్యవసాయ శాఖ మంత్రిగారు ఎవరూ రైతుయొక్క యిబ్బందులను గుర్తించకపోతే, యింక ఎవరికి చెప్పుకోవాలి? ఈ పరిస్థితులు ఎట్టా

బాగుపడతాయి? మార్గం ఏమైనా వున్నదా? ఆలోచించవలసిందిగా కోరుతున్నాను గతసంవత్సరం, 40 లక్షల రూపాయలు యిచ్చినప్పుడు చాలదని చెప్పము మొరపెట్టుకుంటే, 'వచ్చే సంవత్సరం చూస్తాం, కావాలంటే బడ్జెటులో అదనంగా వేస్తాం' అన్నారు టన్నుకు అయిదు రూపాయల చొప్పున పోరాడుతూ రైతుకు సౌకర్యం కలిగించడానికి ఎందుకింత బాధపడుతున్నారో నాకు అర్థం కావడంలేదు. కొంతయినా అదనంగా allotment యిప్పించవలసిందిగా ఆర్థిక మంత్రిగారికి, ప్లానింగ్ మంత్రిగారికి, వ్యవసాయశాఖా మంత్రిగారికి మనవి చేస్తున్నాను

ఇంక, పంచాయితీల గురించి రకరకాలుగా అనుకుంటున్నారు రకరకాలుగా అనుకోవలసిన అవసరంలేదు దానికొక ప్రోగ్రాము వేశారు ఆప్రోగ్రాము ప్రకారం చేస్తారు 1964 మేనెలలో ఎన్నికలు జరగబోతున్నాయి ఎన్నికలు జరగవని అనుకొనడానికేమీ ఆస్కారంలేదు హైపవర్ కమిటీయొక్క రిపోర్టు కూడా తెప్పించుకున్నారు దీనినిచూస్తున్నారు తప్పకుండా ఎన్నికలు జరుగుతాయి ఆ విషయంలో భయపడవలసిన అవసరంలేదు. నాకు ముందు మాట్లాడిన వాచిలాల గోపాలకృష్ణయ్యగారు ఆ ప్రోగ్రాం ప్రకారంగా ఎన్నికలు జరిగితే సంతోషిస్తాము అన్నారు అందరికీకూడా సంతోషమే ప్లానింగ్ మంత్రిగారు నవయువకులు, ఇండియాలోలేని కొత్తవర్చతిని ప్రజాస్వామ్యంలో వారు నెలకొల్పుతున్నందుకు సంతోషం అందుకు అందరూ హర్షించాలికూడా పంచాయితీ ఎన్నికలుజరిగిన ఆపంతరం, సాయంకాలంపూట వైస్ ప్రెసిడెంటుకు ఎన్నికలు జరుగుతాయి సమితికూడా ఆనాడే జరుపుతామన్నారు తప్పనిసరి మైన మార్పులు ఆర్టులోచేస్తూ క్రమంగా అమలుజరుపుతారని విశ్వసిస్తున్నాను. అయితే, అపోజిషన్ వారు గాలిలో వూహలతో cut motion యిచ్చారు. వారు వూహించే పరిస్థితులేమీ జరగవు ఎవరికీ సందేహం వుండవలసిన అవసరంలేదని మనవిచేస్తున్నాను ఉమాండ్సులో ప్లానింగ్ మంత్రిగారు ఒకవిషయం చెప్పారు మార్చి వదిలేశారా, డ్రాప్ట నోటిఫికేషన్ అయిన తర్వాత, వోటర్సులిస్టులో చేర్చుకోవాలంటే చేర్చుకోవచ్చునని అందులో చెప్పారు చేర్చుకోవడమే కాదు, తీసేయడంకూడా వుండాలంటున్నాను, ఆవిధముగా ఆ విధంగా [illegible] ఏమో మాకు తెలియదుకాని, 10-3-64 అనంతరం మార్చిన్నా గాని వోటరు లోపల కొత్తవారిని ఓటర్సుగా చేర్చుకోవలసిన విధంగానే [illegible] వుండాలి. అడిషన్స్ మాత్రమే అని చెప్పి [illegible]

తోంది దీంట్లో ఎందుకు అదిరాలేదో అవగాహన కాలేదు తప్పకుండా సరి చేస్తారని మనవిచేస్తున్నాను ప్రణాళికా సంఘం రూరల్ యుటిలైజేషన్ ఆఫ్ మాన్‌పవర్ అని 42 లక్షల రూపాయలు యిస్తున్నారు 91 బ్లాకులలో అమలు చేశామన్నారు నిజంగా సంతోషం దానినమలుచేసేటప్పుడు కొన్ని చిక్కులు వుంటున్నాయి వాటిని మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను 50 పర్సంటు గ్రాంటు యిస్తామంటున్నారు ఇది నీటిపారుదల సౌకర్యానికి, రోడ్డుకు అన్నారు ఇంకొక 50 పర్సంటులోను యిస్తామంటున్నారు ఏదైనప్పటికీ యిస్తున్న 90 బ్లాకులలోను ఆపని జరుగుతోందా లేదా, జరగకపోతే, జరగకపోవడానికి, డబ్బంతా ఖర్చుకాకపోవడానికి కారణం ఏమిటి అనిప్రత్యేక శ్రద్ధతీసుకొని ఆలో చిస్తే కాని అది ఉపయోగపడదు నిజంగా అది ఉపయోగపడడంలేదని నేను కొంటున్నాను పంచాయితీలలో కొన్నిచోట్ల పెట్టారు ఎక్కడ ఏమిజరుగు తోందోనని, సరిగా జరుగుతోందా అని ఓవర్సీర్స్‌గాని, ఇంజనీర్లుగాని చూడ వలసిన బాధ్యతవుంది ఈ 42 లక్షల ఖర్చుకాకుండా వుంటుందని కొంతమంది పంచాయితీ సమితి ప్రసిడెంట్లు చెబుతున్నారు ఇబ్బందులు వుంటే ప్లానింగు మంత్రిగారు తీర్చవలసినదని, ఖచ్చితంగా వ్యవహారాలు అమలు జరుపవల సిందని కోరుతున్నాను మంచినీరు-నీటిని శుభ్రపరచడంగురించి చాలమంచి ప్రోగ్రాం యిచ్చారు రాయలసీమకు ఒకపద్ధతి, సర్కార్సుకు ఒకపద్ధతి, తెలం గాణాకు ఒకపద్ధతి వుంది వెనుకబడ్డ ప్రదేశాలకు ఆ విధంగాయిస్తే సంతోషమే 1962-63 సంవత్సరాలలో కోటి రూపాయలు యిచ్చామన్నారు అది సక్రమంగా వినియోగపడుతున్నదా లేదా అని అజమాయిషి చేయడానికి ఆఫీషియల్స్ లేరు అది సరిగా జరగాలి తొందరపెట్టాలి కొన్నిచోట్ల గ్రాంటువస్తుంది, లోను వస్తుంది అయా ప్రదేశాలనుంచి విరాళాలు కొంత తీసుకొంటున్నారు కొన్ని మిరహాయింపులున్నప్పటికీ అది అమలు జరిగితీరవలసిందే అది ఒకకోటి రూపా యలతో కాదనుకొంటున్నాను ప్రతి సంవత్సరం కోటిరూపాయలు పెట్టితే మూడవ ప్రణాళిక అయ్యేటప్పటికి మంచినీళ్ళులేని ప్రదేశంలేకుండా అందరికీ దొరికే అవకాశంవుంటుంది, తగు అజమాయిషి లేనందువల్ల లోగడ జరిగిన కాంట్లో కొన్ని అనుమానాలు వున్నాయి కావి యిప్పుడైనా చక్కగా జరగ డానికి అజమాయిషీవుంచే ఏర్పాట్లు చేయవలసిందని కోరుతున్నాను పంచాయితీ రాజ్‌కు సంబంధించిన బలగం, స్టాఫ్, ఆఫీసర్లు అంతకూడ ఎన్నికలు చక్కగా జరిగేటట్లు, జాన్ వాటికి కంప్లీట్ చేసేటట్లు ఏర్పాట్లు చేయవలసిందని కోరుతూ యీ డిమాండు బలపరుస్తూ నేను వెలవుతీసుకుంటున్నాను

శ్రీ జి బాపనయ్య : ఛైర్మన్, ప్లానింగు డిమాండును ప్రవేశపెడుతూ గౌరవ మంత్రిగారిచ్చిన వివరణ చదవడం జరుగుతుంది. ఇందులో వుమన్ వెల్ఫేర్ కూడా వుంది. వుమన్ వెల్ఫేర్‌ను ప్రత్యేక శాఖగా వుంచడం జరుగుతుంది. సోషల్ వెల్ఫేర్— మెయిన్టైనెన్స్ కాస్ట్స్, వెల్ఫేర్ ప్రాజెక్ట్స్, ఇన్స్టిట్యూషన్స్ లాంటివి వైస్ డైరెక్టరేట్ క్రింద ఒక వెల్ఫేర్ వైస్ డైరెక్టరుక్రింద వుంచడం మంచిదని నా అభిప్రాయం. దీనికి చాల సొమ్మును కేటాయిస్తున్నాము. అందు అడ్మినిస్ట్రేటివ్ అనుభవంకలవారిని తప్పనిసరిగా ఉంచవలసిన అవసరంవుంది. చిల్డ్రన్ హోర్డ్స్, అనాథ శరణాలయాలు —భర్తలు విడిచిపెట్టిన స్త్రీలను చూచేసంస్థలు— ఉన్నాయి. ఈ అన్నీ నిర్వహించాలంటే సమాజంలో అనుభవం గలిగిన వ్యక్తి తప్పనిసరిగా ఉండాలి. దీనికి అధికారిగావున్నవారికి కుటుంబ వివిధం తెలియాలి, భార్య, విడ్డలస్థితి తెలియాలి. తప్పనిసరిగా సాంఘిక శాస్త్రంకూడా నేర్చుకొని ఉండాలి. సైకాలజీ తెలియాలి. ఇవన్నీ తెలియాలంటే సమాజంలో తప్పనిసరిగా ఎక్కువమొక్కలు తిని, యిబ్బందులుపడి, విడో, విడ్డలుబాధ తెలిసినవారు ఉండాలి. నేనీ విషయం ఎందుకు చెబుతున్నానంటే— ఇప్పుడున్న అధికారిని సక్రమంగా నిర్వహించడం లేదని, సంస్థలు సరిగాలేవని గోలగోలగా వుంది. ప్లానింగు మంత్రిగారు సహృదయులు కనుక తప్పనిసరిగా దీనిని ఆలోచించి రెక్టిఫికేషను కోసం కృషిచేస్తారని కోరుతున్నాను. హైదరాబాదులో ఉంచకుండా హైదరాబాదులో ఎందుకు ఉండవలసివచ్చింది? ఇది హైదరాబాదులో మిలిటరీ ఆఫీసరు కాంపౌండులో ఒక భాగంలో వుండడంవల్ల మిలిటరీవారు మాట్లాడితే మిలిటరీవ్యవహారం ఉండడంవల్ల బిడ్డలు భయపడుతున్నారు, సూపరింటెండెంట్స్ వారుకూడా భయపడుతున్నారు అటువంటి పరిస్థితులలో అది అక్కడే ఎందుకు ఉండాలి? ఈ శాఖ సక్రమంగా జరగాలంటే తప్పనిసరిగా అడ్మినిస్ట్రేటివ్ కెపాసిటీవున్న ఐ ఎ ఎస్. ఆఫీసరుక్రింద వుమన్ వెల్ఫేరును ఉంచాలి. దీనిని సోషల్ వెల్ఫేర్ డైరెక్టరేటుతో కలిపి అసిస్టెంటు డైరెక్టరు ఆఫ్ వుమన్ వెల్ఫేర్ అనిఉంచితే బాగుంటుంది. అట్లచేస్తే ఎస్టాబ్లిష్‌మెంటు ఖర్చులుకూడా తగ్గుతాయి. ప్లానింగులో దుబారా ఖర్చుకూడా తగ్గుతుందని మనవిచేస్తున్నాను. బెగ్గర్ హోమ్స్ కర్నూలు మున్నగు కొన్నిచోట్ల ఎత్తేశాము అన్నారు. బెగ్గర్ ప్రాబ్లెమ్ చాల ఎక్కువగా ఉంది. వారికి జీవనసదుపాయం కలుగజేయలేక పోతున్నాము. అటువంటివారిని ఒకచోట పెట్టి చిన్నచిన్న వృత్తులు నేర్పుతూ సమాజంలో రీ ఇన్ టాలిటేషన్ చేయించాలని చూస్తున్నాము. ఫెయిలయింది అంటున్నారు. ఎవరం గల్లుతో ఫెయిలయిందంటారు. ఎందుకు ఫెయిలు అయింది? ఇతర శాఖల్లోలో

దీనినిగురించి తగినశ్రద్ధ తిసుకుంటున్నారు మన రాష్ట్రంలో కూడ తప్పనిసరిగా సక్రమంగా నిర్వహించడానికి మంత్రివర్యులు వేస్ అండ్ మీన్స్ వెతకవలసిందని కోరుతున్నాను స్టాటిస్టిక్స్ డిపార్టుమెంటు ఉంది వారు అంకెలు యిస్తున్నారు, రెవిన్యూ డిపార్టుమెంటువారు కూడ యిస్తున్నారు వారిచ్చే అంకెలకు వీరిచ్చే అంకెలకు తేడాలుంటున్నాయి స్టాటిస్టిక్స్ రిపోర్టులోనుంచి గాని, క్రాప్ అండ్ సీజన్ రిపోర్టునుంచిగాని మేము కోట్ చేస్తే యిక్కడివారు కాదు అంటున్నారు అయితే, పది సర్వం? ఇందులో కో-ఆర్డినేషను ఉందా లేదా అనేది కూడ మనమందరం విచారించాలి దీనిని ఏదోవిధంగా సరిచేయాలని కోరుతున్నాను ప్లానింగు—క్రిటయర్ సిస్టం ఉంది పంచాయితీలు, సమితులు, జిల్లా పరిషత్తులు ఉన్నాయి మైనర్, మేజర్ పంచాయితీలున్నాయి మైనరు పంచాయతీలలో కొన్నిచోట్ల డబ్బుపోతుంది ఆ పంచాయతి ప్రసిడెంటుకు డబ్బుమీద సర్వాధికారం ఉండకూడదని చా అభిప్రాయం చిన్న చిన్న పంచాయతీలలో వర్క్స్ అప్రూవ్ కాగానే ఏ రెండువేల రూపాయలకో చెక్ డ్రా చేయడానికి సంతకాలు పెట్టి గుమాస్తాలకు యివ్వడం, అతడు డ్రాచేసి పారిపోవడం వంటి ఉదంతాలు వున్నాయి దీనిని ఎట్లా అరికట్టాలి? 5-6 పంచాయతీలను కలిపి ఒక ఎక్జిక్యూటివ్ ఆఫీసరును వేస్తే—డ్రాయింగ్ అధారిటీ ఎవరికి ఉండాలి? నానఫిషియల్స్‌కే అసలు అధికారం యివ్వాలి కానిమనకు యింకా ఆదళ రాలేదు అంటున్నాను సొమ్ములూరాగానే ప్రొవర్టీడ్ సెక్షన్సుకు ఆ సొమ్ము వారిస్వార్థం కోసం వినియోగించుకోవాలనే కాంత తప్ప సమాజానికి, గ్రామానికంతకూ విని యోగించాలనే చైతన్యం యింకా రాలేదు

డబ్బు చాలా వృథాగా పోతోంది అందుకని check ఉంచే ప్రజాస్వామ్యానికి విరుద్ధమనకూడదు డబ్బు misappropriate చేయడానికి మార్గంఉంది దానిలో చిన్న చిన్న పంచాయతీలలో చూస్తున్నాం డబ్బు దొరికేవరకు, పంచాయతీ వెళ్ళేవరకు నీ మనిషి, డబ్బు దొరికినతరువాత డబ్బుమనిషి ఈవిధముగా చాలా ఉన్నాయని మనవిచేస్తున్నాము గ్రామపంచాయతీలు ఉన్నాయి సమితులున్నాయి సమితులలో ప్రెసిడెంటుకే సర్వాధికారాలు కావాలని కోరుతున్నారు "B D O"కి వంతులుని transfer చేసే అధికారం ఉంది అయినా "B.D.O. ఎడ్యుకేషను ఫీజులో వంతుల్ని నేను ట్రాన్స్‌ఫరు చేయను అంటే confidential sheets ప్రెసిడెంటు చేతిలో ఉంది ట్రాన్స్‌ఫరు చేస్తాడా లేదా అని బడిపంతులుమీద వెత్తం చేస్తున్నారు తప్పనిసరిగా అధికారం బాకీచేతిలో ఉండడానికి యిష్టంలేదు ట్రాన్స్‌ఫరు చేసే అధికారం B.D.O దగ్గర ఉండాలి

రామయ్య చౌదరిగారు కాంగ్రెసు మిత్రులు చెప్పారు ఎంతో శ్రద్ధాళువులు అని అంటూ ఉంటారని అపోజిషన్ పక్షంవారు అధికారంలో ఉన్నారు. నేను ఆయన బాధ తెలిసినది సర్వత్రా అన్నిచోట్ల పంతుళ్ళు యిష్టం లేదు పెట్టుకున్నాను మంత్రిగారైన డాక్టరు చెన్నారెడ్డిగారి దృష్టికి ఒక్క విన్న ఉదాహరణ చెప్తున్నాను ఇబ్రహీంపట్నం తాలూకాలో ఎలిమినేడు అనే గ్రామంలో ఎలుకుర్తి నుంచి వెళుతూ ఉంటే మంచిదైనన్ను వేసుకొని వెళ్ళండి మీకు మంచిదైనా వేసుకుని వస్తావా అని లేటుగా వచ్చానని చెప్పి ఎందుకు ఎలుకుర్తి అని లెక్కపెట్టి దెబ్బలుకొడితే ఆస్కూలు ఇంకా ఉండే ఉంది లక్ష్యం అంటుకని elementary education పెంచాలంటే సమస్యలు అప్పచెప్పుకొండి రాజకీయాలకు అతీతంగా విద్యాశాఖ ఉండాలి రాజకీయాలు అసలే లేకుండా ఉంచి పంతులు విద్యావ్యాప్తి తన పవిత్ర కర్తవ్యంగా నిర్వహించాలి

ఎవరైనా ఎంతలు ఆప్పు చేస్తే తీర్చవచ్చును కాని గ్రామీణ ప్రాంతాలలో పంతులు అనుకూలంగా ఉంటే బ్రహ్మాండంగా ఉంటుంది బ్రహ్మాండమేనన్నట్టి బడిపంతులుకి వచ్చిందంటే విద్యావ్యాప్తి ఎలాగా ఉంటుంది అలోచించాలని కోరుతున్నాను. అంతేకాదు ఇంకోవిషయం చెప్పాలి ఎలిలేని, ఎవ్వతక్కువగా ఉన్న కూలీలకు వ్యవసాయంపని పెంచకొడిగా ఉండకాలంలో అవసరంగా ఎని కల్పించడంలేదని ఉంది అంటే జనాభాలో అర్ధభాగం పైబడి 50% ఎ భూమిలేని కూలినాలి చేసుకునే వాళ్ళున్నారు వాళ్ళకి కొంతకాలం పని ఉంటుంది కొంతకాలం కూలిఉండదు మన గవ్వమెంటు లెక్కల ప్రకారం సంవత్సరంలో 187 రోజులు కూలి ఉంటే తక్కినరోజులు కూలిలేదు వారు యిబ్బందివడతారు అటువంటివారికి పరకంగా కూలిపనులు కల్పించాలని దీనిలో చెప్పారు నా ఉద్దేశ్యం కల్పించడం లేదని ఇక్కడి ప్లానుప్రకారం జనాభాలో నగముమందిగా ఉన్న నిరుపేదలకు మొత్తం అయిదు సంవత్సరాల వివరాలు 312 కోట్ల రూపాయలలో ఈ సంవత్సరం 700 పైచిల్లరలో ఎంతవరకు ఖర్చుపెడుతున్నాం పేదవారికి indirect గా పెండ్లి జరిగినప్పుడు భోజనం చేసినతరువాత విస్తరాకుల్లో అన్నం దొరికినట్లు దొరుకుతున్నది తప్ప పరకంగాను ప్లానులు ఉపయోగపడడం లేదని మనవిచేస్తున్నాను ఉన్నవాడికే అన్నీ వస్తున్నాయి నగము డబ్బు పెట్టగలిగినవాడే కావి తెచ్చుకుంటున్నాడు నగము ఇచ్చి పళువును కుంటున్నాడు తన గ్రామంలో రోడ్డు వేయించుకుంటున్నాడు. లేనివాడికి రోడ్డులేదు, కావిలేదు, పళువులేదు, అప్పులేదు. కో ఆపరేటివు బ్యాంకులలో ఉన్నవాడికే అప్పు యిస్తారు. పేదవారికి ఎక్కడాలేదు. స్థిరంగలిగినవాడికే అప్పు.

పవరికి లేమి అందుకని కోట్లకొలది జనంలో పేరకంగా జరుగుతోంది పేద వారికి కమ్యూనిటీ డెవలప్ మెంటు పేరకంగా డెవలప్ మెంటు అవుతున్నదంతే డెవలప్ మెంటు లేదు దానిని సాధించాలి ఆరకంగా చేయగలిగినప్పుడే మన పేద ప్రజలందరి కోఆపరేషను ఉంటుంది వారందరు ముందుకువెళ్లడానికి వీలుంటుంది ఇంకోవైపున ఉన్న సిస్టంలో వారు ముందుకు రావడానికి వీలులేదు గ్రామంలో ఆర్థికంగా ఒడుదుడుకులు ఉండవచ్చును ఉన్నవారు లేనివారు ఉంటారు వాని ఇతరదేశాలలో లేని peculiar స్థితి మనదేశంలో ఉంది డబ్బు ఉన్నా లే పోయినా వారిజనుకులుఅంటే అంటుకోకూడదనే భావం తరతరాలనుండి మనదేశంలో నూరిపోసిఉంది పంచాయితీ బోర్డుకి ఎన్నిక అయినప్పటికీ అరుగు మీద ఉన్నచని సంతకం పెట్టాలి అటువంటిది మనదేశం అటువంటి పరిస్థితులలో వారి అభివృద్ధికోసం ప్రత్యేకంగా పనిచేయాలి దాని కొరకు పని పమీ జరుగుతుం లేదు 15% షెడ్యూల్డు కులాలకోసం ఖర్చుపెట్టాలని ఉంది అది ఖర్చు పెట్టలేదు స్కాలర్షిప్పు రూపంలో యివ్వండి కమ్యూనిటీ చేడియో రూపంలో యివ్వండి, లైబ్రరీలు కట్టించడానికి యివ్వండి అటువంటివి intensive గా పైనుంచే directive లేనిదే క్రింద జరగదు ఎందుకు జరగదంటే అనేక ఆటంకాలున్నాయి నేను మంత్రిగారితో స్వయముగా మనవిచేసుకున్నాను సోషల్ వెల్ఫేరుపని దీనికి అప్పచెప్పకూడదని వారు త్రికరణశుద్ధిగా నాయకత్వం అభివృద్ధిఅయితే సమత్వంకోసం పోట్లాడే శక్తివస్తుందని చైతన్యం వస్తుందని అభిప్రాయపడుతున్నారు కాని రావడం లేదు గ్రామాలలో ప్రాథమిక సభ్యుడు ఎదురుతిరిగే చైతన్యం రాలేదు "దాసోహం దొరా, చిత్తం దొరా" అనే పరిస్థితి ఉంటేతప్ప రెండోదిలేదు తారతమ్యాలు ఎక్కువైపోతున్నవి ఖాదీపరిశ్రమ గురించి చెప్పారు దంపుడు బియ్యం ఉంది నూనెఉండదు మూలూలు నూనె తీసుకువి పోతారు అనేకరకాలుగా ఉంటుంది తక్కాపీలోనుసంగతి నాకుమాత్రం పెండ్లి ఫలానా తారీఖున కనుక తక్కాపీలోను యిప్పిస్తారా అని తెచ్చుకుంటారు భూమి బాగుచేయడు చూతలు పైవరకు కట్టించిపెడతారు, అసలు కాపులు లేనివి ఉన్నాయి Investigation చేయిస్తే తెలుస్తుంది ఆరకంగా దుకాణాలు అయిపోతోంది ముఖ్యసేవికలు, ఎడ్యుకుషన్ ఆర్గనైజర్లు, సోషల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్లు మగవారు, ఆడవారుఉన్నారు వారివల్ల పనిపమీ జరుగదు పంతుళ్లను తీసుకొనిపోయి S E. O అన్నారు వార్షిక శీతం దండుగ తప్ప పమీకాదు వారిని మళ్ళా మదర్ ఇన్ స్టిట్యూషన్సుకి పంపించితే మంచిది ఈ డబుల్ సిస్టం పోతే ఖర్చులు తగ్గుతవి. మంత్రిగారు చర్య తీసుకోవాలని కోరుతున్నాను

శ్రీ పి రామారావు (చెరుకుపల్లి) అధ్యక్షా, మిస్ ప్లానింగ్ మంత్రిగారు ప్రవేశపెట్టిన పంచాయితీ బడ్జెటును నేను బలపరుస్తున్నాను అయితే పంచాయితీ రాజ్యంలో పంచములు ప్లానుయొక్క అండుబాటులో ఉన్నారా లేరా అని ప్లాను యొక్క బడ్జెటుచూస్తే హరిజనులు ఎ కొసుకుకూడా పడడంలేదు లాభంపొందుతున్నట్లుగా కనపడడంలేదు నిజముగా హరిజనులు బాగుపడాలంటే ఇది హరిజన వెల్ఫేరు బడ్జెటుకాదు తాలూకా లెవెలులో తాలూకాకు ఒక బావి వస్తుంది ఈనారి అంతే ఉంది అంతకంటే ఏమీలేదు బ్లాకుకి ఒక బావి వచ్చింది తిక్కినదంతా ఎడ్యుకేషనుకు పోయింది మూడవ ప్లాను బడ్జెటు 812 కోట్ల రూపాయలు అన్నప్పుడు ఈ సంవత్సరం బడ్జెటు 72 కోట్ల 50 లక్షలు అన్నప్పుడు దానిలో హరిజనులకుభాగం 15% గిరిజనులకు భాగం 8% అనేటటువంటిది గవర్నమెంటు యొక్క ఆర్డరు ప్రత్యేకంగా, ఉంది సరే ఈ ఆర్డరు practical గా జిల్లాపరిషత్తు లెవెల్ లోగాని పంచాయితీ లెవెల్ లోగాని implement అవుతున్నాదా? కాకపోతే దానికికారణం ఏమిటి? ప్రభుత్వం యిస్తున్నటువంటి ప్రత్యేకమయిన ఆర్డర్సు ప్రకారం సరియైన మార్గంలో ఖర్చుకాకపోతే పనికాకపోతే హరిజనులు బాగుపడడం మహాకష్టం నిజంగా హరిజనులు బాగుపడాలంటే రాష్ట్ర మొత్తంపైన కేటాయించిన బడ్జెటులో వారంతా భాగస్వాములై తేగాని వారు బాగుపడలేరు "కలిగి సయ్య కలిగి సయ్య కే పెట్టును లేనయ్యా కలిగి సయ్యకే పెట్టును" అనేటటువంటి సిద్ధాంతం ఉంది

ఈనాడు 14668 గ్రామ పంచాయితీ కమిటీలు, 414 సమితులు, 20 జిల్లాపరిషత్తులు వున్నవి ఈ కమిటీలలో ఒక్క హరిజన నాయకుడుకూడ ప్రెసిడెంటుగా రాలేరని మనవిచేస్తున్నాము ఎంతవరకయితే పంచాయితీ రాజ్యములో హరిజనులకు నాయకత్వము వుండదో అంతవరకు ఆ నాయకత్వములేని ప్రజలు ఏ రకముగా బాగుపడుతారు అనేది ఆలోచించాలని కోరుతున్నాను M L As. జిల్లాపరిషత్తు చైర్మన్లు, సమితి ప్రెసిడెంట్సుగా వుండకూడదు అని ఒకచట్టము తెచ్చారు అలాగే ఈ బ్లాకులో ఉన్ని గ్రామపంచాయితీల ప్రెసిడెంట్సుగా హరిజనులు రావడానికివీలుగా reserve చేయాలని ఒక చట్టముచేస్తే బాగుంటుంది అలాగే 20 జిల్లా పరిషత్తులలోను 2, 3 జిల్లా పరిషత్తులకు హరిజనులే చైర్మన్లు కావాలని, అలాగే సమితులకు ప్రెసిడెంట్సు కావాలని చట్టముచేస్తే పంచాయితీ రాజ్యములో హరిజనులకు స్థానమువుందని చెప్పడానికి వీలుంటుంది. ఇక social service విషయము మనవి చేస్తున్నాను ఒక్కొక్క బ్లాకుకు ఒక బావి ఇచ్చినప్పటికి దానిని పూర్తిచేయడానికి 3, 4 సంవత్సరాలు పడుతున్నది.

B D O కి అనేకమైన పనులుంటాయి ప్రత్యేకమైన శ్రద్ధను హరిజన శ్రేయస్సుకు చూపించలేరు హైదరాబాదు జిల్లాపరిషత్తులో ఎన్నో కేసులు pendingలో వున్నవి 3 సంవత్సరాల క్రితము మంజూరుచేసిన డబ్బు ఇంకా ఖర్చు కాలేదని చెప్పగలను అందువల్ల హరిజన వెల్ ఫేర్ డిపార్టుబొంటు State level లో కాకుండా జిల్లాపరిషత్తు లెవెల్ లో ఏర్పాటు చేయాలి జిల్లా పరిషత్తులోవున్న social service officer District Social Service Officer యొక్క direction క్రిందవున్నట్లయితే తొందరగా పనులు కావడానికి వీలువుంటుంది దీనిలో 16,110 adult literary centres వున్నాయని, 5 లక్షల పైగా పయోజనులు literate అయినారని అన్నారు ఎన్నో సెంటర్సువున్నవి వీటిల్లో సరియైన విద్యాభ్యాసమువుంటే హరిజనులకు లాభంవుంటుంది పగలంతా పొలములను మేపుకొని సాయంత్రముపూట చదువుకొనడానికి బాగావుంటుంది ఈ figures అన్నీ recordsలో వుంటాయి వాస్తవములో పదిశాతము వుండవచ్చు గ్రామాలకు పోయినపుడు అన్ని institutions వి చూస్తూ వుంటాము Registers వుంటాయి కాని కార్యక్రమము ఏమీ కన్పించదు 51 వేలు youth clubs and farmers' unions 15,800 మహిళామండలులు start చేయబడినవని అన్నారు. 51 వేల youth clubs అంటే మన రాష్ట్రములో వున్న గ్రామాలకన్న claims ఎక్కువ అయిపోయినవి యువకులు ఉత్సాహముతో పనిచేసినట్లయితే గ్రామాలష్టాయివి పైకి తీసుకురాగలుగుతారు మా జిల్లాలోను youth clubs వున్నవి 3 సంవత్సరాలనుంచి M L A గా వచ్చుటవల్ల అనేక రకాలైన బుక్సుచేరినవి వాటిని ఆ youth clubs కి ఇవ్వాలనిపోతే youth club అవి బోర్డువుంటుంది కాని అందులో చదువుకొన్నవారు వుండరు ఏమీ వుండదు Planning Minister Dr. Chennareddy is one of the best Policy makers of Telangana region అని చెప్పగలను. వారు ఏ subject ని అయినా పాధించి, దాని సారాంశాన్ని మంచిగా తీసుకొనివచ్చే శక్తిపురుషుడని చెప్పగలను What is the defect in the budget? Has not the Government set apart 15% and 3% for Harijans and Girijans? అందువల్ల హరిజనుల విషయములో మంత్రిగారు తప్పక శ్రద్ధతీసుకోగలరని ఆశిస్తూ విరమిస్తున్నాను.

శ్రీమతి శాంతాబాయి అధ్యక్షా, ఈ డిమాండును నేను బలపరుస్తూ కొన్ని ముఖ్యవిషయాలను మనవిచేయ దలచుకొన్నాను 2 సంవత్సరాలుగా

నేను ఇక్కడి సభ్యురాలుగాలేను ఈ 2 సంవత్సరాలలోను కొంతమార్పు వచ్చినది, 4 పనులలో ఒక పని అయినా మంచిది చేయగలిగితే న్యాయము అని నా ఉద్దేశము అసలు పంచాయితీ రాజ్ అంటే నాకు ప్రేమ లుగాలి ప్రజలకువున్న చెడుభావాలు పోవాలి అనిదాని ఉద్దేశము పంచాయితీ రాజ్ చట్టమును తయారుచేయడానికి మంత్రి చెన్నారెడ్డిగారు నిసము 6 నెల లయినా సరిగా నిద్రపోకుండా కష్టపడి కుంచిచట్టాన్ని తెస్తే ఈనాడు దూషించడము న్యాయమనుకాదేమో అని అనుకొంటున్నాను 4 పనులుచేస్తే 2 పనులు బాగావున్నవి 2 బాగాలేదని అంటే మనస్సుకు కొంతబాధగా వుంటుంది మా సోదరి కమలాదేవిగారు చాల చక్కగా మాట్లాడినారు ఆమెచెప్పినట్లు మహిళా మండలులలో డబ్బులేదు కుట్టు మిషన్లు ఉండవు అందువల్ల వాటికి ఎక్కువ డబ్బును కేటాయించి తోడ్పడాలని కోరుతున్నాను ఇక బావుల విషయము మాట్లాడారు కమ్యూనిస్టు వరియాలలో బావులు ఇవ్వడములేదు అనడము అన్యాయము అక్కడ ప్రజలులేరు, ఇక్కడి ప్రజలులేరుగాను ఉంటారా? బావులను త్రవ్వించాలంటే అప్పటికపుడు B D O గాని, పరిషత్తు సెక్రెటరీగాని sanction చేసి బావుల విషయములో శ్రద్ధతీసుకొంటున్నారు నా నియోజక వర్గానికి సంబంధించి కొన్ని ముఖ్యవిషయాలు మనవిచేస్తాను వ్యవసాయానికి ఎరువులు అందుబాటులో లేవు అందువల్ల సమయానికి ఎరువులను అందుబాటు చేయాలని కోరుతున్నాను మైనరు ఇరిగేషన్ పనులను తొందరగా పూర్తి చేయాలని మనవిచేస్తున్నాను గ్రామసేవికలకు S E O Post ఇచ్చి, 4, 5 నెలలుగా వారిని తొలగించడం జరిగింది Training అయిన వారికే ఆ Posts ఇస్తున్నాము, వీరు training కాలేదని, డైరెక్టరుగారివి అడిగితే చెప్పారు వారిని appoint చేస్తున్న సైములోనే చెబితే బాగుంటుంది దీనస్థితిలో ఉన్న సోదరీమణులు చాలమంది ఉన్నారు అందుకు వారిని training కి అయినా వెంటనే పంపించాలి లేకపోతే వారి Posts వారికి ఇవ్వాలని కోరుతున్నాము వారు చెప్పినట్లు S E O లు కొంత ముందుకు పోవాలనుకొంటున్నాను మంచి పోస్టులు ఇస్తే స్త్రీలు చాలకుగా పనిచేస్తారు వారికి B D O పోస్టులు ఇవ్వటానికి ఇబ్బందిలేదని అనుకొంటున్నాను మంత్రిగారు దీనిని ఒప్పుకొని తగిన జవాబు ఇస్తారని ఆశిస్తున్నాను వెనుకబడిన ప్రాంతాలకు drinking water supply చేస్తామని చెప్పారు కల్వకుర్తి వెనుకబడిన తాలూకా అక్కడ తప్పక మినహాయింపు ఇవ్వాలని కోరుతూ సెలవుతీసుకొంటున్నాను

శ్రీ జి వెంకటేశ్వర్లు (జగ్గయ్యపేట) అధ్యక్షా, ప్లానింగ్ మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈడిమాండును హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను మనఆంధ్ర ప్రదేశ్‌లో 14548 పంచాయితీలు, 271 బ్లాకులు, 20 జిల్లా పరిషత్తులు ఉన్నాయి కాని పంచాయితీలలోకాని, బ్లాకులలోకాని, జిల్లా పరిషత్తులలో కావి షెడ్యూల్ కైిబ్స్‌కు ఒక్కసీటుకూడా రిజర్వేషన్ లేదు మేము అనేక సార్లు షెడ్యూల్ కైిబ్స్ 50 మంది జనాభాగల గ్రామంలో ఒక్కసీటు రిజర్వేషన్ ఇవ్వండి అని అడిగాము షెడ్యూల్ కాస్టువాళ్ళు షెడ్యూల్ కైిబ్స్ ఎక్కువ ఉంటే సీట్ రిజర్వేషన్ ఉంటుందని యాక్టులో ఉంది అది మాదురదృష్టం ఏ గ్రామంలోచూసినా షెడ్యూల్డుకాస్టు వారికంటే షెడ్యూల్డుకైిబ్స్ తక్కువగా ఉంటారు ఎక్కడో ఒకటి, రెండుచోట్ల మిగిలినచోట్ల పంచాయితీలలో, సమితులలో మాకు అవకాశంలేదు 50 మంది జనాభా ఉంటే ఇవ్వటం కష్టం అయితే కనీసం 100 మంది ఉన్నచోటనయినా ఒకసీటు రిజర్వేషన్ ప్రణాళికా మంత్రిగారు చెప్పిస్తారనే ఆశ మాకు ఉంది షెడ్యూల్ కైిబ్స్ అంటే చాలా వెనుకబడిన వారు ఎరుల, ఏనాది, లంబాడీలు వీరి పరిస్థితి ప్రణాళికా మంత్రిగారికి బాగాతెలుసు వారి అవసరాలగురించి, వారి బాగోగులగురించి, గ్రామాభివృద్ధిలో వారుకూడా భాగస్వాములుగా ఉండాలని కోరాలంటే వారికి రిజర్వేషన్ ఉంటేనే అది వీలవుతుంది ఇక్కడ M L A గా ఉండటానికి అవకాశం కల్పించబట్టి వారి బాగోగులు తెల్పటానికీ వీలయినది అట్లాగే పంచాయితీలలో కూడా అవకాశం ఉంటె మా కోర్కెలు తెల్పటానికి, మా అవసరాలు కోరటానికి అవకాశం ఉంటుంది కేటాయింపులో హరిజనులకు 15% గిరిజనులకు 8% ఖర్చుపెట్టాలని G O ఉంది మా కృష్ణా జిల్లాలో షెడ్యూల్డు కైిబ్స్‌కు ఒక నయాపైసకూడా ఖర్చుపెట్టలేదు పార్టీ మీటింగ్‌లో మంత్రిగారికి చెప్పాననుకొంటాను మాకు కేటాయించిన డబ్బు ఖర్చుపెట్టె డబ్బు ప్రభుత్వంవారు తగు చర్యతీసికొని B D O కు సమితి ప్రెసిడెంట్లకు తగు ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను హరిజనులకు, షెడ్యూల్ కైిబ్స్‌కు సబ్సిడీ బావులు అందటంలేదు హరిజనులకు, గిరిజనులకు ప్రత్యేకంగా బావులు కేటాయించాలని G O వచ్చింది కనీసం 4, 5 ఎకరాలు ఉంటేనే బావి ఇవ్వాలని ఉంది హరిజనులకు, గిరిజనులకు 4, 5 ఎకరాలు ఉండటంకష్టం నూటికి, కోటికి ఒకరు ఉండవచ్చు. విజంగా వారికి సహాయంచేయాలంటె 1½, 2 ఎకరాలు ఉన్నవారికి సబ్సిడీ బావులు ఇవ్వాలి మెట్టలో వంగ, మిర్చి, వరి, ఉల్లి వగైరా వేసుకొని అమ్ముకొని జీవిస్తారు నా నియోజకవర్గం షెడ్యూల్ కైిబ్స్ ఉన్న

నియోజకవర్గం మూడు తాలూకాలు ఒక తాలూకా అయ్యాడి రోడ్లమీద సంవత్సరానికి 8 మాసాలు ప్రయాణంచేయటం కష్టం ఎన్నికలలు ఎండించిన అపరాలు, ధాన్యం అమ్ముకుందామన్నా, ఇటు వెళ్ళగలిగిపోలు ఎక్కిన తీసుకెళ్ళి అమ్మడానికి వీలుగా ఉంది ఎడ్లబండికూడా 2, 3 ఎక్కాలంటే ఎక్కువలాగదు అందువల్ల పల్లంగా మెట్టప్రాంతాలలోని రోడ్ల పరిస్థితిని గురించి ఆలోచించి ప్రణాళికా మంత్రిగారిని నా బ్యాల్ పైన్ 100 మంది ఉన్నా ఒక్క సీట్ రిజర్వేషన్ చేయాలని కోరుతూ bell కొట్టడానికి ఎక్కువ సమయం తీసుకోకుండా నాకీ అవకాశం ఇచ్చిన మీకు నా ధన్యవాదాలు అర్పిస్తూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ ఎన్ ప్రసాదరావు అధ్యక్షా, ప్రణాళికా మంత్రిగారు కమ్యూనిటీ డెవలప్‌మెంటు వగైరా పద్దులను ప్రవేశపెట్టేటప్పుడు, అసలు ఇందులో సహజముగా మన మొత్తం ప్రణాళిక అంతా లేపోయినా ఆయన ప్రణాళికా మంత్రిగారు కాబట్టి సహజముగానే మన 3వ పంచవర్ష ప్రణాళికలో జరుగుతున్నటువంటి పరిస్థితులను గురించి, దానిని పూర్తిచేయడానికి అనుకొన్నటువంటి 305 కోట్ల రూపాయలు కాకుండా 312 కోట్ల రూపాయలవరకు ఈ ప్రణాళిక పోవడానికి పిలైనదని చెప్పి తెలియజేశారు అదేవిధముగా బడ్జెటు 158 కోట్ల రూపాయలకు బదులు 160 కోట్ల రూపాయలవరకు ఖర్చుపెట్టబడినది ఈ విధముగా లెక్కలిచ్చే సందర్భంలో మొత్తం మన ప్రణాళిక- 3వ ప్రణాళిక జయప్రదము అవుతున్నందుకు వారు సంతృప్తి వెల్లడించారు వాస్తవమే కావచ్చు 158 కోట్లు ఖర్చుపెట్టవలసినది 160 కోట్లు ఖర్చుపెట్టి ఉండవచ్చు అదే విధంగా ఇంకా అదనంగా కేటాయించడం జరిగిఉండవచ్చు కాని గత 8 సంవత్సరముల planning అనుభవాన్ని, ప్లానులు అమలు జరుగుతున్నటువంటి అనుభవాన్ని మొత్తంగా మనదేశంలో అనేకమంది పరిశీలించి తెలియజేశారు కాని ఈ ప్రణాళికలు అమలుజరుపుతున్న తీరుగాని అది సాధిస్తున్నటువంటి తీరుగాని, మంత్రిగారు చెప్పినటువంటి పద్ధతిలో మాత్రం లేవు ఏదైతే కాంగ్రెస్ పార్టీవారు చెప్పనివ్వండి, భువనేశ్వర్ మహాసభలో తీర్మానాలు చేయనివ్వండి ఏవో పరిశ్రమలలో గుత్త సంస్థలు పెరిగాయని, సంపద అంతా కేంద్రీకరించబడినదని వగైరా విమర్శలన్నవి అందరకు తెలిసినవే మళ్ళీ కొత్తగా ఎవరూ చెప్పవలసిన పనిలేదు కాని జాతీయ ఆదాయం పడిపోవడం అనేది ఈ 3వ ప్రణాళికలో మనకు కనబడుతున్నటువంటి విషయం. Rate of growth అనేదిఇదివరకు ప్రణాళికలలో main-

tain చేసినదానిని ఈ శివ ప్రణాళికలో maintain చేయలేకపోతున్నామనేది మనకు కనబడుతున్నటువంటి విషయం మనకేమైనా సంతృప్తి కల్గిస్తుందా అందువల్ల మనం ప్రణాళికనుగురించి మొత్తం ఈ పద్ధుక్రిందనే చర్చించలేక పోవచ్చు కాని చర్చించుకోటానికైనా సరే దీనిలో మనకి visible గా కనబడుతున్న విషయాలను చూడకుండా మామూలుగా సంతృప్తిని వెల్లడిస్తేమాత్రం లాభంలేదు మనం serious గా ఆత్మ విమర్శనా దృష్టితో చూడాలని అందరు చెబుతున్నారు వారి మహాసభలో కూడ తీర్మానం జరిగింది కాని ఇది ఆత్మవిమర్శనా దృష్టితో జరుగుతున్నతీరుకాదు పోనీ మనరాష్ట్రంమేరకు చూస్తే ఏమైన మిగతామొత్తం భారతదేశంకంటె భిన్నంగా మనతీరు పోతున్నదా? పోనీ concentration of wealth అంటే మనకు ఎన్ని statistics ఉన్నాయో అన్నీ లేకపోవచ్చు కాని ఇక్కడ ఏమైనా పారిశ్రామిక అభివృద్ధిలో కాని, వ్యవసాయ అభివృద్ధిలో కాని- ఈ రెండు ప్రధానమైనటువంటి రంగాలు- అసలు ప్రజలయొక్క జీవిత స్థాయిని పెంచవలసినటువంటి రంగాలు ఈ రెండు జీవిత ఆదాయంపెరగవలసిన ముఖ్యమైనటువంటి ఈరంగాలు ఈ రెండు ఈ రెండు రంగములలో ఏమైనామనం అభివృద్ధి చెందుతున్నామా? మొన్న ఒకప్రశ్న అడిగితే పరిశ్రమల మంత్రిగారు చెప్పారు ముఖ్యమైన పరిశ్రమలు ఎక్కడపెట్టాము అంటే ఎక్కడపెట్టారో వారికే తెలియలేదు పరిశ్రమలు తెలియనప్పుడు మనరాష్ట్రంలో పరిశ్రమలు ఏరకంగా అభివృద్ధి చెందుతున్నాయో మనకు ఏమితెలుసు ఫెర్టిలైజరు ఫాక్టరీ విషయమే తీసుకుందాము మొత్తం పరంగంతీసుకున్నా మనకు అంతే కనబడుతున్నది అందువల్ల ఈ ప్రణాళికలను గురించి వారు ఉపోద్ఘాతముగా 4 మాటలు చెప్పినా వారు కల్పించినటువంటి అభిప్రాయం సరైనది కాదని దానిని critical గా పరిశీలించుకొని మనం ఏదైనా ఒక్కడుగు ముందుకు వెళ్ళగలము కాని మరొకరకంగా అది పార్థంకాదని మనవిచేయడం ఒక్కటే నా ఉద్దేశం అంతకంటె దాని విషయంలో నేను ఆదనంగా పోవలసిన అవసరంలేదు అయితే ఈ community development కార్యక్రమాలను పూర్తిచేయడానికి శివ ప్రణాళికాకాలంలో పంచాయతీ రాజ్యం అనేది ఒకటి ఏర్పడి పనిచేస్తూ వచ్చింది సరే అది అనేక రూపాలకు పరిణామం చెందుతూ ఈవాళ మనరాష్ట్రంలో పంచాయితీ సమితులు, పరిషత్తులు వగైరా కొన్ని సంస్థలు ఏర్పడినాయి దానిని ఇంకోరకం పరిపాలనా వికేంద్రీకరణ అనిచెప్పి తెలియజేస్తున్నారు ఒకరకంగా రాష్ట్రప్రభుత్వం చేతులలో ఉన్నటువంటి అధికారాలను, కలెక్టర్ల చేతులలో ఉన్న అధికారాలను లేక వివిధ డిపార్టుమెంటుల చేతులలోఉన్న అధికారాలను ప్రజల ప్రతినిధులు అనేటటువంటి

కొంతమందికి లే రాజకీయ ఎదుగుదలని ప్రజలయొక్క ప్రతినిధులుగా ఉన్నటు వంటి వగైరా సంస్థలు కట్టుకొన్నామన్నంతవరకు [illegible] కొన్ని అధికారాలను, రాష్ట్ర ప్రభుత్వం చేతులో ఉన్నటువంటి కొన్ని అధికారాలను ఇటువంటి స్థానిక సంస్థలకు ఇవ్వగలిగినట్లయితే [illegible] రణ అని చెబితే నాకేమీ అభ్యంతరం లేదు [illegible] అనులుజరుగుతున్న తీరు చూస్తే ఇది ఎటో ప్రమాదకరమైన పరిస్థితులవైపు వైపుకు పోతున్నాము అనేది నా అభిప్రాయం న్యాయస్థానాలలో ఎక్కడో ఒక రాష్ట్రప్రభుత్వంయొక్క Secretariat లోనో, లేక Secretariat చట్టాలలోనో, లేక సెక్రెటర్ల చేతులలోనో మొత్తంమీద ఉన్నదాని పదోరంగా ప్రజలయొక్క ప్రతినిధులచేతులలో ప్రత్యక్షంగా కొంతవరకు రావడం అనేదిమంచిదే ఇది ప్రజాస్వామికమైనటువంటి డిమాండ్ దానిని అంతాకూడా అంగీకరించవచ్చు కాని ఈ పంచాయతీ రాజ్యం అనేది దానిని సాధించడానికి మన రాష్ట్రంలో ఇది ఉపయోగపడుతున్నదా? అటువంటిది ఎక్కడైనా, వికేంద్రీకరణ అనేది ఈ పంచాయితీ రాజ్యం సంస్థలద్వారా జరుగుతున్నదా అనేది ఇప్పుడు మనముందుఉన్న సమస్య మనందరికి సంబంధమున్న సమస్య ఇది దాని వాస్తవంగులో చూస్తే ఆ వికేంద్రీకరణ లనేవి జరిగినప్పటికి కాంగ్రెస్ పార్టీ చేతులలో ఈ అధికారం లనేవి ప్రత్యక్షంగా వెళ్తాయి దాకా కేంద్రీకరించటానికి ఈ పంచాయతీరాజ్య సంస్థలను సంస్థలయొక్క పర్వాటుకాని, అవి నడుస్తున్నతీరుగాని అడ్డువచ్చున్నాయి ఇదిచాల ప్రమాదకరమైన విషయం ఎందుకంటె ఇంకే అధికారులైనా కొంతవరకు నిష్పక్షపాతముగా ఉండడానికి ఎప్పుడైనా కొంత అవకాశం ఉన్నది కాని మనదేశంలో ఏదో కొంతమంది మంత్రుల విషయంలోను, లేక కొంతమంది పెద్దల విషయంలోను వారు పార్టీలకు అతీతంగా ఉండగలరు, నిష్పక్షపాతంగా పరిశీలించగలరు అని చెప్పే అవకాశాలున్నాయి కాని క్రిందఉన్న పరిస్థితులలో గ్రామసీమలలోగాని, బ్లాకులలోగాని పరిషత్తులలోగాని కొంతవరకు కొందరు మంత్రుల విషయంలోకాని వీటినిచూస్తే అంత నిష్పక్షపాతంగా పార్టీలకు అతీతంగా—పార్టీలు general పాలసీలు నిర్ణయిస్తాయి కాని వాటిని, executive ordersలోగాని, కొన్ని రోజువారీ సమస్యలు నిర్ణయించడంలోకాని, స్పష్టముగా అటువంటి general పాలసీలకు అనుగుణంగా నిష్పక్షపాతంగా పరిపాలన జరుగుతుందనే హామీ మనకు పైనసే పూర్తిగాలేదు ఇక్కడను అనేక విమర్శలు వస్తున్నాయి. మునిసిపాలిటీల విషయంలో, పంచాయితీల విషయంలో సూపర్ సెషన్ లేక అనేక

రకాల సూపర్ సెషన్ విషయంలో మనకు అనేకరకాల అనుమానాలు, విమర్శలు అవన్నీ వస్తున్నాయి కాని క్రింఎస్థాయికి పోతే ఇది చాల ప్రమాదకరమైన పరిస్థితులతో జరుగుతున్నది ఆ కేంద్రీకరణ అనేదికూడ పార్టీ చేతులలో ఉన్నది వారు ఎవి చెబుతారో అదేఒక శాసనముగా తయారుఅవుతున్నది కాంగ్రెస్ పార్టీ చేతులలో క్రిందిస్థాయిలో కేంద్రీకరించబడడ మనేది మన ఈ Community Development, పంచాయితీ రాజ్యంక్రింద జరుగుతున్నటువంటి ఒక ముఖ్యమైన విచారాము ఎ దీనిని మనం దృష్టిలోకి తీసుకొనకుండా మనం ఎన్ని శాసనాలన్నప్పటికి దానివల్ల ప్రయోజనం లేదు అయితే మనం ఏమిచేయాలి దాని నుండి మనం ఎటోవైపుగ పోవాలి అయితే ఈరకంగా ఏర్పడడానికి గల కారణాలు ఏమిటో కూడ మనంచూస్తే అనలుమనం శాసనాలు చేసేటప్పుడు, రూల్సు తయారుచేసేటప్పుడు మరి అటువంటి కేంద్రీకరణ ఒక పార్టీ చేతులలో ఉండడానికి కావలసిన అన్నిరకాల అవకాశాలను వారు ఉంచుకుంటూనే ఉన్నారు నేను మొదటనే ఈసమితి పరిషత్తుల ఎన్నికల విషయంలో కూడాఅవి శాస్తవంలో మనరాష్ట్రంలో ఉన్న ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా సమితులు ఏర్పడలేదు అనేదానికి ఈవాళ మీరు పరిషత్తులుచూడండి సమితులు చూడండి అర్థమవుతుంది 20 జిల్లాపరిషత్తులకి ఒక పరిషత్తుకూడ అపోజిషన్ చేతులలో ఉండడానికి వీలులేదా? డెమోక్రసా ఇది ఇక్కడ శాసనసభలో 180 మంది కాంగ్రెస్ పార్టీకి 120 మంది opposition లో ఉండడానికి వీలుఉంటే 20 జిల్లాపరిషత్తులు Congress Party చేతులలో ఉండడానికి అవకాశాలు ఎందుకని ఏర్పడినాయి వారు దానికి వీలుగాఉండే విధముగానే ఆ శాసనాలు తయారుచేసుకున్నారు అది అనేకసార్లు చెప్పబడింది, అయితే దానికికూడ మన పంచాయితీ సమితుల విషయంలో చూస్తే వాటిలోకూడ ఇక్కడ ఉన్నటువంటి ప్రాతిపదికను నిష్పత్తిలో, ratio లో మాత్రం అది ఏర్పడలేదు అక్కడ ఏ 40, 30, 50 opposition చేతులలో ఉన్నాయి అవి ప్రభుత్వంయొక్క అనేక రిమార్కులకు, వాకుములకు లోబడి వస్తాటికి అవి ఉన్నాయికూడా ప్రజలయొక్క నిజమైన అభిప్రాయానికి అవి అనుగుణంగా లేవు అందువల్ల మొత్తముగా మనంచూస్తే రాష్ట్రంలో ప్రజలుఏమైనా కాంగ్రెస్ పార్టీ వెనకాల నూటికి నూరుమంది ఉన్నారా అంటే వారి వెనకాల నూటికి 40-50 మధ్యన ఉన్నారు కాని పరిషత్తులు సమితులు చూస్తే కొన్ని చోట్ల నూటికి నూరుపాళ్ళు, కొన్నిచోట్ల నూటికి 70 పాళ్ళు, 80 పాళ్ళుదాకా ఉన్నాయి అందువల్ల ఇది ప్రజల అభిప్రాయానికి కూడా ఈ సమితులు కాని, పరిషత్తులు కాని ప్రతిబింబముగా లేవు ఎందుకని ఏర్పడినవి పరోక్ష ఎన్నికల

ద్వారా ఎర్పడినాయి మొట్టమొదటిలో nominations చేశారు డెవలప్ మెంటు ఎమిటీల రోజులలో ఎరువాత ప్రజలు ఎంగా ఈ పరోక్ష ఎన్ని-లద్వారా వాటిని ఎర్పరచారు ఈ పరోక్ష ఎన్ని లలో ఈ filter లేదని పెట్టించిన దాని తరువాత ఎంచాయితీ బోర్డులలో, పంచాయితీ ఎర్డుల ఎవాం సమితులలో, సమితులలో, పరిషత్తులో జరిగిన తరువాత ఎప్పటికిగా కది లధికారాన్ని ఒక పార్టీ చేతులలో అన్ని స్థాయిలలో ఉంచుకోడానికి కావలసినటువంటి అన్ని ఏర్పాట్లు ఏర్పడినాయి దానికి ఎదైనా అడుగు కలుపుకొన్నారా లంటే అటువంటి పద్ధతి మాత్రం కనపడదు

రెండు మూడుసార్లు సవరణ బిల్లులు వచ్చినాగాని అటువంటి మార్గము మాత్రము మనకు కన్పడడంలేదు ఇందాక కాకాని వెంకటరత్నంగారు చెప్పారు అది ఎంతవరకు వాస్తవమో నాకు తెలియదు పత్రికలలో ఒకసారి చూడడం జరిగింది కాంగ్రెసుపార్టీ వారి సమావేశంలో ఈ పంచాయితీ సభ్యులందరు కూడా పంచాయితీ సమితి ప్రెసిడెంటును ఎన్నుకొంటారని వారు తెలియజేసిన సారాంశము అది ప్రభుత్వంనుంచి వచ్చినటువంటిదికాదు, కాంగ్రెసు సభ్యులు చెప్పినటువంటి విషయాలు అది ఎమీ చేయకోతారో తెలియదు దానికి కావలసిన సవరణ బిల్లులు తీసుకువస్తారేమో తెలియదు నేను ఒక విషయాన్ని మనవిచేస్తున్నాను ఇప్పుడు సమితి ప్రెసిడెంటును ఎన్నుకోడానికి పంచాయితీ సర్పంచ్‌లు గాని అధ్యక్షులుగాని ఎన్నుకొనే దానికంటే ఇదికొంత మేలు అని చెప్పవచ్చు దీంట్లో నాకేమీ అభ్యంతరంలేదు మాకు వేరే గత్యంతరం లేకపోతే, దానిని మేము ఆహ్వానించడం తప్ప మేము చేయగలిగిందేమీలేదు కాని మొట్టమొదటి నుంచికూడా ప్రతిపక్షంనుంచి మా పార్టీనుంచి చెబుతున్నాము. మీరు ప్రత్యక్షంగా ఎన్నికలు జరపండి, సమితి ప్రెసిడెంటు ఎన్నికలు జరిపితే, వారు automotic గా జిల్లాపరిషత్తు మెంబర్లు అవుతారు అప్పుడు జిల్లాపరిషత్తుకు direct గా ఎన్నికలు జరిపినట్లు అవుతుంది సమితి ప్రెసిడెంటు ప్రత్యక్షంగా ప్రజలచేత ఎన్నుకోవడం ద్వారా, అటువంటి అవకాశం ఉంటుంది Select Committee stage లో, చెన్నారెడ్డిగారు కూడా ఈ అభిప్రాయానికి వచ్చారు దాదాపు దీనిని ఒప్పుకొన్నారు తరువాత వారి పార్టీ అంగీకరించలేదు. మళ్ళీ వారి పార్టీ ఇంతవరకు అంగీకరించారని తెలుస్తూ ఉన్నది. మొత్తమీద ఒకపార్టీ వాళ్ళు ముందుకుపోవడం, మళ్ళీ వెనకకుతగ్గడం, ఇప్పుడు మళ్ళీ ఒకటుగు ముందుకు వేశారు, ఆ అడుగు చాలదు. ఇప్పుడుకాకపోయినా, ఎప్పుడైనా

సరే ఇంకాకొంత ముందుకురావడం మంచిది ఇప్పుడు అసెంబ్లీలో పార్లమెంటులో ప్రజలందరు ఎన్నుకొన్నప్పుడు, పంచాయితీ బోర్డులో ప్రజలందరు ఎన్నుకొన్నప్పుడు, సమితులలో జిల్లాపరిషత్తులలో ప్రజలు ఎన్నుకోలేరా? ఎన్నుకోగలరు సమితి ప్రెసిడెంటుకు ఒకాయనకు ఓటువేయడానికి ప్రజలకు పెద్ద ఇబ్బందిలేదు అది బ్రహ్మాండమైన ఖర్చుతోకూడిందని చెప్పడానికి వీలులేదు ఎందుకంటే ఎట్లాగూ పంచాయితీ ఎన్నికలు జరుగుతున్నాయి కాబట్టి ఆ పంచాయితీ ఎన్నికలలోనే సమితి ప్రెసిడెంట్లుకూడా ఎన్నుకోవడానికి అవకాశం కల్పించలేకుండా ఉండలేము అందువల్ల నిజంగా వారు చెప్పే పద్ధతిలో సవరణ బిల్లే తీసుకునివస్తే, దానిని ఈ పద్ధతిలో తీసుకురావలసిందని మేము కోరుతున్నాము వారు, మేము అసలు ఇంతవరకు రావడమే పొరపాటు అయిందని మళ్ళీ వెనుకకు తగ్గుతారా, వారియొక్క అధికారాన్ని శాశ్వతంగా ఉంచుకోడానికి, క్రింద స్థాయిలో ప్రజాస్వామికను అభివృద్ధిచెందకుండా ఉండడానికి చూస్తున్నారా, అటువంటి అపకీర్తి కావాలంటే వారు వెనుకకు పోవచ్చు కాని నేను మనవిచేసేది– దీనిపైన ఎట్లానో ఒక policy decision అనేది ప్రభుత్వము తీసుకోబోతున్నారని చెబుతున్నారు కనుక ఈ policy decision అనేది మళ్ళీ సగం సగం తీసుకోవద్దు మళ్ళీ ఈ రకమైన విమర్శలే రావడానికి అవకాశం కల్పించవద్దు, అందువల్ల దీనిని సక్రమంగా చర్చించి ప్రత్యక్ష ఎన్నికల ద్వారానే ఈ సమితి ప్రెసిడెంట్సును ఎన్నుకొనే విధంగా, ఈ సమితి ప్రెసిడెంట్సుతో జిల్లాపరిషత్తులను పర్యవరచే విధంగా పెట్టితే ఇది కొంతవరకు పరిష్కారంచేసినట్లు అవుతుంది అధ్యక్షులందరు ఆ సమితిలోనే ఉంటారు కనుక కనీసం ఈ step అయినా వేయమని కోరుతున్నాను ఆ పద్ధతిలో ఏ రకంగా dual power అంటుందో అమలులోచేసి ఆలోచించుకోవచ్చు ఇకపోతే ఇప్పుడు ఈ three tiere system అనేది అమలులో ఉన్నది. అసలు దీన్ని గురించి చర్చలోకి పోవడంలేదు కాని పంచాయితీ సమితులను విభజించవలసిందని, ఈ పంచాయితీ సమితులలో ఇప్పుడు చాలా విపరీతంగా, top heavy గా పెరిగిపోయినందువల్ల ఈ Block Administration అనేది పెరిగిపోయినందువల్లనే, దీనిని తగ్గించాలని ప్రభుత్వము High Power Commission ను వేసిందని ఈ High Power Commission ఇచ్చినటువంటి విషాత్సులను కూడా ఉన్నాయి అవి పత్రికలలోకి వచ్చినాయి. కొంతమంది సభ్యులకుకూడా తెలిసి ఉండవచ్చును ఉన్న [illegible] 158 బ్లాకులు తీసివేసి 290 బ్లాకులు చేయమన్నారు దీనికి ప్రధానకారణమని కారణాన్ని సమితి విషయాలలో ఈ

పరిపాలనా యంత్రాంగంకోసం ఖర్చుపెడుతున్నటువంటి దాని కోసమే ఈ Block ను తగ్గిస్తున్నామని చెప్పారు అది అనే సార్లు ప్రతిపక్షంనుంచి, విమర్శ వచ్చింది ఈ పెళ development అంటే, ఈ పబ్లుక్రింద దాదాపు 2/3 వంతు లే 1/3 వంతు అచ్చం Block Administration కోసమే ఉన్నది ఇంతపెద్ద amounts పరిపాలనా యంత్రానికి ఖర్చుపెడుతున్నప్పుడు, ప్రజల అవసరాలను తీర్చడంకంటే పరిపాలనా యంత్రానికి అంత పెద్ద మొత్తములు పెంచుగా దుబారా చేయడమే అవుతుంది అయితే దీన్ని radical గా మార్చాలంటే మాత్రము నేను క్రిందటి సారి మాట్లాడినప్పుడు బ్లాక్ లెవల్ తో తెలియజేశాను అసలు ఈ three tiers అనేది పనిచేయడం మంచి అవసరం ఒక tier తీసి వేసుకోలేమా! ఈ జిల్లాపరిషత్తులకు పంచాయితీ సమితులకు ఈ functions, పనులు అనేదిచూస్తే అది చాలా artificial గా విభజన జరిగింది ఒక పదివేల వరకు ఒకరు చేస్తారట, 50 వేల వరకు ఒకరు చేస్తారట అంతకు తప్ప అక్కడే మైనా policies ఉన్నాయా అంటే అవేమీలేవు ప్రభుత్వము general గా policies తయారు చేస్తుంది Plans ఉన్నాయి Planning Commissions ఉన్నాయి ఆ plans అమలు చేయడానికి మనకు క్రింద ఒక agency కావాలి స్థానికంగా పంచాయితీ ఉన్నది అయితే ఎరడానికి జిల్లా level లోనో, Block level లోనో convenient గా ఉంటే అది పెట్టుకోవచ్చు ఆ level లో అది ఒకటి చాలదా మనకు దానివలన ఏదైనా radical గా మనము ముందుకు పోవాలంటే నిజంగా యంత్రాంగంపైన ఖర్చుతగ్గాలి ఆ ఖర్చు తగ్గాలంటే మాత్రం ఇందులో ఒక దానిని తీసివేసుకోవచ్చు ఇదివరకు British Government కూడా Taluk Boards ను తీసివేసి జిల్లా బోర్డులవరకే పెట్టింది సరే, వారి అనుభవములోకి మనము పోలేము ఈ మొత్తము అనుభవము, అంటే మనకు ఉన్నటువంటి 3, 4 సంవత్సరముల అనుభవముచూస్తే, ఇప్పుడు ఉన్న సమితులను తక్కువగాచేసో లేక జిల్లా పరిషత్తులను ఎక్కువచేసో, ఏదో ఒక పద్ధతిలో ఈ administration మార్చినందువల్ల వచ్చే ఫలితముచూచి అది అటు సమితులుగాగాని, లేక జిల్లా పరిషత్తులుగాగాని ఉంచితే, ఉంచవచ్చు దానివల్ల, ఈ top heavy administration charges తగ్గుతాయి లేక పోతే, ఇప్పుడు 1 1/2 కోట్లు ఖర్చుతగ్గించడానికి 15ర సమితులను తగ్గించవలసిన అవసరం ఏర్పడింది అసలు దీనిని పూర్తిగా administration grounds తోనే చేస్తారు అనేటటువంటి అనుమానం మనకు ఎప్పుడూ ఉండనే ఉన్నది ఎందుకంటే ప్రభుత్వము నడచేనడక చూస్తే, దానికి వారిని అనే వలిలేదు

Blocks యొక్క విభజన అంటే మా జిల్లాలో జరుగుతూ ఉండే దాన్నిబట్టి చూస్తే మీకు స్పష్టంగా అర్థం అవుతుంది అటు కమ్యూనిస్టు పార్టీకి రాకుండా చేయడానికి delimitation జరగబోతుందని అక్కడ ఒక atmosphere create అయింది అది రేపు ఎవరుచేస్తారు అంటే, జిల్లా పంచాయితీ ఆఫీసరే చేస్తాడో, కలెక్టరే చేస్తాడో, జిల్లాపరిషత్తు Standing Committee లే చేస్తాయో, లేక జిల్లాపరిషత్తు Chairman చేస్తాడో మేము చెప్పలేము ఇక్కడ ప్రభుత్వానికి, Department కు, ఉద్యోగస్తులకు తెలియకపోవచ్చు వారు కాగితాలమీద సంతకాలు పెట్టవచ్చుగాని, ఆచరణలో మాత్రం అది జరగదు opposition చేతిలో ఉండేటటువంటి సమితులను వారికి లేకుండా చేయడానికి మాత్రము ఉపయోగపడితే ఉపయోగపడవచ్చు నిజంగా కోటి, 1 1/2 కోట్లు రూపాయలు తగ్గించాలంటే, ఇంతపెద్ద High Power Committee ని వేసి, దానికి ఇచ్చిన powers ఏమిటో, నాకు తెలియదు ఈ High Power Committee చేసిన సిఫార్సులు ఏమిటో నాకు తెలియదు అవి సభ్యులకు అందజేస్తే మాట్లాడడానికి వీలుండేది అవి తెలియకపోయినా, మామూలుగా వచ్చిన వార్తలనుబట్టి, ఇప్పుడు ఉన్నటువంటి setup ను బట్టి, ఇంతత్వరగా, ఇంత హడావిడిగా, కనీసం శాసనసభనుకూడా చర్చించకుండా వాటిని మార్చే అధికారము ప్రభుత్వము తీసుకోవడం న్యాయంకాదని మనవిచేస్తున్నాను కనీసం శాసన సభ్యులు చర్చించి ఆ రిపోర్టుయొక్క మంచిచెడ్డలు ఆలోచించిన తరువాత, మనకు ఉన్నటువంటి అనుభవము స్పష్టంగా review చేసిన తరువాత చేస్తే దానికేమైనా అర్థం ఉన్నది ఇప్పుడు ఉన్నటువంటి setup లో ఖర్చులు తగ్గించడానికి ఆలోచించండి దానిద్వారా సాధ్యమైనంతవరకు save చేయడానికి ఆలోచించి ఆ ఎద్ద తులద్వారా పోదాము ఆ తరువాత ముందు వచ్చేటటువంటి అనుభవాన్నిబట్టి చూచిన తరువాత అటువంటి పరిస్థితి ఏదైనావస్తే అప్పుడు మనము ఆలోచించుకోవచ్చు కాని అంతవరకు మాత్రము ఇప్పుడు ఉన్నటువంటి setup ను మార్చినందువల్ల అనేక గందరగోళములు ఏర్పడవచ్చు Opposition యొక్క అభిప్రాయాలు స్పష్టంగా అర్థంచేసుకోడానికి వీలులేదు అవి ఉపయోగపడినా ఉపయోగపడకపోయినా అందువల్ల దీనిని బాగా ఆలోచించి, radical దీనిని ఎట్లా మారిస్తే బాగుంటుందో ఆ విధంగా ఆలోచించవచ్చు దీనిని ఈ radical గా మార్చడానికి అసెంబ్లీకికూడా ప్రత్యేకంగా ఈ విషయంతో చర్చించడానికి అవకాశము ఇచ్చినా తరువాతనే మనము ఇది చేయవలెను తప్ప ఇప్పుడు మాత్రము దీనిని గురించి ప్రభుత్వము కొందరపడకూడదని మనవిచేస్తున్నాను అందువల్ల ఈ పబ్లిసిటీని సమితుల చేతుల్లో ఉన్న పందర్భంలో ఒక criteria నిర్ణయించాలి వేదవారికి ఇచ్చేటప్పుడు, వారు ఏ పార్టీనుంచి వచ్చినా—కాంగ్రెసు

పార్టీ అయినా, కమ్యూనిస్టుపార్టీ అయినా—ప్రతిపక్షాలందరూ పెద్దవాళ్ళే కాబట్టి ఫర్వాలేదు కాని ఉన్నవాళ్ళే, కలిగినవాళ్ళే, కాపేయుటవల్ల పార్టీ రీత్యా, ఆర్థిక వ్యత్యాసాలరీత్యా అనేది ఇష్టాలపై ప్రతిబింబిస్తుంది పేదవాళ్ళకి సమాజంలో స్థానంలేదనే అభిప్రాయం బలపడుతూ ఉన్నదని ఎంతో బాధతో దీనిని రివర్స్‌చేసి ఉత్తర్వులు జారీచేయాలి

ప్రైమరీ హెల్త్ సెంటర్స్ విషయంలో 15 మాత్రం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నవని, ఇంకా కొన్ని త్వరలోవస్తాయని చెప్పారు ఈ 15 అయినా ప్రభుత్వం ఇంకా ఎందుకు అంగీకరించలేదు, వాటిని అంగీకరించడానికి ప్రభుత్వానికి వచ్చిన ఆటంకాలేమిటో తెలియటంలేదు మా ఖమ్మం పంచాయితీసమితి చాల పెద్ద మెజారిటీతో, నాలుగింట మూడువంతుల మెజారిటీతో, ఫలానా ఊరిలో, సెంటరు పెట్టాలని రికమెండ్‌చేసి ఇక్కడకు పంపించారు అది మంచిస్థలమని D N O, D T O అందరూ రికమెండ్ చేశారు Administrative గా convenience ఉన్న ప్రదేశమని వారందరు చెప్పారు అక్కడ ప్రజలు contribute చేశారు, బ్యాంకులో ఆ డబ్బు deposit అయి ఉన్నది సంవత్సరం పైగా అయినది చెన్నారెడ్డిగారిని కలుసుకుని చెప్పాము- నేను, కె యల్ నరసింహారావుగారు, నాగిరెడ్డిగారు చెప్పాము మంత్రిగారు అర్థంచేసుకున్నారని అనుకొన్నాము కాని ఉత్తర్వులు ఇవ్వడంలో ఎంతో ఆలస్యం జరుగుతోంది ఆ 15లో మాది ఒకటయితే చాలా అన్యాయం జరుగుతోంది మాది recent కాదు వెంటనే ఉత్తర్వులు జారీచేయాలి ఆ 15లో ఇంకా ఇటువంటివి ఆలస్యం జరిగిన కేసులుంటే వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతున్నాను

Rural Water Supply Programme ఉన్నది. ఇది ఒక ప్రణాళికలో పూర్తి చేస్తామని చెప్పారు ఇప్పుడు ఒక్కొక్క గ్రామానికి కి ఇచ్చినవి ఉన్నవి. కొన్నింటికి ఒక్కొక్క గ్రామానికి 1 కూడ రాలేదు ఎక్కువ ఇచ్చినచోట ఒక గ్రూపువారు వచ్చి ఒకసారి, మరొక గ్రూపువారు వచ్చి మరొకసారి వచ్చి represent చేసి, శాంక్షన్ చేయించుకొనడం మొదలైన అవకతవకలున్నవి ఇప్పుడు మూడవ ప్రణాళికలో మిగిలిన రెండు సంవత్సరాలలో మిగతా 50% గ్రామాలలో ఈ కార్యక్రమం పూర్తిచేయగలమని చెబుతున్నారు స్పష్టంగా instructions ఇచ్చి చేయిస్తే తప్ప ఆ కార్యక్రమం జరగదు Protected Water Supply Schemeకు తెలంగాణాలో 12½% ప్రజలు contribute చేయాలని, 12½% అప్పుగా ఇస్తామని, మిగతా 75% గ్రాంటు ఇస్తామన్నారు. రాయలసీమకు 16% పైన ఉన్నది ఆ ప్రాంతానికి తెలంగాణాకు వ్యత్యాసం

చూడవలసిన అవసరం లేదు 50 వేలు స్కీము అవుతుందంటే తెలంగాణాలో పంచాయితీ అయితే అయిదారువేలు contribute చేయాలి అంటే మొత్తం contribute చేసే స్థోమతలు తెలంగాణా పంచాయితీలకు లేవు ప్రజలనుంచి ఇక్కడ ఆరేపదివేలు ఎలాలు చేయాలంటే సామాన్యమైన విషయం కాదు అందువల్ల ఈ ప్రాంతానికి గ్రాంటుఅయినా పెంచండి, లోనుఅయినా పెంచండి గాని ప్రజలనుంచి contribution మాత్రం తగ్గించాలి

మైనర్ ఇరిగేషన్ స్కీమ్సుకు గతసంవత్సరం 131 లక్షలు ఖర్చుపెట్టారు కాని ఈ సంవత్సరం బడ్జెటులో 57 లక్షల 40 వేలు కేటాయించారు తరువాత కంకా సప్లిమెంటరీ డిమాండ్సు పెడతామన్నారు నిరుడు కేటాయించింది చాలదని, అదనంగా సప్లిమెంటరీ గ్రాంటుక్రింద 70 లక్షలు తీసుకొన్న తరువాత, మళ్ళీ ఖర్చుపు 51 లక్షలుమాత్రం పెట్టి మళ్ళీకావాలంటే సప్లిమెంటరీ డిమాండు క్రింద తీరితాయింపులే ప్రభుత్వానికి అంచనాలుచేవా ? ముందుగానే estimates ప్లానుప్రకారం ఏ కొని ఎంత అవసరమవుతుందో చూసి బడ్జెటులో allot చేసుకోవాలి గాని, అసలు బడ్జెటు డిమాండ్సులో ఉన్నదానికంటె సప్లిమెంటరీ డిమాండ్సులో రెట్టింపు 12 రెట్లు అదనంగా కోరే పరిస్థితులు కల్పించవద్దు మొదట ఎంచుకొన్న ప్లాను ఎస్టిమేట్సులో ఏ కొద్దిగానో తక్కువ అయితే సప్లిమెంటరీ డిమాండ్సులో కోరవచ్చును మొదటనే సరైన అంచనాలు అయారు చేసుకోవాలి పెద్దపెద్ద కార్యక్రమాలు సమితులకు, పరిషత్తులకు వప్పజెప్పిన తరువాత, 100, 200, ఎకరాల చెరువులు maintain చేయడానికి కొత్తవి కట్టడానికి ఇచ్చిన తరువాత, అమ్మచాలనం లేదు, ఈ పనులకు ముందు priority ఇవ్వాలి లేకపోతే ఆహారోత్పత్తి జరగదు Productive కార్యక్రమాలకు డబ్బు తగ్గుతోంది

Special work programme for utilsation of rural man-power అని ఉన్నది దాదాపు 150 లక్షలు ఖర్చుపెట్టుతున్నారు ఆర్థికంగా దేశాన్ని ముందుకు తీసుకుపోవటకు గ్రామాల అభివృద్ధికి, మైనర్ ఇరిగేషన్ వర్క్సు చాల దోహదం చేస్తాయి పనులు లేనివారికి పనులు కల్పించవచ్చును. అందువల్ల- non-production వాటికంటె production వాటికి ఎక్కువ scope ఇవ్వాలి Minor irrigation works కంటె దాదాపు రెండురెట్లు అదనంగా special works కు ఇవ్వడం అవసరం ఈ డబ్బు ప్రధానంగా minor irrigation works కు divert చేస్తే బాగుంటుంది

Matching grants– పంచాయితీలకు 15% ఇవ్వాలంటున్నాము సంతానంగారి రిపోర్టు ననుసరించి 75% వసూలు అయితేనే ఇవ్వాలని చెప్పారు అసలు పంచాయితీలు ఇంకా అనుభవం సంపాదించాలి కొన్నిచోట్ల వసూలు కావడంలేదు వసూలు కానిచోట్ల matching grants ఇవ్వకపోతే అన్యాయం కనీసం కొత్త పంచాయితీల విషయంలో అయినాసరే 75% వసూలు అయితేనే 15% ఇవ్వాలని నియమంపెట్టకండి తెలంగాణా పంచాయితీచట్టంలో రెవిన్యూ నుంచి 15% ఇవ్వాలని ఉన్నది కాని అది అమలుజరగలేదు Contributionతో సంబంధం లేకుండ రెవిన్యూతో link చేయాలితప్ప సురోూపంలో పంచాయితీ టాక్సెస్‌తో link చేస్తే ఉపయోగం లేదు

Unanimous elections విషయంలో prize competition తీసి వేయాలని కోరుతున్నాను అనేక గ్రామాలలో ఒక్కపార్టీనే ఎన్నుకోవాలని, రూలింగ్ పార్టీని ఎన్నుకుంటే డబ్బు ఎక్కువ వస్తుంటని అనేకరకాల pressures వస్తున్నవి అవిధానం డెమాక్రసీలో పనికిరాదు

అసెంబ్లీకి పార్లమెంటుకు జనరల్ ఎలెక్షన్సు జరుగుతున్నప్పుడు పంచాయితీలో యునానిమస్‌గా ఎన్నుకోవాలంటూ incentives అని ఒకరకమైన అవినీతిని నేర్పడం మంచిది కాదు

సమితుల పరిపాలన చాల లోపభూయిష్టముగా ఉన్నది ఒకచిన్న incident చెబుతాను భీమ్ నిపట్టణం పంచాయితీ క్రిందిఉన్న ఒక U D C ని కంట్రాక్టరు దెబ్బలుకొడితే, ఆ U D C ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకు అప్లికేషన్ పెట్టుకుంటే కూడ చర్యతీసుకోలేదని చెప్పారు అది ప్రభుత్వదృష్టికి వచ్చిందో, లేదో, తెలియదు U D C ని కంట్రాక్టరు కొట్టాలి కావాలని అడిగితే B D O కు చెప్పకుండా ఇవ్వను అన్న కారణంవల్ల కంట్రాక్టరు పట్టుకుకొట్టడం దారుణమైనటువంటిది ఇదివరలో నల్లకొల్లలో ఎక్కడో వెస్ట్ గోదావరిలో ఈవిధంగా ప్రభుత్వ ఉద్యోగులు గురి అయినారన్నారు కటువంటి ఉదంతాలున్నవి సమితిప్రెసిడెంట్లు నియామకమైన కంట్రాక్టరు కొట్టడం చాలదారుణం కొట్టినవారిని prosecute చేయకపోవడం అన్యాయం దీని మీద ప్రభుత్వం చర్య తీసుకోవాలని కోరుతున్నాను

1-30 P.M The House then adjourned till Half past Eight of the Clock on Thursday, the 5th March 1964.